తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 199, పేజీలు : 10+4 వెల : 6.50





ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


నోటిఫికేషన్‌కు ముందే బిజెపి అభ్యర్థుల జాబితా 5లో

దూసుకొస్తున్న కార్చిచ్చు: ఖాళీ అవుతున్న నగరం


## నలుగురు రెవెన్యూ ఉద్యోగుల సస్పెన్షన్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** భూ ఆక్రమాలకు పాల్పడిన నలుగురు రెవెన్యూ అధికారులపై కలెక్టర్ సస్పెండ్ వేశారు. ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం పొన్నూరులో 14సర్వేనెంబర్‌లో ఉన్న 150ఎకరాల ఉమ్మడిఒరవడి బీడు భూమి ఉంది. విజయవాడ బెంగుళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో ఈ భూమిపై ఆ గ్రామ వీఆర్వో శివారెడ్డి కన్ను పడింది. పక్కా ప్రణాళికతో ఆ భూమిపై ఉన్న 28మంది హక్కుదారులకు గాను 91మంది వారసులను వీరికి ఆ భూమిపై హక్కులు కల్పిస్తూ ఆన్‌లైన్ చేయించారు. ఆన్‌లైన్ చేసిన మరుసటి రోజే విఆర్వో శివారెడ్డి తన కుటుంబసభ్యుల పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో గ్రామంలో అలజడి రేగింది. సర్వేడివిజన్ చేసి ప్లాట్ విభజన చేసి ఏకపక్షంగా గ్రీన్‌పీల్డ్ హైవేకి ఇరువైపులా >>2



ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ వేరవుతున్న దృశ్యాలు

# అందనున్న చందమామ!

### చంద్రయాన్-3లో కీలకఘట్టం సక్సెస్
### మాడ్యూల్ నుంచి వేరు పడిన ల్యాండర్
### ఇక 23న చంద్రునిపై దిగడమే

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 17 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు చంద్రుని ధ్రువంపై పరిశోధనలు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నారు. శ్రీహరికోట నుంచి జూలై 14న ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం ప్రయాణంలో గురువారం మధ్యాహ్నం కీలక ఘట్టం విజయవంతం అయ్యింది. ఇప్పటికే చంద్రుని కక్ష్యలో పరిభ్రమించి జాబిల్లికి అతి తక్కువ దూరంలో ఉన్న చంద్రయాన్-3 తుది ఘట్టానికి చేరువలో ఈనెల 23న సాఫ్ట్ ల్యాండింగ్‌కు సిద్ధమవుతోంది. గురువారం మధ్యాహ్నం ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ విజయవంతంగావేరుపడింది. బెంగళూరులోని మిషన్ ఆపరేషన్ కాంప్లెక్స్, >>2

## గ్రూప్-1లో 111పోస్టులకు
# 110మంది ఎంపిక

### స్పోర్ట్సుకోటాకు మరో పోస్టు
### గ్రూప్-1, 2 పోస్టులకు త్వరలో పరీక్షలు: గౌతమ్ సవాంగ్

**విజయవాడ,ఆగస్టు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రూప్-1 తుది ఫలితాలను ఏపీపీఎస్సీ గురువారం ప్రకటించింది.విజయవాడలోని ఏపీపీఎస్సీ కార్యాలయంలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ గౌతమ్ సవాంగ్ గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన ఫలితాలను విడుదల చేసారు ఈ ఫలితాల్లో భానుశ్రీలక్ష్మీప్రత్యూష(బిఎ ఎక నామిక్స్ ఢిల్లీ యూనివర్సిటి),భూమిరెడ్డి శివాని (అనంతపురం), కంబాలకుంట లక్ష్మీప్రసన్న, కె. ప్రవీణ్ కుమార్‌రెడ్డి(అనంతపురం జెఎన్‌టియు), భానుప్రకాష్‌రెడ్డి(కృష్ణావిశ వ్వవిద్యాలయం)లు వరుసగా ప్రధమ,ద్వితీయ,తృతీయ, చతుర్ద, పంచమ ర్యాంకులు సాధించారు. గ్రూప్-1లో మొత్తం ఖాళీగా ఉన్న 110 పోస్టులకుగాను మెయిన్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారి ఫలితాలను గౌతమ్ సవాంగ్ వెల్లడిస్తూ ఈ పోస్టులకు నోటిఫికేషన్ నుంచి ఫలితాలను వెల్లడించే వరకు పూర్తి పారదర్శకతను పాటించినట్లు గౌతమ్‌సవాంగ్ తెలిపారు.అతి తక్కువ సమయంలో వివాదాలకు అవకాశం ఇవ్వకుండా పరీ



క్షలు నిర్వహించి, ఫలితాల వరకు పకడ్బందిగా చర్యలు తీసుకున్నారు. గత ఏడాది సెప్టెంబర్ 30న 111 పోస్టులకి నోటిఫికేషన్ విడుదల చేసామన్నారు.జనవరి 9న ప్రిలిమ్స్ నిర్వహించామన్నారు, కేవలంలో 19 రోజుల్లో అంటే జనవరి27 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల వెల్లడి చేసామన్నారు. ప్రిలిమ్స్‌కి 86వేల మంది హాజరయ్యారు.6,455 మంది మెయిన్స్‌కి >>2

# త్వరలో మరో ఫిషింగ్ హార్బర్



### పురోగతిలో రామాయపట్నం పోర్టు, సెప్టెంబరు కల్లా డ్రెడ్జింగ్, రెక్లిమేషన్ పనులు పూర్తి
### తొలిదశలో రూ.1,522.8 కోట్లతో నిర్మిస్తున్న జువ్వలదిన్నె, నిజాంపట్టణం, మచిలీపట్టణం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్లు
### సమీక్ష నిర్వహించిన సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్త మరో ఫిషింగ్ హార్బరును నిర్మిస్తు న్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో పోర్టులు,హార్బర్లపై సమీక్షను నిర్వహించారు.ప్రస్తుతం నిర్మిస్తున్న 4 పోర్టులు, 10 పిషింగ్ హార్భర్లు పనుల నిర్మాణ ప్రగతి, నిధుల కేటాయింపు తదితరంశాలపై సీఎం జగన్ సమగ్ర సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే రెండు దశల్లో తొమ్మిది షిషింగ్ హార్భర్లు నిర్మి స్తున్నా మన్నారు.తాజా 10వ ఫిషింగ్ హార్బర్ నిర్మా ణానికి చర్యలు తీసుకున్నామన్నారు.శ్రీ కాకుళం జిల్లా వజ్రపు కొత్తూరు మండలం మంచి నీళ్ళ పేట వద్ద ఈ హార్బర్‌ను ఏపీ మారిటైమ్ బోర్డు నిర్మిస్తుందన్నారు. రాష్ట్రంలో సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం 974 కిలో మీటర్లు మేరకు విస్తరించి ఉన్న 555 మత్స్యకార గ్రామాలకు చెందిన 6.3లక్షల మంది మత్స్యకార కుటుంబాలకు స్దానికంగానే ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రూ.3,520 కోట్లుతో తొమిమ్మిది ఫిషింగ్ హార్భర్లును నిర్మిస్తుందని సీఎం వైఎస్ జగన్ వివరించారు.ఇందులో తొలిదశలో రూ.1,522.8 కోట్లతో నిర్మిస్తున్న జువ్వల దిన్నె, నిజాంపట్టణం, మచిలీపట్టణం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. ఈ నాలుగు హార్భర్లును వచ్చే డిసెంబరు నాటికి అందుబాటులోకి తీసుకుని రావాలని రాష్ట్రప్రభుత్వ లక్ష్యంగా నిర్దేశించుకుందన్నారు. రెండో దశలో రూ.1.997.77 కోట్లుతో నిర్మిస్తున్న బుడగట్లపాలెం, పూడిమడక, >>2


# ముగిసిన 100కు పైగా కార్పొరేషన్ చైర్మన్ల పదవీ కాలం
3లో


# నడకమార్గంలో మరో చిరుత 'బందీ'!



### 50రోజుల్లో మూడు చిరుతలు పట్టివేత
### 'ఆపరేషన్ చిరుత' కొనసాగింపు

**తిరుమల,ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల కొండకు శేషాచలం అటవీప్రాంతంలో ఉన్న కాలి నడకమార్గాల్లో తరచూ చిరుతలు సంచరిస్తూ భక్తులపై దాడిచేయడం, ఏకంగా చంపితినడం వంటి దారుణాలకు పాల్పడుతున్న వాటిని పట్టి వేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం 'ఆపరేషన్ చిరుత' మొదలుపెట్టింది. ఈ నిరంతర నిఘాలో కాలినడక మార్గాల ప్రాంతాల సమీపంలో సంచరించే చిరుతలు, ఎలుగుబంట్లను పట్టివేసేందుకు 300 వరకు సిసి కెమెరాలు ఏర్పాటుచేసి వాటి కదలికలను గమనిస్తున్నారు. తాజాగా బుధవారం అర్ధరాత్రి మరో చిరుత లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలోని అటవీప్రాంతంలో సంచరించే సమయంలో అక్కడ ఉంచిన బోనులో బంధీ అయింది. ఇప్పటివరకు ఆపరేషన్ చిరుతలో మొదటిసారి జూన్ 24వతేదీ చిరుత పట్టుబడగా, రెండవ చిరుత ఆగస్టు 14వతేదీ , మూడవచిరుత బుధవారం అర్ధరాత్రి బోనుకు జిక్కాయి. టిటిడి,అటవీశాఖ,పోలీసుశాఖలు సంయుక్తంగా చేపట్టిన ఈ పట్టివేతలో బంధీ అయిన చిరుతలను తిరుపతి జూకు తరలిస్తున్నారు. గురువారం ఉదయం చిరుతపులి బోనులో చిక్కిన సంఘటనాస్థలాన్ని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, విజిఒ బాలిరెడ్డి, డిఎఫ్ఒ శ్రీనివాసులు సందర్శించారు. చిరుతలు భక్తులపై దాడి చేయడకుండా చూడటానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**భక్తులభద్రత కోసం ఆపరేషన్ చిరుత!:** దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానకి వచ్చే కాలినడక భక్తుల దృష్ట్యా ఆపరేషన్ చిరుతను కొనసాగిస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పునరుద్ఘాటించారు. తిరుమల నడకదారిలో చిరుత బోనులో బందీ అయింది. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో కలిసి ఆయన గురువారం ఉదయం ఆ ప్రాంతాన్ని పరిశీలించి అటవీశాఖ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తిరుమల అటవీ ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కార్యచరణ రూపొందించి అమలు చేస్తామన్నారు. బోనులో చిక్కిన చిరుత మగ చిరుతగా అధికారులు నిర్ధారించారన్నారు.భక్తులకు భద్రత >>2

## గంగవరం పోర్టు వద్ద
# హైటెన్షన్

### తొలగించిన ఉద్యోగులను తక్షణం తీసుకోవాలని డిమాండ్

**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త :** అదాని గంగవరం పోర్టువద్ద గురువారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అదాని గంగవరం పోర్టులో తొలగించిన ఉద్యోగులను తక్షణం విధుల్లోకి తీసుకోవడంతో పాటు అక్కడ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.36వేలు చెల్లించాలని కార్మిక సంఘం నేతలు పోర్టు ముట్టడికి పిలుపునిచ్చిన క్రమంలో పోర్టువైపుకు ఎవరూ రాకుండా పోలీసులు భారీగా మోహరించారు. అదాని పోర్టు పరిసర ప్రాంతాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఇప్పటికే పోర్టు ప్రధాన ద్వారం వద్దకు కార్మికులు, కార్మిక సంఘం నేతలు భారీగా చేరుకున్నారు. పెద్దఎత్తున తరలివచ్చిన కార్మికులను నిలువరించేందుకు ముందుగానే గేటుకు ఇరువైపులా ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. కార్మికులు తమ కుటుంబాలతో కలిసి ఇనుపకంచెను దాటుకుని ముట్టడికి ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కార్మికులకు పోలీసులకు మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ దాడుల్లో దాదాపు పది మంది పోలీసులతో పాటు పలువురుకార్మికులకు కూడా గాయాలయ్యాయి. >>2



గురువారం ఆలమూరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో మాట్లాడుతున్న చంద్రబాబు

# టిడిపి వస్తే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం

### చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆలమూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త:** రానున్న తమ తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని అందులో భాగంగా మినీ మ్యా నిఫెస్టోలో సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా ప్రకటించిన మహాశక్తి పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు హామీ ఇచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో తెలుగుదేశంపార్టీ చేపట్టిన భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచార కార్య >>2






హిమాచల్‌ప్రదేశ్‌లో వరదలకు రైల్వే మార్గం కొట్టుకుపోగా గాలిలో వేలాడుతున్న ట్రాక్

# వరదలతో హిమాచల్‌లో వేలాడుతున్న రైలు ట్రాక్‌లు

**సిమ్లా, ఆగస్టు17:** ప్రకృతి అందాలకు నెలవైన హిమాచల్ ప్రదేశ్ వరదలకు విలవిలలాడుతోంది. ప్రముఖ పర్యాటక ప్రాంతాలు కళ తప్పాయి. ముఖ్యంగా సిమ్లా సమ్మర్ హిల్ ప్రాంతంలో ప్రముఖ రైల్వే మార్గం అంతా కొట్టుకుపోవడంతో ట్రాక్‌లు గాల్లో వేలాడుతూ కనిపిస్తున్నాయి. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు, వరదలు అక్కడి చాలా ప్రాంతాల్లో ఆస్తి, ప్రాణ నష్టం పెద్ద ఎత్తున నమోదవుతోంది. ఈ రైల్వే ట్రాక్‌ను కేవలం రైలు నెట్‌వర్క్‌లో భాగంగా కాకుండా, స్థానికులు దీనిని గర్వంగా చూస్తుంటారు. ఈ రైల్వే లైను కల్కా నుంచి సిమ్లా వరకు విస్తరించి ఉంది. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదల్లో ఇది కూడా ఒకటి. దీన్ని టాయ్ ట్రైన్ ట్రాక్ అని కూడా పిలుస్తారు. వందేళ్లకు పైగా చరిత్ర ఉంది. ఈ రైలు మార్గం 96 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. కల్కా నుంచి మొదలై సిమ్లా చేరుకుంటుంది. ఈ మార్గంలో ఎన్నో పర్వతాలను అది దాటుతూ వెళుతుంది. మొత్తం అయిదు గంటలపాటు ఈ ప్రయాణం కొనసాగుతుంది. దెబ్బతిన్న రైలు ట్రాక్ పునరుద్ధరణ పనులను రైల్వేశాఖ చేపట్టింది. వరదలు, ప్రకృతి విపత్తుల వల్ల హిమాచల్ ప్రదేశ్‌లో ఇప్పటికే 60 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, రూ.10వేల కోట్లకు పైగా ఆస్తినష్టం వాటిల్లింది.

# అందనున్న చందమామ!

ఇస్రో టెలిమెట్రీ ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్, బైలాలులోని ఇండియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్‌లో ఉన్న భూకేంద్రాల నుంచి ఈ ఉపగ్రహాన్ని సరైన దిశలో మళ్లించారు. ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ విజయవంతంగా విడిపోయినట్లు ఇస్రో ప్రకటించింది. తదుపరి రెండు మార్లు విడిపోయిన ల్యాండర్‌ను చంద్రుని వద్దకు చేర్చి ఈ నెల 23న సాయంత్రం 5.47 గంటలకు జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేసి ఉన్నారు. ఇదిలావుంటే ఈ నెల 23న సాఫ్ట్ ల్యాండింగ్ జరిగిన తర్వాత ల్యాండర్ నుంచి జారుడు బండ వంటి ర్యాంప్ ద్వారా రోవర్ దిగి చంద్రునిపై పరిశోధనలు ప్రారంభిస్తుంది. రోవర్ఇచ్చిన సంకేతాలతో ల్యాండర్ భూకేంద్రాలలోని శాస్త్రవేత్తలకు చంద్రుని రహస్యాలను విప్పి చెబుతుంది. ఈ ప్రక్రియ కోసం కోట్లాది మంది ఆశతో ఎదురు చూస్తున్నారు. చంద్రయాన్ ప్రయోగాల్లో భారత్ ఇప్పటికే రెండుమార్లు పాక్షిక విజయాలు సాధించి ఉంది. ఈ సారి నూటికి నూరుశాతం ఫలితం తెచ్చేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చంద్రయాన్-3 ప్రయోగాన్ని చేపట్టారు. రాకెట్ ప్రయోగం భూకక్ష్యలో పరిభ్రమించడం, చంద్రుని కక్ష్యలో తిరగడం, అత్యంత క్షేమంగా మాడ్యూల్ నుంచి ల్యాండర్ విడిపోవడం వంటి ఘట్టాలన్నీ విజయవంతం కావడంతో ఈ చివరి ఘట్టం కూడా ఖచ్చితంగా సక్సెస్ సాధిస్తుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. చంద్రునిపై పరిశోధనలు చేసే ల్యాండర్, రోవర్‌లను భద్రంగా తనలో ఇముడ్చుకొని వెళ్లి చంద్రుని దగ్గరలో గురువారం మధ్యాహ్నం చేర్చిన ప్రొపల్షన్ మాడ్యూల్ కూడా మరికొంతకాలం చంద్ర పరిశోధనలకు సాయపడుతుంది. ల్యాండర్, రోవర్‌లు కేవలం 14 రోజుల పాటు మాత్రమే చంద్రునిపై పరిశోధనలు చేస్తే ప్రొపల్షన్ మాడ్యూల్ మాత్రం చంద్ర కక్ష్యలో పరిభ్రమిస్తూ కొన్నినెలలపాటు లేదా కొన్నేళ్లపాటు ఇస్రోశాస్త్రవేత్తలకు అంతరిక్ష సమాచారం అందిస్తుందనితెలుస్తోంది. దానిలోని అత్యంత శక్తివంతమైనపరికరాలు అంతరిక్ష పరిశోధనలకు సాయపడనున్నాయి.

**ఇస్రోలో ఇనుమడించిన ఉత్సాహం**

భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తల్లో గురువారం చంద్రయాన్-3 కీలకఘట్టం విజయవంతం కావడంతో ఉత్సాహం ఇనుమడించింది. ఇస్రో ప్రధానకార్యాలయండున్న బెంగళూరుతో పాటు చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని తయారు చేసిన యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ ఈ ఉపగ్రహాన్ని ఎల్‌వీఎం3 ఎం4 రాకెట్ ద్వారా ప్రయోగించిన సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట, ఎల్‌పిఎస్‌సి, విఎస్‌ఎస్‌సి తదితర కేంద్రాల శాస్త్రవేత్తలు కూడా ఈ విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. ఇక ఎటువంటి అవాంతరాలు లేకుండా ల్యాండర్, రోవర్‌తో సహా జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగడం తథ్యమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే శుక్రవారం సాయంత్రం చంద్రయాన్-3కి సంబంధించిన మరో రైజింగ్ ఆపరేషన్ ఉంటుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.



గురువారం గంగవరం పోర్టు వద్ద కార్మికులను అడ్డుకుంటున్న పోలీసులు

# గంగవరం పోర్టు వద్ద హైటెన్షన్

పలువురు మహిళలు కళ్లు తిరిగి పడిపోయారు. గాజువాక సిఐ కాలికి ముళ్ల కంచె దిగగా ఇద్దరు కానిస్టేబుళ్లకు తలకి తీవ్ర గాయాలయ్యాయి. పోర్టువద్ద బారికేడ్లు పెట్టి మరీ పోలీసులు అదుపు చేసుందుకు యత్నిస్తున్నారు. కార్మికులు చేపట్టే బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. గంగవరం పోర్టు కార్మికుల అంశంపై గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్లతో పాటు పలువురు అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశాల్లో అఃలపక్ష కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. కార్మికుల డిమాండ్లను పలుమార్లు అధికార్లు ముందుంచినప్పటికీ బుధవారం జరిగిన ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో కలెక్టర్ మల్లికార్జున ఆదేశాల మేరకు స్వయంగా ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ సంఘటన స్థలికి చేరుకుని కార్మికుల డిమాండ్లపై చర్చించారు. వివిధ అంశాలను కార్మిక సంఘాల ముందుంచారు. ఆ చర్చలు నేపథ్యంలో కార్మిక సంఘాలు ఏ నిర్ణయం తీసుకుంటాయో తెలియాల్సి ఉంది. కాగా, గంగవరం పోర్టు గేట్ వద్ద మాత్రం హైటెన్షన్ కొనసాగుతోంది.

## ఉద్యోగుల సస్పెన్షన్

తన అనువాయులకు దీంట్లో వీఆర్వో అనర్హుల పేర్లు చేర్చి అర్హులైన వారికి ఆన్‌లైన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని పలువురు రైతులు స్థానిక ఎమ్మెల్యే డోలా వీరాంజనేయస్వామి ఆధ్వర్యంలో కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసి ఫిర్యాదుచేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కనిగిరి ఆర్డీవో అజయ్‌కుమార్ విచారణ జరిపి నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ భూమి ఆన్‌లైన్ వ్యవహారంలో సంబంధం ఉన్న తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌జగదీశ్వరరావు,సీనియర్ అసిస్టెంట్ శేషాచలం,వీఆర్వో శివారెడ్డిలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆర్టీసీలో ఉచిత ప్రయాణం

క్రమంలో భాగంగా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరులో ఆర్టీసీబస్సులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో మాట్లాడారు. ఆకాశాన్ని తాకిన నిత్యవసర వస్తువుల ధరలు, ప్రభుత్వ పన్నులతో జీవనం భారం అయ్యిందని తమ ఆవేదనను చంద్రబాబు వద్ద మహిళలు వ్యక్తపరిచారు. విద్యుత్ బిల్లులు వేలల్లో వస్తున్నాయని, ఆ బిల్లులు తీవ్ర భారంగా మారాయన్నారు. టిడిపి పార్టీ ప్రకటించిన ఉచిత బస్సుప్రయాణంపై హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు మాట్లాడుతూరానున్నది మన ప్రభు త్వమేనని పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు పూర్తి సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# నడకమార్గంలో మరో చిరుత 'బందీ'!

కల్పిస్తూనే నడకమార్గంలోకి వచ్చే చిరుతలను బంధించే కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. **అటవీశాఖ అధికారుల ప్రతిపాదనలతోనే ఊతకర్ర!:** నడకమార్గంలో తిరుమలకు వచ్చే భక్తుల రక్షణకోసం అటవీశాఖ అధికారుల ప్రతిపాదన,సూచనల మేరకే చేతి కర్రలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి తెలిపారు.శేషాచలం అడవిలో నడకమార్గాల్లో300 సిసి కెమెరాలు ఏర్పాటుచేశామని, మరో 200 కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. కర్రలు ఇచ్చి టిటిడి చేతులు దులుపుకుంది అని సామాజిక మాధ్యమాలల్లో ట్రోల్ చేయ్యడం సమంజసం కాదని అన్నారు. **అటవీశాఖ పనితీరు భేష్!:** తిరుమల నడక మార్గంలో భక్తుల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించేదిలేదని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు. అటవీశాఖ సిబ్బంది పనితీరు అద్భుతంగా ఉందని అయిదు రోజుల్లో రెండు చిరుతలను బంధించడమే వారి పనితీరుకు నిదర్శనమని ప్రశంసనీయన్నారు. సీసీ కెమెరాల ఆధారంగానే అధికారులు చిరుత సంచారాన్ని గుర్తించి ,నిర్ధేశిత ప్రాంతంలో బోన్లు ఏర్పాటు చేశారు. లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం సమీపంలోని 500 మీటర్ల పరిధి లో రెండు చిరుతలు సంచరిస్తున్నట్లు ఈ నెల 13న గుర్తించగా 14న గురువారం తెల్లవారుజామున చిరుతలు బోనులో పడ్డాయి.

**ఎలుగుబంటి తప్పించుకుంది:** తిరుమల కాలినడక మార్గాన బుధవారం లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద సంచరిస్తున్న ఎలుగుబంటి ఫారెస్ట్ అధికారుల చేతికి చిక్కి జారుకుంది.చిన్నారి లక్షిత పై దాడి ఘటనలో చిరుతపులితోపాటు ఎలుగుబంటిపై కూడా అనుమానాలు వ్యక్తపరిచిన నేపథ్యంలో ఫారెస్ట్ అధికారులు దానిని కూడా బంధించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఎలాగైనా ఎలుగుబంటిని బంధించి జూపార్కుకు తరలిస్తామని టిటిడి ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.

# గ్రూప్-1లో 111పోస్టులకు

## 110మంది ఎంపిక

అర్హత సాధించారు.జూన్ 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మెయిన్ పరీక్ష నిర్వహించారు.16 విభాగాలకు చెందిన 111 పోస్టులకిగాను 220 మంది అర్హత సాధించారు. ఆగస్ట్2వ తేది నుంచి 11 వరకు ఇంటూరు వ్యలు నిర్వహించామన్నారు. తద్వారా 111 పోస్టులకుగాను 110 మందిని ఎంపిక చేసామన్నారు.స్పోర్ట్సు కోర్సులో ఒక పోస్టును త్వరలో భర్తీ చేస్తామన్నారు. ఈ మౌఖిక పరీక్షలో విజేతల ఫలితాలు నేడు విడుదల చేసామన్నారు.త్వరలోనే సిలబస్‌లోను. విధానంలో కొన్ని మార్పులతో గ్రూప్-1, గ్రూప్-2 ఏపీపీ ఎస్సీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

# త్వరలో మరో ఫిషింగ్ హార్బర్

కొత్తపట్టణం, బియ్యపుతిప్ప,వోడరేవు షిషింగ్ హార్బర్లు పనులు మొదలైనట్లు తెలిపారు.శ్రీకాకుళం జిల్లా వజ్రపు కొత్తూరు మండలం మంచి నీళ్ళ పేట వద్ద ఈ హార్బర్‌ను ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా నిర్మించడానికి ముందు అక్కడి స్థానిక మత్స్యకారులు తమకు హార్బర్‌పై తమకు వినతిని అందించారన్నారు.వారి అభ్యర్ధనను అనుసరించి 2019 సెప్టెంబర్6న ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు శంకుస్థాపన సందర్భంలో వారికి ఇచ్చిన హామీని అనుసరించి ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా హార్బరును నిర్మించడానికి చర్యలు తీసుకున్నామన్నారు.పీఎం మత్స్య సంపద యోజన పథకం కింద మంచినీళ్ళ పేట వద్ద హార్బర్ నిర్మాణానికి ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు.మొత్తంగా రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న 10 ఫిషింగ్ హార్బర్ల ద్వారా ప్రత్యక్షంగా.పరోక్షంగా లక్షమందికి ఉపాధి లభిస్తుందన్నారు.వీటికి అదనంగా పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నేలటూరు వద్ద అదానీ గ్రూపు సుమారు రూ.25.85 కోట్లతో ఫిషింగ్ జెట్టీని నిర్మిస్తోంది. చిన్నపడవలు, ఇంజిన్ బోట్లు నిలుపుకోవడానికి.చేపలు ఆరబెట్టుకునేందుకు రూ.10కోట్లు వ్యయంతో హార్బర్ల వద్ద ఫిష్ ల్యాండర్లు నిర్మాణం చేసేందుకు అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు.ఫిషింగ్ హార్బర్ల వద్ద పెద్ద బోట్లు నిలుపుకునేందుకు బెర్తులు,.జెట్టీలు నిర్మాణం చేస్తున్నామన్నారు.చేపల స్టోరేజీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు.ఇందుకు నిర్మాణ ఖర్చు రూ.150కోట్లు వరకు ఉంటుందన్నారు. ఇక్కడ ఆగే బోట్లు సముద్రంలో చాలా దూరం వెళ్తాయన్నారు.వీటిని మిని పోర్టులుగాను పరిగణించ వచ్చునన్నారు. పోర్టులను ఆసరాగా చేసుకుని అనుబంధ పారిశ్రామికాభివృద్ధికి పెద్ద పీటవేయాలనే లక్ష్యంతో కార్యచరణను రూపొందించినట్లు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.విశాఖ పట్టణం- చెన్నయి ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఇప్పటికే ఉన్న పారిశ్రామిక నోడల్స్‌ను అభివృద్ధి చేస్తామన్నారు.దీంతో పాటుగా మచిలీపట్టణం,దొనకొండ,రామయపట్నం నోడ్‌లను కుడా ఏర్పాటు చేయాలన్న అధికారుల ప్రతిపాదనలను ఆమోదించినట్లు తెలిపారు.అదే దిశలో మూలలంక-భావనపాడు నోడ్‌ను అబివృద్ధి చేయాలన్నారు.నోడ్‌ల్ ఏర్పాటు,అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు,ఇతరంశాలకు సంబంధించిన అధ్యయనానికి ఇద్దరు లేదా ముగ్గురు ఐఎఎస్ అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు.రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.ప్రతి జిల్లాలో రెండు క్లస్టర్లు చొప్పున ఎంఎస్‌ఎంఈల నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.పరిశ్రమలు ప్రారంభం కావడమే ముఖ్యం కాదని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.వాటిని నిలబెట్టేందుకు అన్ని విధాలుగా ప్రభుత్వపరమైన చేయూతను అందివ్వాలన్నారు.దేశంలో ఎంఎస్‌ఎంఈలపై మన రాష్ట్రం దృష్టి పెట్టినట్లుగా మరే రాష్ట్రం దృష్టి పెట్టలేదన్నారు.ఎంఎస్‌ఎంఈ కార్పోరేషన్‌ను క్రీయాశీలకంగా చేయాలన్నారు.ఇతర దేశాల్లో కుండా ఎంఎస్‌ఎంఈల పనితీరుపై పరిశీలన ఉండాలన్నారు.వాటికి ఏపీ ఒక వేదికగా నిలవాలన్నారు.పోర్టుల అనుసంధాన పరిశ్రమలపై ఏర్పాటు చేసే అధికార బృందమే విదేశాల్లో ఎంఎస్‌ఎంఈల రంగంలో అనుసరిస్తున్న విధానాలపై మంచి విధానాలను పరిశీలించాలన్నారు.ఎంఎస్‌ఎంఈ పార్కుల నిర్వాహణ విధులను పరిశీలించాలన్నారు.వాటిని మన రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. రామాయపట్నం పోర్టులో 2024 నాటికి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా పనులు వేగంగా జరుగుతున్నాయని సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు.రామాయపట్టణం పోర్టు పనుల ప్రగతిపై అధికారులు సీఎం జగన్‌కు నివేదికను అందించారు.ఇప్పటికే సౌత్ బ్రేక్ వాటర్,నార్త్ బ్రేక్ వాటర్ పనులు దాదాపుగా పూర్తయ్యాయని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.సెప్టెంబరు కల్లా డ్రెడ్జింగ్, రెక్లిమేషన్ పనులు పూర్తవుతాయని తెలిపారు., మచిలీపట్టణం పోర్టు పనులు .మొదటి విడుతలో నిర్మించనున్న జువ్వలదిన్నె.నిజాంపట్టణం,మచిలీపట్టణం, ఉప్పాడ పిషింగ్ హార బ్లర్ల పనుల పురోగతి మరింత వేగవంతంగా ఉండాలన్నారు.ఇప్పటికే ఫిషింగ్ హార్బర్లు 56శాతం నుంచి 82శాతం వరకు పూర్తి కావొచ్చాయని తెలిపారు. రెండో దశలో నిర్మించనున్న ఫిషింగ్ హార బ్లర్లు,పిష్ ల్యాండ్ సెంటర్ల నిర్మాణంపై శ్రద్ద పెట్టాలన్నారు.రాష్ట్రానికి మంజూరైన బల్ డ్రగ్ పార్కు ఏర్పాటు చర్యలు ముమ్మరం కావాలన్నారు.ఇందులో కంపెనీలు పెట్టేందుకు ఇప్పటికే మేజర్ ఫార్మా కంపెనీల నుంచి ప్రతిపాదనలు వచ్చినట్లు సమావేశంలో అధికారులు వివరించారు.డిసెంబరు నాటికి రాష్ట్రంలో పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ వినియోగాన్ని అమలులోకి తీసుకుని వస్తాయన్నారు.అప్పటి కల్లా అన్ని గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,పాఠశాలలు వీటన్నింటికి కుడా ఫైబర్ అనుసంధానం చేసే సౌకర్యం కల్పించాలన్నారు.5జీ సేవలను గ్రామాలకు చేరవేయడంలో ఏపీఎస్‌ఎఫ్‌ఎల్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.దీని కోసం టెలికాం దిగ్గజాలతో కలిసి పనిచేస్తున్నామని అధికారులు తెలిపారు. డిజిటల్ లైబ్రరీలు గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తాయన్నారు.వైఎస్సార్ జిల్లా వేల్పులలో ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ ద్వారా సుమారు 30 మంది అక్కడ నుంచి ఐటీ ఉద్యోగాలు చేస్తున్న విషయాన్ని సీఎం జగన్ ప్రస్తావించారు.రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ లైబ్రరీలు వస్తే ,యువకులు వర్క్ ఫ్రం హోం విధానంలో సొంత గ్రామాల నుంచి మెరుగైన ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు.తాను తరచుగా చెబుతున్నట్లు రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.ప్రతి జిల్లాలో రెండు క్లస్టర్లు చొప్పున ఎంఎస్‌ఎంఈల నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు ఐటీ, పరిశ్రమలు,వాణిజ్యం,పెట్టుబడులు,మౌలిక వసతులశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహరరెడ్డి, ఆర్దికశాఖ కార్యదర్శి ఎన్,గుల్జార్, పరిశ్రమలు,వాణిజ్యశాఖ కార్యదర్శి యువరాజ్, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ ప్రవీణ్‌కుమార్, ఫిషరీష్ కమిషనర్ కె.కన్నబాబు వివిధ పోర్టుల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# టిడిపి ప్రభుత్వంతోనే సర్పంచ్‌లకు హక్కులు, గౌరవం

## నిధుల కోసం సర్పంచ్‌ల పోరాటంతో జగన్ పారిపోవాలి: చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 17, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారాలున్నాయి..సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసిలు పంచాయతీ రాజ్ వ్యవస్థలో చాలా కీలకం. ప్రధానమంత్రికి, ముఖ్యమంత్రికి ఉన్నట్టే స్థానికంగా సర్పంచ్‌లకు కూడా రాజ్యాంగం కొన్ని అధికారాలు ఇచ్చింది. మనదేశంలో మూడంచెల పరిపాలన ఉంది. ఒకటి కేంద్రప్రభుత్వం. అది నిర్వహించే వ్యవహారాలు. రెండోది రాష్ట్ర ప్రభుత్వం. దాని పరిపాలన. మూడోది గ్రామం. స్థానిక సర్పంచ్ చేసే పనులు. గ్రామాల్లో స్వయం పరిపాలన ఎంత బలంగా ఉంటే.. గ్రామాలు అంత త్వరితగతిన అభివృద్ధి చెంది స్వయం సమృద్ధి సాధిస్తాయని మహాత్మాగాంధీ చెప్పారని, అటువంటి పంచాయతీరాజ్ వ్యవస్థను ఈ సైకో ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం నీర్వీర్యం చేసిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మండపేటలో పంచాయతీరాజ్ వ్యవస్థ దుస్థితిపై సర్పంచ్‌లతో నిర్వహించిన సమావేశానికి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సర్పంచ్‌ల కోసం పంచాయతీరాజ్ ఫోరం ఒకటి ఏర్పాటు చేశారన్నారు. మా పార్టీ నాయకుడు బాబూ రాజేంద్రప్రసాద్ ఎప్పటి నుంచో సర్పంచ్‌ల హక్కుల కోసం పోరాడుతున్నారన్నారు.

2002లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సర్పంచ్‌లకు 64 అధికారాలిచ్చానని తెలిపారు. చెక్ పవర్‌తో పాటు రూ.3వేల ఆన్ రోరియం, రెవెన్యూ అధికారాలు కొన్ని సర్పంచ్‌లకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 5కోట్ల జనాభా ఉంటే, 3.50 కోట్ల మంది గ్రామీణ ప్రాంతాల్లోనే ఉంటున్నారని అంత జనాభాను పరిపాలించడానికి 12,920 మంది సర్పంచ్‌లతో పంచాయతీలు ఏర్పాటు చేసుకున్నామన్నారు.పార్టీలకు అతీతంగా సర్పంచ్‌లు పనిచేయాలని, సర్పంచ్‌లు అందరూ ఒకే తాటిపై నిలవాలన్నారు.మీరంతా ఈ ప్రభుత్వ బాధితులేనన్న విషయం విస్మరించకండి అంటూ వివరించారు. పిచ్చి పనులతో సమాజాన్ని, రాష్ట్రాన్ని నాశనం చేసే వారిని ఎవరినీ వదిలిపెట్టనని చంద్రబాబు తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు వేగుళ్ళ జోగేశ్వరరావు, రెడ్డి, అనంతలక్ష్మి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**18-8-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
విదియ సా.05-21; పుబ్బ రా.09-38
వర్జ్యం తె.05-31 ల
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**వృషభం:** స్త్రీలకు శుభ యోగం. ఆర్థికంగా ఆశించిన ఫలితాలుంటాయి.

**మిథునం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు, ఓర్పు వహించండి.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**సింహం:** పనివత్తిడి. చోర భయం పొంచి వుంది, జాగ్రత్తలు పాటించండి.

**కన్య:** ఖర్చులు అధికం. పనుల్లో ప్రతికూలతలుంటాయి.

**తుల:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. కుటుంబ సౌఖ్యం. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం. కొత్త విషయాలు తెలుసుకుంటారు.

**ధనుస్సు:** ధన లాభం. స్త్రీలకు శుభ యోగం. కుటుంబ సౌఖ్యం.

**మకరం:** ప్రశాంతత లభిస్తుంది. వృత్తి ఉద్యోగులకు సంతోషంగా గడుస్తుంది.

**కుంభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. స్త్రీలకు సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:17/08/23

DAY - SINGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 826613
2nd Prize Rs.7000/- 27816
3rd Prize Rs.3500/-
08284 11450 16294 23910 34354
41483 43661 67056 80367 95407
4th Prize Rs.200/-
1705 2245 2542 6289 6543 6732 7141
7999 9034 9619
5th Prize Rs.100/-
1382 1532 1662 2979 4657 5178 5846
6371 6564 7868
6th Prize Rs.50/-
0219 2347 3602 5810 7344 8454 9309
0392 2394 3743 5821 7422 8506 9326
0427 2439 3747 6099 7439 8576 9338
0540 2793 3780 6141 7564 8621 9340
0734 2807 3909 6214 7575 8627 9616
0856 2818 3926 6699 7628 8713 9700
0918 2851 4197 6708 7734 8748 9762
1271 2918 4430 6746 7833 8840 9864
1298 2956 4976 6758 7841 8892 9866
1329 3042 5015 6768 7996 8930 9872
1439 3068 5018 6913 8163 8981
1487 3091 5147 6957 8210 9021
1511 3110 5576 7208 8229 9065
1601 3338 5677 7309 8244 9103
2261 3370 5711 7333 8304 9267

DAY - KUIL SERIES Dr No:200
1st Prize Rs.100000/- 312534
2nd Prize Rs.7000/- 42421
3rd Prize Rs.3500/-
11736 16297 16682 18043 20787
25786 69999 74145 74538 95168
4th Prize Rs.200/-
1134 1721 2495 5371 6456 6463 7094
7503 8021 9983
5th Prize Rs.100/-
1703 2526 2697 5259 5716 6012 6644
7349 8897 9309
6th Prize Rs.50/-
0027 1421 2921 4794 6301 7521 9279
0059 1449 2975 4849 6649 7536 9341
0140 1661 3087 4900 6662 7709 9351
0173 1973 3107 5392 6717 7770 9368
0224 1975 3156 5513 6848 7791 9519
0260 2025 3186 5550 6880 7901 9528
0309 2035 3536 5929 6949 8049 9635
0521 2192 3587 5997 6962 8169 9704
0666 2308 3779 6036 6968 8768 9775
0685 2406 4069 6121 7055 8774 9873
0709 2410 4297 6132 7086 8925
0774 2794 4328 6213 7197 9035
0838 2868 4375 6225 7232 9098
0882 2881 4480 6266 7306 9140
1388 2882 4735 6270 7335 9201

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:17/08/23

DAY - ROSA SERIES Dr No:200
1st Prize Rs.100000/- 149586
2nd Prize Rs.7000/- 03043
3rd Prize Rs.3500/-
03276 05784 08303 12082 19339
27626 36492 49428 70311 93202
4th Prize Rs.200/-
0525 0883 1740 1849 1970 4346 7973
8447 8684 9141
5th Prize Rs.100/-
2240 3523 4174 7014 7041 8632 8668
9219 9529 9862
6th Prize Rs.50/-
0038 1243 2999 4221 5381 7038 8801
0052 1322 3000 4222 5566 7053 8812
0113 1411 3041 4273 5632 7096 9025
0216 1555 3083 4537 5646 7123 9165
0248 1641 3101 4579 6043 7409 9198
0522 1891 3129 4614 6044 7570 9277
0540 1967 3144 4618 6242 7578 9368
0669 2169 3310 4620 6306 7639 9514
0764 2222 3362 4780 6559 7828 9758
0833 2366 3502 4880 6589 7834 9851
0838 2683 3803 4889 6653 7906
0858 2755 3930 5152 6735 8207
0990 2777 4046 5271 6881 8530
1105 2882 4131 5367 6990 8601
1171 2896 4194 5370 7009 8707

DAY - DEAR SERIES Dr No:200
1st Prize Rs.100000/- 275291
2nd Prize Rs.7000/- 10371
3rd Prize Rs.3500/-
15130 21478 30206 32089 34923
43912 57875 58665 96845 99151
4th Prize Rs.200/-
0634 0839 3542 6620 7736 7985 7988
8591 9021 9961
5th Prize Rs.100/-
0659 1022 1409 1609 3504 4442 7659
8032 8515 9225
6th Prize Rs.50/-
0176 1097 2190 4400 5712 7267 8802
0261 1116 2263 4660 5719 7288 8883
0317 1117 2273 4730 6391 7328 8915
0492 1151 2586 4762 6400 7464 9126
0528 1206 2644 4883 6488 7531 9468
0534 1280 2831 5005 6498 7688 9579
0567 1415 2940 5212 6519 7711 9599
0577 1660 3047 5218 6651 7830 9607
0621 1747 3104 5371 6722 7870 9667
0667 1926 3482 5450 6745 7885 9752
0684 1964 3569 5488 6874 8023
0823 2067 3593 5506 6880 8351
0880 2070 3698 5513 6931 8362
0964 2081 3714 5528 7097 8550
1013 2121 4141 5652 7249 8657

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:17/08/23

DAY - THANGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 476485
2nd Prize Rs.7000/- 77046
3rd Prize Rs.3500/-
01238 29988 35676 35991 36218
45091 54509 75001 76742 87113
4th Prize Rs.200/-
0767 0803 1213 3827 3841 7001 7713
7941 8790 9030
5th Prize Rs.100/-
3149 3427 4416 5087 5912 7259 7539
7926 9019 9334
6th Prize Rs.50/-
0027 1665 3377 4769 6163 7695 9224
0037 1666 3428 4936 6184 7715 9288
0082 1790 3569 4948 6347 7757 9372
0116 1901 3736 5002 6615 8009 9431
0349 2138 3760 5062 6663 8071 9452
0479 2233 3795 5180 6816 8258 9510
0503 2417 3879 5295 7040 8310 9752
0567 2505 3945 5450 7079 8612 9765
0698 2572 4034 5655 7230 8640 9818
0732 2707 4059 5733 7383 8645 9905
0748 2719 4346 5739 7408 8851
0849 2808 4370 5795 7502 8903
1296 2920 4470 5806 7524 8911
1368 2989 4495 6002 7547 9099
1405 3286 4503 6025 7661 9137

DAY - VAIRAM SERIES Dr No:59
1st Prize Rs.50000/- 193827
2nd Prize Rs.7000/- 84584
3rd Prize Rs.3500/-
05512 26616 34826 47775 55506
65095 86950 89744 95785 99122
4th Prize Rs.200/-
1926 3086 4592 4745 7103 7427 7930
8639 8691 8918
5th Prize Rs.100/-
0431 1362 1648 3619 4704 5285 5547
7074 7221 7611
6th Prize Rs.50/-
0319 1770 3461 4856 5945 7320 8804
0320 1809 3526 4860 6207 7467 8833
0464 1848 3657 4977 6208 7480 9278
0700 2107 3692 5023 6241 7491 9418
0705 2283 3720 5226 6286 7619 9539
0929 2533 3769 5304 6297 7814 9625
1057 2725 3968 5347 6686 7882 9633
1101 2828 4035 5443 6693 7909 9765
1123 2864 4154 5464 6719 8035 9817
1140 3073 4217 5483 6757 8153 9977
1313 3154 4419 5612 6842 8285
1328 3173 4420 5656 6987 8598
1408 3327 4517 5741 7085 8682
1467 3402 4625 5777 7290 8719
1584 3427 4774 5895 7297 8747

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:17/08/23

DAY - NALLANERAM SERIES Dr No:200
1st Prize Rs.50000/- 486905
2nd Prize Rs.7000/- 03135
3rd Prize Rs.3500/-
03993 14946 16470 34178 57163
59057 64573 66806 80255 84290
4th Prize Rs.200/-
0849 1938 2817 3482 3975 4250 6059
6872 7910 8911
5th Prize Rs.100/-
0773 1820 2902 3161 3286 3422 4961
8194 9545 9888
6th Prize Rs.50/-
0171 2079 3752 5208 6031 7373 8874
0186 2402 3862 5240 6248 7376 8899
0579 2519 3931 5267 6276 7419 9015
0709 2586 3947 5280 6431 7427 9065
0832 2732 4000 5342 6434 7544 9188
1034 2736 4082 5407 6608 7590 9482
1318 2786 4198 5427 6704 7740 9557
1400 2861 4298 5428 6710 7890 9664
1470 2942 4318 5480 6726 7968 9857
1724 3061 4324 5576 6764 7982 9987
1814 3179 4502 5646 6949 8327
1992 3241 4621 5844 7117 8381
2031 3301 4798 5878 7235 8563
2044 3433 5036 5910 7307 8598
2078 3662 5204 5984 7366 8630

DAY - MANI SERIES Dr No:59
1st Prize Rs.50000/- 436332
2nd Prize Rs.7000/- 52318
3rd Prize Rs.3500/-
19213 24926 41074 49795 57084
59707 80407 87554 89594 89924
4th Prize Rs.200/-
2448 3942 5277 5699 6796 6858 7853
8895 9745 9910
5th Prize Rs.100/-
0731 0757 1273 3556 3635 4765 7620
8769 8856 9909
6th Prize Rs.50/-
0036 1818 2766 4039 5568 7600 9446
0156 1820 3000 4087 6092 7856 9495
0190 1844 3057 4128 6175 7969 9680
0242 1862 3081 4275 6179 7999 9739
0512 1963 3134 4343 6444 8042 9763
0530 2000 3313 4485 6454 8050 9798
0624 2036 3327 4515 6474 8283 9846
0641 2046 3594 4568 6506 8322 9885
1013 2150 3621 4569 6602 8374 9954
1014 2177 3638 4799 6743 8419 9994
1163 2178 3667 5026 6763 8675
1188 2272 3732 5029 6968 8929
1460 2607 3776 5068 7468 9002
1711 2625 3797 5225 7560 9040
1752 2738 3939 5404 7568 9416

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:17/08/23

DAY - KUMARAN SERIES Dr No:200
1st Prize Rs.50000/- 137133
2nd Prize Rs.7000/- 33975
3rd Prize Rs.3500/-
05593 10529 12718 16110 27779
34400 69011 69975 90649 97358
4th Prize Rs.200/-
0087 0503 0842 3385 4692 7049 7309
7750 8449 8792
5th Prize Rs.100/-
3277 3521 4577 6189 6606 7931 8489
8872 9528 9915
6th Prize Rs.50/-
0270 1883 3414 4546 6125 7431 9147
0434 1913 3420 4663 6341 7580 9148
0460 1977 3486 4818 6390 7822 9227
0516 1978 3654 4853 6478 7852 9233
0784 2015 3823 4909 6776 7930 9412
0834 2181 3848 4985 6826 7969 9414
0843 2336 3882 5299 6849 8328 9649
0988 2505 3906 5408 7007 8468 9668
1109 2521 3979 5604 7139 8480 9703
1215 2583 4124 5652 7166 8619 9771
1246 2719 4162 5827 7170 8652
1284 2991 4325 5936 7240 8754
1344 3118 4376 5972 7254 8790
1570 3280 4449 5993 7322 8958
1658 3342 4528 6096 7326 8980

DAY - VISHNU SERIES Dr No:200
1st Prize Rs.50000/- 138952
2nd Prize Rs.7000/- 54549
3rd Prize Rs.3500/-
43002 43693 51965 53161 61991
66748 81155 82988 87120 87730
4th Prize Rs.200/-
0234 0399 1628 1816 2994 4723 4725
6915 8391 8974
5th Prize Rs.100/-
0685 1491 4039 5493 5987 7315 9301
9595 9695 9916
6th Prize Rs.50/-
0011 1355 3209 4699 5934 7383 8753
0044 1389 3247 4708 5995 7527 8850
0087 1700 3341 4718 6011 7601 8985
0263 1727 3421 4810 6290 7756 9052
0487 1787 3509 4864 6327 7847 9105
0586 1799 3522 4946 6366 7867 9547
0759 1838 3681 5046 6392 7919 9581
0779 1857 3832 5195 6756 7943 9633
0849 2025 3908 5243 6770 7970 9663
0958 2324 3971 5246 6802 8098 9788
0968 2615 4046 5308 6880 8140
1133 2842 4148 5390 6887 8369
1180 2890 4276 5452 7054 8380
1257 3049 4538 5648 7260 8464
1302 3153 4678 5901 7270 8702

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:17/08/23

SWARNALAXMI SERIES Dr No:200
1st Prize Rs.50000/- 859927
2nd Prize Rs.7000/- 94621
3rd Prize Rs.3500/-
15922 26209 37300 48701 59136
59541 61418 72509 83343 83724
4th Prize Rs.200/-
0628 2512 2556 3142 3146 4397 5701
6041 6139 8966
5th Prize Rs.100/-
1677 2667 5123 6293 6319 6668 7211
7940 8528 9212
6th Prize Rs.50/-
0110 1329 2259 4041 5473 6925 8909
0296 1385 2394 4075 5504 7072 8936
0459 1448 2838 4178 5550 7356 8950
0505 1583 2879 4302 5577 7366 9358
0530 1746 2997 4423 5788 7849 9365
0664 1833 3030 4515 5816 7860 9620
0755 1878 3126 4622 5818 7955 9625
0862 1934 3134 4669 6298 8035 9697
0877 1984 3208 4757 6349 8063 9859
0881 2044 3364 4800 6455 8141 9991
0915 2049 3429 4832 6479 8309
0992 2097 3645 4863 6630 8354
1083 2109 3679 5083 6631 8569
1121 2115 3840 5347 6758 8635
1125 2140 4024 5362 6921 8829

DAY - LION SERIES Dr No:59
1st Prize Rs.50000/- 214225
2nd Prize Rs.7000/- 82277
3rd Prize Rs.3500/-
14736 25905 36661 47301 58175
58721 69737 71252 82784 93710
4th Prize Rs.200/-
0046 0797 1208 1863 2365 5040 5062
5977 6735 8931
5th Prize Rs.100/-
0116 1275 1608 2258 2936 3923 5240
6328 7231 8812
6th Prize Rs.50/-
0014 1168 2794 4137 5455 6931 8651
0124 1296 2812 4142 5476 6946 8802
0194 1317 2823 4281 5538 6961 8836
0212 1321 3064 4391 5673 7243 9411
0224 1375 3073 4628 5943 7601 9494
0542 1578 3078 4650 6075 7653 9497
0548 1586 3135 4658 6161 7744 9603
0694 1660 3249 4754 6173 7810 9705
0743 1669 3684 4827 6512 7819 9725
0751 1849 3861 4848 6529 7954 9974
0914 1865 3906 4961 6662 8146
0916 2068 3953 4992 6670 8217
1007 2308 3988 5150 6778 8219
1101 2634 4025 5156 6822 8333
1160 2752 4083 5450 6896 8431

# నందిగామలో పలు విగ్రహాల తొలిగింపుతో ఉద్రిక్తత

## మాజీ మంత్రి దేవినేని ఉమ, మాజీ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్య సహా పలువురు టిడిపి నేతల గృహనిర్బంధం



నందిగామలో విగ్రహాలను తొలిగిస్తున్న దృశ్యం

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:**ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపాలిటీ అధికారులు రోడ్డు విస్తరణలో భాగంగా స్థానిక గాంధీ సెంటర్‌లోని విగ్రహాలన్నింటిని తొలగించారు.గురువారం వేకువ జామున వీటిని తొలగించారు.ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్యను నందిగామలోని ఆమె ఇంట్లోనే,మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును గొల్లపూడిలోని ఆయన ఇంట్లో గృహనిర్బంధం చేశారు.నందిగామ మెయిన్ రోడ్డువిస్తరణ పనులను మున్సిపాలిటీ చేపట్టింది. ఇందులో భాగంగా నాలుగు రోడ్ల కూడలిలోని ఎన్టీఆర్, అంబేద్కర్,రాజీవ్‌గాంధీ,దేవినేని వెంకటరమణ, ఎన్టీఆర్, గుర్రం జాషువా, భగత్ సింగ్ విగ్రహాలను తొలగించాలని నిర్ణయించింది.దీనిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. తొలగించిన విగ్రహాలన్నింటిని మెయిన్‌రోడ్డుపైనే ప్రభుత్వాస్పత్రి ముందు భారీ కుడ్యంపై వరుసగా లాజిక్, ఫ్లైడ్ లైటింగ్ మధ్య ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ ప్రతిపాదించింది.అంతేకాకుండా 30అడుగుల గాంధీ విగ్రహాన్ని కూడలి మధ్యగా ఫౌంటెన్ సదుపాయంతో ఏర్పాటుకు నిర్ణయించింది.ఈ క్రమంలో గాంధీ విగ్రహాన్ని తొలిగించడాన్ని వ్యతిరేకిస్తూ పట్టణానికి చెందిన తెలుగుదేశం నేతొకరు హైకోర్టు ఆశ్రయించారు.విగ్రహం తొలిగింపుపై హైకోర్టు స్టే ఇచ్చింది.ఈ క్రమంలో తాజాగా హైకోర్టు స్టేను ఎత్తివేసింది.దీంతో బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత 1గంట మూడు గంటల నడుమ మున్సిపాలిటీ తొలిగించింది.ఈ విగ్రహాలను మున్సిపాలిటీ ఆవరణలో ముసుగులు కప్పి ఉంచారు.ఈ క్రమంలో టీడీపీ కార్యకర్తలు విషయం తెలుసుకుని, గాంధీ సెంటర్‌కు చేరుకుని ఆందోళనకు ఉపక్రమించారు.వారి చర్యలను పోలీసులు అడ్డుకున్నారు.దీంతో ఇరువర్గాల నడుమ వాగ్వాదం చోటు చేసుకుంది.ఈ నేపథ్యంలో తొలిగించిన మహనీయుల విగ్రహాలను మున్సిపాలిటీ ఆవరణలో టాయిలెట్ల పక్కన వేసారంటూ గృహనిర్బంధం నుంచి పోలీసులు అడ్డుకుంటున్నా,కార్యకర్తలతో కలిసి తంగిరాల సౌమ్య ముందుకు దూసుకుని వచ్చారు.

ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డు కోవడంతో రోడ్డుపైనే బైఠాయించారు.దీంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.ఈ పరిణామాల నడుమ నాలుగురోడ్ల కూడలిలో ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేసి,పోలీసులు బందోబస్తు చేస్తున్నారు.విగ్రహాల తొలి గింపుపై నందిగామ మున్సిపాలిటీ కమిషనర్ డాక్టర్ జయ రామ్ మాట్లాడుతూ తాము విగ్రహాలను తొలిగించి, రోడ్డు పక్కగా ఏర్పాటు చేస్తున్నామన్నారు.దీని వలన పట్టణంలో ట్రాఫిక్ దశాబ్దాలు ఉన్న ట్రాఫిక్ ఇబ్బంది తొలగు తుందన్నారు. కోర్టు నుంచి క్లియరెన్స్ లభించిన తరువాతనే విగ్రహాలను తొలిగించామన్నారు.ప్రజా సౌలభ్యం కోసం తీసుకున్న ఈ నిర్ణయం వలన ఎవ్వరి మనోభావాలను దెబ్బతీయలేదన్నారు.ఈ అంశాన్ని రాజకీయం చేయడం మంచిది కాదన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు కృష్ణారావు కన్నుమూత

### నేడు మహాప్రస్థానంలో అంత్యక్రియలు


కృష్ణారావు(ఫైల్)

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** సీనియర్ పాత్రికేయుడు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు సిహెచ్‌విఎం కృష్ణారావు (64) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం గోపన్నపల్లి, జర్నలిస్టుకాలనీలోని తననివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య లక్ష్మితోపాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు.నాలుగు దశాబ్దాల పాటు సుదీర్ఘంగా జర్నలిజం రంగంలో కొనసాగడం ఈ రంగాన్ని ఆయనకు ఉన్న అంచలంచలమైన అంకితభావానికి నిదర్శనం. కృష్ణారావు 1975లో ఒక స్ట్రింగర్‌గా జర్నలిజం కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత క్రమంగా ఈ రంగంలో రాణించారు. ఈనాడు, ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి, దక్కన్ క్రానికల్, దినమ్న ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో సహా అన్ని, తెలుగు దినపత్రికలపై చెరగని ముద్ర వేశారు. దెక్కన్ క్రానికల్‌లో న్యూస్ బ్యూరో చీఫ్‌గా ఆయన 18ఏళ్లకు పైగా పనిచేశారు. కృష్ణారావును తన ప్రియమైన వారు 'బాబాయ్' అని ముద్దుగా పిలిచేవారు.కృష్ణారావు మృతిపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ బండారుదత్తాత్రేయ, తెలంగాణ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమకాలీన అంశాలపై లోతైన విశ్లేషణలు చేసే కృష్ణారావుది నాలుగు దశాబ్దాల పాత్రికేయ ప్రస్థానం అని వివరించారు. ఆయన మరణం మీడియా రంగానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.కాగా కృష్ణారావు అంత్యక్రియలు శుక్రవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

### సామూహిక వరలక్ష్మీవ్రత వేదిక మార్పు

# బ్రహ్మగుడి వద్ద ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో గతంలో నిర్వహించే సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహణను ఈ ఏడాది బ్రహ్మగుడి ఆవరణలో నిర్వహించుటకు నిర్ణయించినట్లు ఆలయాధికారి వికె సాగర్‌బాబు గురువారం ప్రకటించారు. ప్రస్తుతం వరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధారణ, పునర్నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నందువల్ల మహిళ మనోభావాలకు అనుగుణంగా ఆలయం తరఫున సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఇందుకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించినట్లు వివరించారు.ఈ నెల 25న సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుటకు దేవస్థానం నిర్ణయించింది. గతంలో ఇక్కడ ఉన్న కళ్యాణ మండపంలో నిర్వహించే వారు. ప్రస్తుతం ఆలయ పరిసరాలు జీర్ణోద్ధారణ కార్యక్రమాలు చేపట్టారు. దాంతో ఎక్కడ నిర్వహిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో అధికారులు, ధర్మకర్తల మండలి చర్చించిన మీదట బ్రహ్మగుడి ఆలయ ప్రాంగణంలో నిర్వహించుటకు తీర్మానించారు. ఇక్కడ ప్రత్యేకంగా చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చిన మహిళా భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయూలని ఆదేశించారు. ఇది పూర్తిగా మహిళలతో కూడుకున్న పూజా కార్యక్ర మాలు, అంతేకాక మహిళా భక్తుల మనోభావాలకు సంబంధించిన పూజలు కాబట్టి ఎలాంటి ఇబ్బందులుండరాదని సూచించారు. మహిళ భక్తుల


సమూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించే బ్రహ్మగుడి ఆవరణ

భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు.కాబట్టి వారిమనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మహిళలకు వాయనాలు ఇస్తారని చైర్మెన్ అధికారులకు వివరించారు.

**మంచినిర్ణయం:** శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతి ఏడాది శ్రావణం మాసంలో నిర్వహించే సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని రెండవ శుక్రవారం నిర్వహించటం ఆనవాయితి. వేలాది మంది మహిళలు పాల్గొనే ఈ కార్యక్రమాలను శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని బ్రహ్మగుడి ఆవరణలో నిర్వహించుటకు చక్కటి వేదికను ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలోని మహిళలలే కాకుండా చుట్టుపక్కల గ్రామాలనుంచి వేలాది మంది మహిళలు పాల్గొంటారు.దేవాదాయశాఖ ఓ మంచి నిర్ణయం తీసుకొని కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ సదవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఇఓ సాగర్‌బాబు కోరారు.

## గురువుకు ప్రత్యేక పూజలు,హోమాలు,

**శ్రీకాళహస్తి,ఆగస్టు 17 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని చెన్నై రోడ్డులో వెలసిన సాయిబాబా,కర్నాలవీధిలో బాబాగుడిలో భక్తులు బాబా విగ్రహానికి విశేష సేవలు, పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వ హించారు. భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**విశేషాలంకరణలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్య క్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్‌ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.


శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తి ఉత్సవ దృశ్యం

# టిటిడి సర్వర్ల భద్రతకు సైబర్‌సెక్యూరిటీ వింగ్

### అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రం వద్ద అదనంగా మరో నాలుగులేన్లు

### మూడంచెల భద్రత వ్యవస్థ మరింత బలోపేతం



**తిరుమల,ఆగస్టు 17 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భద్రతను మరింత బలోపేతం చేస్తూ రాష్ట్రహోమ్‌శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రపంచంలోనే పెద్ద ధార్మికసంస్థ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంతోబాటు లక్షలాదిమంది భక్తుల భద్రతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించుకుంటూ అధునాతన సిసి కెమెరాలను ఏర్పాటుచేసేలా నిర్ణయించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. తిరుమలకొండకు ప్రధాన ముఖప్రవేశద్వారం తిరుపతి అలిపిరిలోని సప్తగిరి తనిఖీకేంద్రం వద్ద అదనంగా మరో నాలుగులేన్లు, అదనంగా వాహనాల తనిఖీ స్కానర్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు. తిరుమల ఆలయం భద్రత, భక్తుల రక్షణ విషయంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిఘావర్గాలకు చెందిన ఉన్నతాధికారులు రాష్ట్ర హోమ్‌శాఖ ముఖ్యకార్యదర్శి హరీష్‌కు మార్‌గుప్త, ఐఎస్‌డబ్ల్యు ఐజి శశిధర్‌రెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, తిరుపతి అదనపు ఎస్‌పిలు కులశేఖర్, రాజేంద్ర, ఏఆర్ లక్ష్మీనారాయణరెడ్డి, టిటిడి విజిఒలు బాలిరెడ్డి ,గిరిధర్, సిఐలు పి. జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు. తిరుమలలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం క్రైమ్ ఐడి పార్టీలను బృందాలుగా ఏర్పాటుచేసి జేబు దొంగతనాలు, చిన్నపిల్లల కిడ్నాప్ వంటి నేరాలు జరగకుండా ముందస్తు సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకుని నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తెలుసుకుని కట్టడి చేయాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు ఉన్న టెక్నాలజీ సహాయంలో పటిష్టమైన భద్రతను ఏర్పాటుచేసే ప్రయత్నం ఈ సమీక్షా సమావేశం ముఖ్యఉద్దేశ్యమని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. తిరుమలపరిపాలనలో దర్శన టిక్కెట్ల దగ్గరనుండి అద్దె గదుల వరకు ప్రతి ఒక్క విభాగం భక్తుల యొక్క ఆధార్‌కార్డు డేటా అనుసరణ సంధానించబడిందన్నారు.కావున సైబర్ అటాక్స్ జరగకుండా, భక్తుల విలువైన సమాచారాన్ని గోప్యంగా ఉంచుటకు నిపుణులతో ప్రత్యేక సైబర్‌విభాగం టిటిడి విజిలెన్స్ పవర్యవేక్షణలో ఉండాలన్నారు. తిరుమల ఆలయ మాఢవీధుల్లో 24/7 యాక్సెస్ కంట్రోల్ ఉండే విధంగా ఏర్పాటు చేస్తూ అవసరమైన బిడి టీమ్, సాయుధ దళాలను ఏర్పాటుచేయాలని, మూడంచెల భద్రత వ్యవస్థలో ఆలయ మాఢవీధుల్లో ఆయుధాలతో పటిష్టమైన భద్రతను ఏర్పాటుచేయాలన్నారు. తిరుమలలో ఉత్తరభారతదేశం నుండి వచ్చి ఇక్కడ కార్మికులుగా, రోజువారీ కూలీలుగా ఉన్నారని, వారికి అలవాటుగా ఉన్న వాటిని తిరుమలకు తీసుకురాకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. సిసికెమెరాలు,కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ద్వారా ధృఢమైన భౌతిక భద్రత, సైబర్ సెక్యూరిటీలను ఏర్పాటుచేసే ప్రయత్నాలు మొదలయ్యాయి.

# మళ్లీ 151పైనే వైఎస్సార్సీకి సీట్లు

### 2024 తరువాత లోకేష్‌కు భవిష్యత్ ఉండదు

### ఐదు జిల్లాల పార్టీ కోర్డినేటర్ విజయసాయి


గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

**బాపట్ల ఆగస్టు17,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ క్షేత్రస్థాయిలో బలంగా ఉందని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీకి గతంలో కంటే 151 సీట్లు పైగానే విజయం సాధించి అధికారాన్ని మరలా చేజిక్కించుకుంటుందని ఐదు జిల్లాలో వైసిపి కో ఆర్డినేటర్ ,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. పట్టణంలో గత రెండు రోజులుగా బాపట్ల జిల్లాలోని 6 నియోజకవర్గాల నాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు.అనంతరం గురువారం గౌతమ్ హోటల్‌లో ఏరాృటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6 నియోజకవర్గాల నాయకులు,స్థానిక సంస్థల నాయకులతో సమావేశం నిర్వహించిన తరువాత క్షేత్రసాయిలో వైసిపికి పూర్తి బలం ఉందన్నారు. గతంలో సాధించిన 151 సీట్ల కంటే ఎక్కు స్థానాలు సాధించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాలుగేళ్ళ పాలనలో రాష్ట్రంలోని 87 శాతం మంది ప్రజలు కులమతాలకు అతీతంగా ఎదోఒక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బాబు ప్రతి రాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకునేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. బాబు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా వైసిపి సింగల్‌గానే పోటీలో ఉండి విజయం సాధిస్తుందన్నారు.బాపట్ల నియోజకవర్గం ,బాపట్ల జిల్లా చాలా క్లిష్టమైన జిల్లా గతంలో అద్దంకి,పర్చూరు.రెపల్లే చీరాల నియోజకవర్గాల్లో వైసిపి ఓటమి చెందిన విషయం తెలిసిందేనన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అందరితో మాట్లాడి సమన్వయం చేసి పార్టీ అన్ని స్థానాల్లో గెలుపుకు సిద్దంగా ఉన్నామన్నారు. బాబు సింహం అని చెప్పుకుంటున్నారు. కాని బాబు గర్జించే స్థితిలో లేరన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే దొంగల పార్టీ,డెకాయిట్‌ల పార్టీ అన్నారు. పోలీసుల పైనే దాడి చేయించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ఎపిలో బాబుకు స్థిర నివాసం లేదు అటువంటి వ్యక్తి ,పార్టీని ఎన్నుకోవడం అవసరమా అని ప్రశ్నించారు. బాబు 2020 విజన్ అని అది అయిపోయింది.తరువాత విజన్ 2047 అంటున్నాడు అప్పటికి చంద్రబాబు చరిత్ర ముగుస్తుందన్నారు. బాబు అతని కుమారు లోకేష్‌లు పూనకం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ప్రస్తుతం సర్వేల ప్రకారం 25 ఎంపి స్థానాలకు 24గాని25 గాని స్థానాలు వైసిపి కైవసం చేసుకుంటుందని తేలిందన్నారు. 2024 తరువాత టిడిపి అంతర్ధానమవుతుందన్నారు. తరువాత లోకేష్‌కు భవిష్యత్ లేదన్నారు. బాపట్ల నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గం అసంతృప్తిగా ఉందని అడిగిన ప్రశ్నకు సమాదానం దాటవేశారు.రెడ్డి సామాజిక వర్గానికి రెడ్డి భవనం మాత్రమే అడిగారన్నారు. అదే విధంగా ఎస్సీ సామాజిక వర్గం నాయకులు క్రిష్టియన్ భవనం మరమత్తులకు నిధులు కేటాయించాలని కోరగా తన ఎంపి నిధుల నుంచి రూ.25లక్షలను మంజూరు చేయడం జరిగిందన్నారు. పట్టణంలో మార్కెట్ వద్దగల ముస్లీం షాధీఖానా అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. ప్రస్తుతం ఆరు నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థుల సీట్లను ఎవ్వరికి ఖరారు చేయలేదని సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను నమ్మవద్దన్నారు. పార్టీ సీట్లు కేటాయించే అధికారం వైఎస్ జగన్‌కే ఉందన్నారు. బాపట్ల ఎంపి నందిగామ సురేష్ బాపట్లలో ఏ కార్యక్రమానికి రావడంలేదని రావద్దని పార్టీ అదేశాలు ఏమైనా ఉన్నాయ అని అడిగిన ప్రశ్నకు అటువంటిది ఏమి లేదని ఆయన ఎంపి ఎక్కడైనా ,ఎప్పుడైనా రావచ్చునని ఆయనను రావద్దేనే అధికారం ఏవ్వరికి లేదన్నారు. ఏదైనా కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఎంపి తప్పక వస్తాడని ఆయన చెప్పడం విషేషం.ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ,రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున,చీరాల పార్టీ ఇన్‌చార్జ్ కరణం బలరాం లు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి శబరిమలయాత్ర పూర్తి:తండ్రివెంట తనయుడు ఎంపి మిథున్


శబరిమలలో అయప్పస్వామి ఆలయం వద్ద పదునెట్టాంబడి ఎక్కిన తరువాత దర్శనానికి వెడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**పుంగనూరు,ఆగస్టు 17 ప్రభాతవార్త :** ఏటారెండుసార్లు అయ్యప్పమాల ధరించి శబరిమలయాత్రకు వెళ్ళే రాష్ట్ర అటవీ పర్యావరణ,శస్త్రసాంకేతిక,ఇంధన, భూగర్భగనుల శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం మధ్యాహ్నం శబరిమలలో శ్రీఅయ్యప్పస్వామి దర్శనం చేసుకున్నారు.ఈసందర్భంగా ఆయనకు కేరళ రాష్ట్ర ప్రభుత్వంతో పాటూ ఆలయ అధికారులు ఆలయగౌరవమర్యాలతో ఆయనను సత్కరించారు. ఆయన వెంట మంత్రి తనయుడు,రాజంపేట ఎంపి మిధున్‌రెడ్డి, చిత్తూరు ఎంపి రెడ్డెప్ప,జడ్పీచైర్మన్ గోవిందప్పగారి శ్రీనివాసులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.ఏటా రెండుసార్లు అయప్ప మాల ధరించే ఆచారాన్ని ఆయన గత మూడు దశాబ్దాలుగా సాగిస్తున్నారు. అయప్పస్వామివారి మీద ఉన్న అత్యంత భక్తితో ఆయన చిత్తూరుజిల్లా సదుం మండలంలోని ఎర్రాతివారిపల్లిలోని తన స్వగృహానికి సమీపానే, శబరిమల తరహాలో అతిపెద్ది అయ్యప్పస్వామివారి ఆలయాన్ని నిర్మించారు. సాక్షాత్తు శబరిమల అయప్పస్వామి ఆలయమే తమకు దగ్గరగా రావడంతో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్,కర్నాటక,తమిళనాడు ప్రాంతాలకు చెందిన అయ్యప్పభక్తులు సదుంవద్దగల అయ్యప్పస్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని,దీక్ష విరమిస్తారు. శబరిమలకు చెందిన పూజారుల వంశస్తులే ఇక్కడి ఆలయంలో స్వామివారికి కైంకర్యాలు చేస్తారు. ఇలా ఏటా కఠిన నియమాలతో అయ్యప్పమాల ధరించే మంత్రి పెద్దిరెడ్డి వెంట ఏటా శబరిమలకు రాష్ట్ర నలుమూలల నుంచి కొన్ని వందల మంది అనుచరులు అయ్యప్పమాల ధరించి వెడుతారు. మంత్రి బాటలో అయ్యప్పమాల ధరిస్తూ, ఏటా శబరిమలకు వెళ్ళడం రాయలసీమలో ముఖ్యంగా చిత్తూరుజిల్లాలో పెద్దిరెడ్డి అనుచరులకు సర్వసాధారణం, అయితే, తండ్రి అయ్యప్పదీక్ష విరమించే సందర్భంగా ఏటా ఆయనతో పాటూ శబరిమలకు ఎంపి మిధున్‌రెడ్డి కొన్ని ఏళ్ళుగా పాటిస్తున్న సాంప్రదాయం. అయ్యప్పమాల ధరించకపోయినా, ఎంపి మిధున్‌రెడ్డి సివిల్‌స్వామిగా తండ్రి అడుగులో అడుగేస్తూ, ఆయన వెంట శబరిమల యాత్ర పూర్తి చేస్తారు. మంత్రి శబరిలమ యాత్ర సందర్భంగా చెంగనూరుకు వెళ్ళేందుకు కొన్ని వందల మంది ఆయన వెంట రావడం ఏటా సంప్రదాయం కావడంతో రెండుబోగీల రిజర్వేషన్ ఏర్పాటవుతుంది. చెంగనూరు నుంచి పంబమీదుగా ఆయన గురువారం శబరిమల చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.మంత్రి శనివారం జిల్లాకు చేరనున్నట్లు తెలిసింది.

## పుంగనూరు అల్లర్లు చంద్రబాబు కుట్ర: మున్సిపల్ చైర్మన్ అలీంబాషా

**పుంగనూరు,ఆగస్టు 17 ప్రభాతవార్త :** ఈనెల 4న పుంగనూరులో చంద్రబాబు రోడ్‌షో సందర్భంగా జరిగిన అల్లర్లకుట్రలో ప్రధాన పాత్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,తెదేపా ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డిలదేనని మున్సిపల్ చైర్మన్ అలీంబాషా ఆరోపించారు. గురవారం ఈమేరకు పట్టణంలో వైకాపా పార్టీనాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబు రోడ్‌షో సందర్భంగా అల్లర్లు,కాల్పులకు తెరలేపాలని,తద్వారా సానుభూతి పొందాలనే ప్లాన్ ముందస్తుగా వేసుకుని తీవ్రభయాందోళనలు సృష్టించి తెలుగుదేశం పార్టీ చర్యలకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. మంత్రిపెద్దిరెడ్డి ఎదుగుదల చూడలేక పోవడంతో పాటూ పుంగనూరు నుంచి సానుభూతి సాధించేందుకు పోలీసులు కాల్పులు జరిపేలా రెచ్చగొట్టాలని సార్ ప్రణాళిక సిద్దం చేశారని,దీనిని చల్లాబాబు పాటించారన్నారు. ఇటువంటి దారుణసంఘటనలకు పాల్పడుతున్న తెలుగుదేశం నాయకులను బహిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు ,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ముగిసిన 100కుపైగా కార్పొరేషన్ చైర్మన్ల పదవీకాలం

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో వివిధ కార్పొరేషన్లు,అకాడమీల చైర్మన్‌ల పదవి కాలం ముగిసింది.ఆయా కార్పొరేషన్లు ,అకాడమీలకు నూతన బోర్డు మెంబర్లు, కొత్త చైర్మన్లను నియమించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నది.ఇప్పటికే ఈ పదవుల నియామకం గురించి సీఎం జగన్మోహనరెడ్డి ఉన్నత స్థాయి అధికారులు,ప్రభుత్వ సలహాదారులతో సీఎం జగన్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.ఈ నెలలోనే కొత్త చైర్మన్లును,బోర్డు మెంబర్లను ఏపీ ప్రభుత్వం నియమించనున్నది.టీటీడీ బోర్డు మెంబర్లను కుడా ఈ నెలలోనే సీఎం జగన్ ఖరారు చేయనున్నారు.శుక్రవారం ఈ అంశంపై పార్టీ ముఖ్య నాయకులతో భేటీ అయ్యే అవకాశముంది.ఆతరువాత ముఖ్యమైన కార్పొరేషన్లు,అకాడమీ చైర్మన్ల పదవులు ప్రకటించే అవకాశం, కొన్ని కార్పొరేషన్లుకు పదవీ కాలం పొడిగించే అవకాశం ఉంది.



# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వివిధ రాష్ట్రాల కళాబృందాలతో ప్రదర్శన

### టిటిడి జెఇఒ సదాభార్గవి

**తిరుమల,ఆగస్టు 17 ప్రభాతవార్తప్రతినిధి:** ఈ ఏడాది అధికమాసం రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, నవరాత్రిబ్రహ్మోత్సవాల్లో స్వామివారి వాహనసేవలలో దేశంలోని వివిధ రాష్ట్రాల కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటుచేయాలని టిటిడి జెఇఒ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. తిరుపతి పద్మావతి అతిధి భవనంలో గురువారం సాయంత్రం ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం జెఇఒ సదాభార్గవి మాట్లాడుతూ 2023 శ్రీవారి వార్షిక ,నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులను విశేషంగా అలరించేలా ప్రముఖ కళాకారులతో సంగీత, సాంస్కృతిక ,ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలోని ఉత్తమ కళా బృందాలకు స్వామివారి వాహనసేవలలో ప్రదర్శనలు ఇచ్చేందుకు ఆహ్వానించాలన్నారు. తిరుమల నాదనీరజనం వేదిక,ఆస్థాన మండపంలో ఏర్పాటుచేసే కార్యక్రమాలు అత్యద్భుతంగా ఉండాలన్నారు. తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, అన్నమాచార్య కళామందిరం, రామచంద్ర పుష్కరిణి వద్ద ఏర్పాటు చేసే భక్త సంగీత కార్యక్రమాలు పురప్రజలను ఆకట్టుకునేలా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రవాణా,వసతి సౌకర్యాలు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వెనుకబడిన పేదవర్గాలకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలని డిపిపి అధికారులను జెఈవో ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిపి ప్రోగ్రామింగ్ అధికారి రాజగోపాలరావు, డిపిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు, దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి ఆనంద తీర్థాచార్యులు, అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు విభీషణ శర్మ ,టిటిడి పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర టువీలర్ దొంగల అరెస్ట్

### 40లక్షల విలువ చేసే వాహనాలు స్వాధీనం

**శాంతిపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ఆంధ్ర,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పలుచోట్ల ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడిన ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం రాళ్లబూదుగూరు పోలీస స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రాళ్లబూదుగూరు బిసి కాలనీకి చెందిన చాంద్‌బాషా కుమారుడు ఫరూక్ (27),


నిందితుల అరెస్ట్ చూపుతున్న డిఎస్పీ సుధాకర్‌రెడ్డి

సుబ్రమణ్యం కుమారుడు ప్రకాష్ (26)లు గత కొంతకాలంగా రాళ్లబూదుగూరు, గుడుపల్లె, కర్ణాటక, తమిళనాడులోని పలు ప్రాంతాల్లో 26 ద్విచక్రవాహనాలను చోరీ చేశారనా న్నరు. శాంతిపురం మండలం బడుగుమాకులపల్లి వారపుసంతలో ఓ బుల్లెట్ మోటార్ సైకిల్ చోరీకి గురికాగా బాధితుడి ఫిర్యాదు మేరకు కుప్పం అర్బన్ సిఐ శ్రీధర్ పర్యవేక్షణలో రాళ్లబూదుగూరు, గుడుపల్లె ఎస్సైలు మునస్వామి, లక్ష్మీకాంత్‌లు ప్రత్యేక బృందాలు ఏర్పడి దర్యాప్తు చేపట్టారన్నారు. ఈ నేపథ్యంలో గురువారం రాళ్లబూదుగూరు సమీపంలోని బారామతి సర్కిల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు టువీలర్లలో వస్తూ పోలీసులను చూసి పారిపోయే యత్నం చేశారన్నారు. వారిని అదుపులో తీసుకుని విచారించగా ద్విచక్రవాహనాల చోరీల విషయం అంగీకరించారన్నారు. నిందితులనుంచి సుమారు 40లక్షల విలువ చేసే 26 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన అర్బన్ సిఐ శ్రీధర్, ఎస్సైలు మునస్వామి, లక్ష్మీకాంత్, సిబ్బందిని జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి అభినందించారు.

తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
No.PSOC-II/25/e-aution/1/2023-24 ట్రయల్ ఈ-వేలం ప్రకటన తేది: 16.08.2023
ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన ఉప్పల్ మరియు కరీంనగర్ నందు గల పనికి రాని మెటీరియల్ / టైర్లు / టైర్ మెటీరియల్ మొదలగు 56 లాట్ల ట్రయల్ ఈ-వేలం 30.08.2023న M/s NCDEX e Markets Ltd, Hyderabad వారిచే నిర్వహించబడును.
ఇతర వివరములకు www.neml.in (ఫోన్ నెం.8121156977 & 7569819838) మరియు TSRTC వెబ్‌సైట్ "https://tsrtc.telangana.gov.in" (Tenders) ను చూడగలరు.
సం/- చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్
DIPR.No.5438-PP/CL/Advt/1/2023-24, తేది: 17.08.2023

వార్త

ఖర్చుపెట్టాక బాధపడే బదులు, ఖర్చుపెట్టడానికి ముందు పడే బాధను బడ్జెట్ అంటారు.

–వాల్

# పాలకుల ఫీట్లు.. ప్రజల పాట్లు

ప్రజలు తమకోసం తాము ఎన్నుకునేదే ప్రజాస్వామ్య ప్రభుత్వం. దాని లక్ష్యం ప్రజాసంక్షేమం. సంక్షేమం అంటే తిండి, గుడ్డ, గూడే కాదు వాటితోపాటు వైద్యం, విద్య, భద్రత తదితర అంశాలు ఎన్నోకలిసి ఉన్నాయి. ప్రజలందరికి జీవించే హక్కు ప్రసాదించింది మన రాజ్యాంగం. సాధ్యమైనంతవరకు ప్రజల కష్టనష్టాలకు గురికాకుండా రాజ్యాంగ పరిధిలో వ్యవహరిస్తూ సేవలు అందించాల్సిన గురుతర బాధ్యత ప్రజాపాలకులపై ఉంది. కానీ ఆ విధులు త్రికరణ శుద్ధిగా నిర్వహించడంలో పాలకులు ఏనాటి నుంచో విఫలమవుతున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా తేడా పెద్దగా కన్పించడం లేదు. ప్రజాసమస్యలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గొంతెత్తి కేకలు వేసి నిరసనలు, ఆందోళన కార్యక్రమాలతో రోడ్లెక్కిన నేతలే అధికారంలోకి రాగానే స్వరం మారుస్తున్నారు. సమాజమైనా, వ్యవస్థ అయినా దేశమైనా ప్రజారంజకంగా పురోగామించాలంటే సమర్థవంతమైన నాయకత్వం అవసరమనేది నిర్వివాదం. మరెన్ని వనరులున్నా, మరెంత సాంకేతికపరిజ్ఞానం అందుబాటులో ఉన్నా వాటిని ప్రజా అవసరాలకు త్రికరణశుద్ధిగా రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దే సామర్థ్యం ఉన్న నాయకత్వం లభిస్తేనే అభ్యున్నతికి బాటలు పడతాయి. భారత్‌లో తిరుగులేని నాయకుడిగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకుంటారని ఊహించిన ఎన్డీయే ప్రభుత్వం ఎందుకోఏమో రానురాను అందుకు విరుద్ధంగా పయనిస్తున్నదేమోననిపిస్తున్నది. పెద్దనోట్ల దగ్గర నుంచి వ్యవసాయ చట్టాల వరకు తప్పటడుగులు పడుతున్నాయనే విమర్శలు కొట్టివేయలేం. అసలు పెద్దనోట్ల రద్దు ఏమేరకు ఎవరికి మేలు చేశాయేమోకానీ సన్నమధ్యతరగతి ప్రజలు ఆనాడుపడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. నేటికీ ఆ ప్రభావం బ్యాంకులపై పడుతున్నది. పాలకులు ఏ పథకాలు, ఏసంస్కరణలు చేపట్టినా అవి ఏ మేరకు ఎంతమంది ప్రజలకు ఉపయోగపడతాయి? అమలులో ఉన్న సాధకబాధకాలు ముందుగా అధ్యయనం చేసి అడుగులు వేయాలి. కానీ అలాకాకుండా ఏసి రూమ్‌ల్లో కూర్చొని కొందరు ఆలోచనలకు అనుగుణంగా ముందువెనుక అంచనా వేయకుండా చేపడితే ఫలితాలు దారుణంగా ఉంటాయి. పెద్దనోట్ల విషయంలో కానీ, సాగునీటి చట్టం విషయంలో కూడా అవే పరిణామాలు చోటు చేసుకున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా రైతులు ఆ చట్టాలకు వ్యతిరేకంగా ఏకంగా యేడాదికిపైగా సమ్మె చేశారు. చివరకు చట్టాలను ఉపసంహరించుకుంటే తప్ప సమ్మెను విరమించలేదు. ఇప్పుడు అదుపు లేకుండా పెరుగుతున్న ధరల ప్రభావంకూడా పాలక పెద్దలపై పడక తప్పదు. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ పెరుగుదల అన్ని రంగాలపై పడుతున్నది. ఇదేదో ఎసివాహనాల్లో తిరిగే వారికి సంబంధించింది అనుకుంటే పొరపాటు. అసలు వాస్తవంగా ఈ ధరలు ఎంత పెరిగినా, ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టుకోవాలనే తర్జనపడే నల్లధనస్వాములకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. బీదాబిక్కి మధ్యతరగతి ప్రజలు ఇబ్బందిపడుతున్నారనేది పాలకులకు తెలియంది కాదు. చమురు ధరల పెంపు సామాన్యుడి ఆర్థిక పరిస్థితిపై దెబ్బకొడుతున్నది. ప్రజారవాణా సంస్థ పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. రోడ్డు రవాణా సంస్థలను ప్రభుత్వాల్లో కలిపినా కావడి ఎన్నివంకలు తిరిగినా ఇంటికి చేరినట్లే ఈ నష్టాలన్నీ చివరకు ప్రజలు మోయాల్సివస్తుందనేది కాదనలేని వాస్తవం. ఇక డీజిల్, పెట్రోల్ పెంపు వ్యవసాయరంగంపై కూడా తీవ్రంగా చూపుతున్నది. ఒకపక్క వ్యవసాయాన్ని ప్రధానంగా కూలీల సమస్యను పరిష్కరించేందుకు యాంత్రీకరణకు ప్రోత్సాహమిస్తూ మరొకపక్క ఇంధనం పెంచడంతో ఆ ప్రభావం రైతులపై పడుతున్నది. గతంలో ట్రాక్టర్‌తో పొలం దున్నేందుకు గంటకు ఆరేడువందలు తీసుకుంటుండగా ఇప్పుడది పన్నెండు, పధ్నాలుగు వందలకు చేరుకున్నది. అయినా గిట్టుబాటు కావడం లేదని ట్రాక్టర్ల యజమానులు వాపోతున్నారు. అంత చెల్లించి సాగు చేస్తే పెట్టుబడి వస్తుందో లేదో అనిరైతులున్నారు. కూరగాయల రైతుల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. కూరగాయల ధరలుపెరగడానికి ఇది కూడా ఒక కారణం. ఇంకొకపక్క నిత్యావసర వస్తువుల ధరలు అందుకోలేనంతగా పెరిగి సామాన్యుడు విలవిల్లాడుతున్నాడు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు అన్నిరంగాల్లో ప్రభావం చూపుతూ బీదాబిక్కి జీవితాలనే కాదు సామాన్యుల జీవితాలను దుర్భరం చేస్తున్నాయి. ఇతర సమస్యల మాట ఎలావున్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాన్ని నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపుపెట్టే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ జరగకపోవడం దురదృష్టకరం. ఒకపక్క నిరుపేదలకు కూడా గ్యాస్ అందించాలని ఎంతోకొంత సబ్సిడీ ఇస్తూ మధ్యతరగతి వారికి అందకుండా పెంచుకుంటూపోతున్నారు. 1980లో గ్యాస్ ధర యాభైఆరు రూపాయలుంటే 1986 నాటికి ఆరేళ్లలో కేవలం ఆరురూపాయలు మాత్రమే పెరిగింది. ఆ తర్వాత పెంపునకు అదుపులేకుండాపోతున్నది. ప్రస్తుతం రూ.1150లకు దాటిపోయింది. ఇక కిరోసిన్ పరిస్థితి గురించి చెప్పాల్సిన పనిలేదు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు అందాల్సిన కిరోసిన్ ఎలా పెట్రోల్లోకి చేరుకుంటుందో తెలియందికాదు. కిరోసిన్ ధర కూడా సామాన్యులు అందుకోలేనంతగా పెంచేశారు. పప్పుబెల్లాలే కాదు ఉప్పు, మిరపకాయలు కూడా ఇప్పుడే భగ్గుమంటున్నాయి. పండుగ సీజన్ ఆరంభమైంది. ఇక ధరలు మరింత పెరిగే అవకాశాలున్నాయి. పాలకపెద్దలు ఆలోచించాలి. ఏ చట్టాలైనా, సంస్కరణలు అయినా ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా ఉండాలి. దాన్నే ప్రజాప్రభుత్వం అంటారు.

మానవతలేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్టలు లేని రాజకీయం- ఇవి సామాజిక దురాచారాలు.



మహాత్మాగాంధీ

మనిషి తన మాటల్ని దాచగలడే కానీ ముఖాన్ని అదుపులో ఉంచుకోలేడు.



చెస్టర్‌ఫీల్డ్

## ప్రజావాక్కు

### ఫెన్సింగ్ వేయాలి

తిరుమల నడక మార్గంలో భక్తులు పయనించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సివస్తోంది. ఈ మధ్యచిరుతదాడిలోచిన్నారిప్రాణాలు కోల్పోవడంతో భక్తులుతీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. శ్రీవారి దర్శనం కోసం వెళ్లిన ఓ కుటుంబం బిడ్డనుకోల్పోవడం అత్యంత దారుణమైన విషయం. ఈ ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని భక్తుల భద్రత కోసం చేతి కర్రలను ఇవ్వాలని టిటిడీ నిర్ణయం తీసుకోవడం సరైనదికాదు. ఎందుకంటే వన్యప్రాణులపై కర్రలతో దాడి చేయడం నేరం అవుతుంది. మనిషికి ఒకకర్ర ఇస్తే పులి కనపడగానే దాన్ని ధైర్యంగా ఎదుర్కొనేవారెవరు? కర్రను చూసి పులి పారిపోదు. పులిని చూడగానే కర్రలు పట్టుకొన్న భక్తులు పారిపోతారు. భక్తులు భయాందోళనలు వీడి తిరుమల కొండ ఎక్కాలంటే నడకమార్గం ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటుచేయాలి. దాంతో భక్తులుకూడా దారికి అటుఇటు వెళ్లకుండా నడుస్తారు.

–కాయల నాగేంద్ర, హైదరాబాద్

### కాంట్రాక్టు ఉద్యోగులకు కానుక

స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఎపిలోని కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వం చిరస్మరణీయమైన కానుకను ప్రకటించింది. 2014 జూన్ 2వ తేదీకి ముందు నియమితులై ఇప్పటి వరకు కొనసాగుతున్న కాంట్రాక్టు ఉద్యోగులందరి సర్వీసును రెగ్యులర్ చేయాలని నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో పనిచేస్తున్న వేలమంది సర్వీసు రెగ్యులర్ కానుంది. ఈ తాజా నిర్ణయం కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపనుంది. కాంట్రాక్టు ఉద్యోగులందరు తమ సర్వీసును రెగ్యులర్ చేయాలని అనేక ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి తాజా నిర్ణయంతో కాంట్రాక్టు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

–చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బస్టాప్‌లను ఏర్పాటు చేయాలి

గ్రామాల చివరన ఏకాంతంగా మోడల్ స్కూల్ నిర్మాణాలు చేపట్టడం జరిగింది. ప్రతి మోడల్ స్కూల్ వద్ద విద్యార్థులు ఉపాధ్యాయులు మోడల్ స్కూల్ వద్దకు రోజు వచ్చిపోయే విధంగా ప్రతి మోడల్ స్కూల్ వద్ద బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలి. దీనికోసం ఆర్టీసీ, గ్రామపంచాయతీ, మోడల్ స్కూల్ శాఖలు సంయుక్తంగా కృషి చేయాలి.

–రాపాక రవీందర్, జనగాం

### 'ధరా భార'తం

రోజూ పెరుగుతున్న నిత్యావసరాల ధరలు సగటు భారతీయుడిని పీల్చిపిప్పి చేస్తున్నాయి. ఆదాయం అలాగే ఉండి, వ్యయం రెట్టింపు అవుతూ ఆర్థిక స్థితిని తలకిందులు చేస్తున్నాయి. ప్రస్తుతం రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు శాతాన్ని దాటి పైపైకిపోతుంది. అది నాలుగుశాతంగా ఉండడం ఆర్థికస్థితికి ఆరోగ్యకరం. ముఖ్యంగా పాలు, పప్పులు, ఆహార వస్తువుల ధరలు పెరుగుతూపోవడం ఆందోళనకరం. తిండికోసం వెచ్చించడం పెరగడంవల్ల తక్కువ ఆహారం తీసుకోవడం, దాని వల్ల పోషకాహార లోపం మెల్లగా తలెత్తుతుంది. ఇప్పటికే మానవ అభివృద్ధి సూచీలో భారత్ పరిస్థితిమెరుగ్గా లేదు. మరింతగా దిగజారిపోతుంది. బ్యాంకుల్లో కరెన్సీ లభ్యత, వడ్డీ రేట్లు తగ్గించడం, పెంచడం తరహా ఆర్థిక చర్యల్ని మించి ప్రభుత్వం చేయాల్సిన సమగ్ర కార్యాచరణ చాలానే ఉంది. రానున్న ఖరీఫ్‌లో కూడా పంటలు బాగా వస్తాయన్న ఆశలేదు. వర్షపాతం తక్కువ. ఉష్ణోగ్రతలు ఎక్కువ. దేశానికి అవసరమైన పంటలదిగుబడి, వైవిధ్యంపై దృష్టి పెట్టాలి. సాగుబడికి ఆర్థిక, వైజ్ఞానిక తోడ్పాటు అందించాలి.

–డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### అభివృద్ధికి బాటలు వేయండి

గత మూడున్నర దశాబ్దాలుగా ఏ పాలకుల, ప్రతిపక్షాల నోట విన్నా అభివృద్ధి మాటనే ఊదరగొడుతూ వచ్చారు. నోరు తెరిస్తే అభివృద్ధి పాటనే. ఇప్పుడర్థమయింది ఏమంటే అభివృద్ధి అంటే రాజకీయ వ్యాపారం, విద్యావ్యాపారం, వైద్యవ్యాపారం, సేద్యవ్యాపారం, రవాణా వ్యాపారం, భక్తివ్యాపారం, మంచినీళ్ల వ్యాపారం ఇలా చెప్పుకుంటూపోతే సర్వం వ్యాపారమే. మనిషి పుట్టుక నుండి చావు దాకా అన్నీ వ్యాపారమే. ఇదేనా అభివృద్ధి అని ఊసరవెల్లులు ముక్కుమీద వేలేసుకుంటున్నవి.

–గడీల సుధాకర్ రెడ్డి, హైదరాబాద్

### అడ్డాకూలీలను ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్రంలోని పలు ముఖ్యనగరాల చౌరస్తాలలో అడ్డాకూలీల సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కూలీలు కోరుతున్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం రోజు మాత్రమే కార్మికుల గురించి వారి హక్కుల గురించి మాట్లాడి మిగతా రోజుల్లోవారి సమస్యలను విస్మరించడం జరుగుతుంది. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కార్మికశాఖ మంత్రులు, అధికారులు కార్యాలయాల్లో కార్మికుల కోసం కొన్నిసంక్షేమ పథకాలను ప్రారంభించి అమలు చేయడం జరుగుతుంది. నిరక్షరాస్యులైన కార్మికులకు చట్టాల గురించి అవగాహన లేదు.

–ఈదునూరి మహేష్, వరంగల్ జిల్లా

# రైతును ఆదుకోకపోతే ఆహార సంక్షోభం తప్పదు!

**వ్యవసాయరంగం దివాలా తీస్తూ సంక్షోభంలో కూరుకుపోతున్న స్థితిలో అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటురాష్ట్ర ప్రభుత్వం కానీ వ్యవసాయ రంగాన్ని రైతులను ఆదుకోవడానికి పూనుకోవడం లేదు. కనీసం ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా జరిగిన నష్టాన్ని కూడా ప్రభుత్వాలవైపు నుంచి భర్తీచేసే స్థితి లేకపోవడంతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడుతున్నారు. సమగ్ర పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టి నష్ట పోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం అందించే బాధ్యత ప్రభు త్వాలదే. రైతులను కాపాడుకోలేకపోతే సమీప భవిష్యత్తులోనే వ్యవసాయం కనుమరుగై తిండి గింజల కొరతను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే అనేక దేశాలలో ఎదురవుతున్న ఆహార సంక్షోభం మనదేశానికి కూడా ఎదురుకాక తప్పదు.**

గౌని ఐలయ్య

జులై మాసంలో వచ్చిన భారీ వర్షాలు, వరదల వలన రాష్ట్రం అతలాకుతలమైంది. పట్టణాలు, పల్లెలు జలమయమయ్యాయి. వరంగల్ కార్పొరేషన్ పరిధిలో 85 కాలనీలు నీట మునగడమే కాక వరంగల్ హన్మకొండ లాంటి పట్టణాలు కూడా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రాష్ట్రంలో ఈ వరదల వలన 21 మంది మరణించారని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినప్పటికీ వాస్తవ మృతుల సంఖ్య అంతకంటే ఎక్కువగానే ఉంటుంది. పశువుల వందల సంఖ్యలో మృతిచెందాయి. కోళ్ల పెంపకం దారులు, మత్స్య పెంపకం దారులు తీవ్రంగా నష్టపోయారు. రహదారులు, విద్యుత్ వ్యవస్థ దెబ్బతినడంతోపాటు చెరువులు, కుంటలు తెగిపోయాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన ఈ వర్షాల వలన రోజుల తరబడి పంటచేలన్నీ నీట మునిగిపోయి వేసిన పైర్లన్నీ కుళ్లిపోయాయి. కొబ్బరి, అరటి, మామిడి, జామ తదితర పండ్ల తోటలు వరి, పత్తి, అపరాల పంటలు, పప్పు దినుసులు పంటలన్నీ ఈ వరదలకు పనికిరాకుండాపోయాయి. వరద ఉధృతికి లక్షలాది ఎకరాల పంట భూములు కోతకు గురయ్యాయి. పంట భూముల్లో ఇసుక, రాళ్లు, బురద మేటలు వేసి సేద్యానికి పనికిరాకుండా పోయాయి. ఒక్క భూపాలపల్లి, ములుగు జిల్లాలోనే 55వేల ఎకరాలు సేద్యానికి పనికిరాని బీడు భూములుగా మారాయంటే రాష్ట్రంలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో రికార్డుస్థాయిలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వలన వాగులు, వంకలు అన్ని ఉప్పొంగి వరదలు ముంచెత్తడంతో జరిగిన తీవ్ర నష్టంపై ప్రభుత్వం నుండి ఇంతవరకు ఎలాంటి సహాయ ప్రకటనలు రాలేదు. పంట నష్టం అంచనాలకు సంబంధించి నిర్దిష్ట పరిశీలన కూడా జరగలేదు. ఈ వరదల వలన ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందనే పైపై అంచనాలు తప్ప పంట నష్టానికి సంబంధించిన వాస్తవ అంచనాలను నేటికీ తయారు చేయలేదు. 15 లక్షల ఎకరాలకుపైగా పంట నష్టం జరిగిందని, భూములు కోతకు గురయ్యాయని లక్షలాది ఎకరాల పంట భూములు పడావుగా మారాయని రైతు సంఘాలు, పత్రికలు ఘోషిస్తున్నా అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు మొత్తుకొంటున్నా రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి ఎలాంటి స్పందన రాకపోవడం గర్హనీయం. ఈ సంవత్సరం మార్చి ఏప్రిల్ నెలల్లో కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వలన కూడా రాష్ట్ర రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. అప్పుడు ముఖ్యమంత్రి గారు నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించి తక్షణసాయంగా ఎకరానికి పదివేల రూపాయల పరిహారాన్ని ప్రకటించారు. మొదటఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అంచనా వేసినా చివరకు 1,51,000 ఎకరాల్లోనే పంట నష్టం జరిగినట్లు ప్రకటించి 151 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకున్నారు. ప్రకటించిన అరకొర నష్టపరిహారం కూడా ఇంకా పూర్తిస్థాయిలో రైతాంగానికి అందలేదు. దీని నుండి రైతాంగం బయటపడకముందే మళ్లీ జులైలో విరుచుకుపడిన వర్షబీభత్సం రైతాంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసింది. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని బీమా పథకాలు, సహాయక చర్యలద్వారా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది. 2016 నుండి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. 2020 నుండి దీన్ని స్వచ్ఛందంగా అమలు



చేసే విషయాన్ని కేంద్రం రాష్ట్రాలకు వదిలేసింది. పిఎం ఎఫ్బివై పథకం ఇన్సూరెన్స్ కంపెనీలకు తప్ప రైతులకు ఉపయోగపడటం లేదని, రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేయబోమని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, జార్ఖండ్ తదితర రాష్ట్రాలు పిఎంఎఫ్‌బివై పథకాన్ని అమలు చేయకుండా తమ రాష్ట్రాల్లో సొంత పథకాలను ప్రారంభించి అమలు చేస్తున్నాయి. కానీ తెలంగాణ ప్రభుత్వం అటు కేంద్రప్రభుత్వం పిఎంఎఫ్‌బివై పథకాన్ని అమలు చేయకుండా ఇటు సొంత బీమా పథకాన్ని తీసుకురాకుండా రైతాంగాన్ని గాలికి వదిలేసింది. ఫలితంగా రాష్ట్రంలో ఎలాంటి బీమా పథకాలు అమలు కావడం లేదు. గత మార్చి, ఏప్రిల్ వరదల సందర్భంగా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే విధంగా జరిగిన చర్చను చల్లబర్చడానికి ఎకరానికి పదివేల నష్టపరిహారాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇప్పుడు వరదల వలన అంతకంటే అనేక రెట్లు నష్టం జరిగినా కనీస నష్టపరిహారం ప్రకటన కూడా రాష్ట్ర ప్రభుత్వం చేయలేదు. వరద ప్రాంతాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు పర్యటనలు చేస్తూ ప్రచార పటాటోపాన్ని ప్రదర్శించడం తప్ప ఎలాంటి సహాయక చర్యలు చేపట్టిందిలేదు. ప్రకృతి విపత్తుల కారణంగా పంటల నష్టం జరిగినప్పుడు ఆ నష్టాన్ని అంచనా వేయడానికి అసంబద్ధమైన విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. పంట నష్టం 33 శాతం కంటే తక్కువ ఉంటే ఆ నష్టాన్ని వ్యవసాయశాఖ అసలు పరిగణనలోకి తీసుకోదు. వారికి ఎలాంటి సాయం కానీ, బీమా కాని వర్తించదు. 33 శాతం నుండి యాభై శాతం వరకు పంట నష్టం జరిగితే ఒక కేటగిరిగా, 50 శాతం కంటే ఎక్కువ నష్టం జరిగితే మరొక కేటగిరిగా పరిగణించి పరిహారాన్ని లెక్క కడతారు. 2015లో విడుదల చేసిన జీవో ప్రకారం ఈ లెక్కలనే నేటికీ అమలు చేస్తున్నారు. గడచిన ఎనిమిదేళ్ల కాలంలో వ్యవసాయ పెట్టుబడులు 100 శాతానికి పైగా పెరిగాయి. రైతుకు కౌలుతో కలుపుకుంటే ఎకరానికి సరాసరి గరిష్ట పెట్టుబడి 75వేల రూపాయల వరకు అవుతుంది. ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం ఎకరానికి ఐదున్నర వేలకు మించి లేదంటే ఇది ఎంత అసంబద్ధంగా ఉందోఅర్థం చేసుకోవచ్చు. నీటిపారుదల సౌకర్యం ఉన్న వరి, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు, సోయాబీన్, ఆముదాలు, నువ్వులు, కందులు, మినుములు, పెసలు, శనగలు, పత్తి, చెరుకు పంటలకు నష్టపరిహారం హెక్టారుకు 13,500, పండ్ల తోటలకు హెక్టారుకు 18వేలు ఇవ్వాలని 2015 నాటి జీవోలో పేర్కొన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలను, వ్యవసాయ పెట్టుబడులను పరిగణనలోకి తీసుకొని ఈ పరిహారాన్ని గరిష్టస్థాయికి పెంచాల్సిన అవసరం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా ఆ జీవోనే నేటికీ అమలు చేస్తున్నారు. ప్రకృతి విపత్తులతో రైతాంగంకునారిల్లుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. పైగా వ్యవసాయాన్ని పండుగలా మార్చామని రాష్ట్ర ప్రభుత్వం చెరువులపై పదేళ్ల పండుగలు నిర్వహిస్తున్నది. రైతుబంధే అన్నింటికి మందని, దేశంలో రైతాంగాన్ని ఆదుకుంటున్నామని ప్రభుత్వం భావిస్తున్నది. గత రెండు సంవత్సరాలుగా నల్లతామర వైరస్‌సోకి మిర్చి పంట దారుణంగా దెబ్బతిని పదుల సంఖ్యలో మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందించిన పాపానపోలేదు. ఒకవైపు వ్యవసాయరంగం దివాలా తీస్తూ సంక్షోభంలో కూరుకుపోతున్న స్థితిలో అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటురాష్ట్ర ప్రభుత్వం కానీ వ్యవసాయ రంగాన్ని రైతులను ఆదుకోవడానికి పూనుకోవడం లేదు. కనీసం ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా జరిగిన నష్టాన్ని కూడా ప్రభుత్వాలవైపు నుంచి భర్తీచేసే స్థితి లేకపోవడంతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడుతున్నారు. సమగ్ర పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టి నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం అందించే బాధ్యత ప్రభుత్వాలదే. రైతులను కాపాడుకోలేక పోతే సమీప భవిష్యత్తులోనే వ్యవసాయం కనుమరుగై తిండి గింజల కొరతను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే అనేక దేశాలలో ఎదురవుతున్న ఆహార సంక్షోభం మనదేశానికి కూడా ఎదురుకాక తప్పదు. ●

# మడ అడవుల విధ్వంసం ఆగాలి!

పిట్టల రవిబాబు

మడ అడవులలో ఉప్పు నీటిని తట్టుకునే వృక్షాలు ఉంటాయి. ఇలాంటి వృక్షాల సమూహాలనే మడ అడవులు అంటారు. ఇవి ఉష్ణమండల ప్రాంతాల్లో, సాగర సంగమ (నదీముఖ తలాల్లో) ప్రాంతాల్లో కనిపిస్తాయి. సుమారు 80రకాల వృక్షజాతులను మడ వృక్షాలుగా గుర్తించారు. ప్రపంచ వ్యాప్తంగా మడ అడవులు 18మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్నాయి. వీటిలో ఎక్కువ భాగం ఇండోనేషియా, బ్రెజిల్, ఇండియా, బంగ్లాదేశ్‌లలో ఉన్నాయి. నదీజలాలు సముద్రంలో కలిసే చోట చిత్తడి నేలలో మడ అడవులు పెరుగుతాయి. తీర ప్రాంతానికి సహజసిద్ధ రక్షణ గోడగా ఇవి ఉంటాయి. మడ అడవులు అనేవి ఉష్ణ, సమశీతోష్ణ మండల తీర ప్రాంతాలలో ఉప్పునీటిలో పెరిగే చెట్లు, పొదల సముదాయం. ముఖ్యంగా 25 డిగ్రీల ఉత్తర 25 డిగ్రీల దక్షిణ అక్షాంశాల మధ్య ఉంటాయి. ఈ చెట్లు, పొదలు, ఉప్పునీటిలోనూ, సముద్రపు నీటిలోనూ, సముద్రపునీటి కంటే ఎన్నోరెట్లు ఉప్పగా ఉండే నీటిలో కూడా పెరుగుతాయి. ఈ అడవులు ఎన్నో జీవరాసులకు జీవనాధారం. ఇవి సముద్ర తీర ప్రాంతాలకు రక్షణ కవచంగా నిలుస్తున్నాయి. ఈ అడవులు వరదల నుంచితుఫాను దాడి నుంచి ఆ ప్రాంతాన్ని నేల కోతకు గురికాకుండా కాపాడుతాయి. ఈ మడ ఆవాసాలలో మంచి జీవ వైవిధ్యం ఉన్న ఆహారపు గొలుసు కనిపిస్తోంది. ఒకదానిపై ఒకటి ఆధారపడిన ప్రే అండ్ ప్రిడేటర్ షిప్ బ్యాలెన్స్ చాలా చక్కగా కనిపిస్తుంది. ఈ మడ అడవుల్లో చాలా రకాలైన వృక్షజాతులు, జంతుజాతులు ఉన్నాయి. కోరంగి అభయారణ్యంలో 24 కుటుంబాలకు చెందిన 35 జాతుల మొక్కలు ఉన్నాయి. ఈ వృక్షజాతులతో పాటు చిల్లంగి, కళ్లతీగ, పెసంగి, దబ్బగడ్డ వంటి మూలికలు పెరుగుతున్నాయి. ఈ మొక్కల్లో చాలా వాటికి ఔషధ గుణాలున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. గుగ్గిలంను ఆస్తమా, డయాబెటీస్ చికిత్సకు, తెల్లమడ నొప్పుల నివారణకు ఉపయోగపడతాయి. మడ అడవుల్లో నీటి కుక్కలు (స్మూత్ ఇండియన్ ఆటర్స్) మొసళ్లు, ఫిషిర్‌క్యాట్స్, తాబేళ్లు, నత్తలు, పీతలు, మొప్పలు, మొలస్కాలు, ఆల్చిప్పలు, మడపాములు, కప్పజాతులు వంటి జీవులు చాలా ఉన్నాయి. రకరకాల పక్షులు కూడా ఈ అభయారణ్యాలను సందర్శిస్తుంటాయి. కోరంగి అభయారణ్యంలో సుమారు 120జాతుల పక్షులు, యేటా విడిది చేస్తుంటాయి. ప్రయోజనాలు కలిగిస్తున్న మడ అడవులు యేటా అభివృద్ధి పేరుతో విధ్వంసానికి గురవుతున్నాయి. కోస్తాతీరంవెంబడి జనాభా పెరుగుదల, రొయ్యల చేపల సాగుకోసం వీటిని కొట్టేసి మడలుగా కడుతున్నారు. పామ్ ఆయిల్ చెట్ల పెంపకం వంటి కారణాల వల్ల మడ అడవులను నరికి వేయడం జరుగుతుంది. ఐక్యరాజ్యసమితి సర్వే ప్రకారం ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికాలలో కేవలం రొయ్యల సాగుకోసం మడ అడవుల నరికివేతకు కారణమవుతున్నాయి. కలప సామాగ్రి కోసం, వాణిజ్యంగా అమ్మేసేందుకు నరుకుతున్నారు. నాటుసారా తయారీ దారులు వీటిని విచ్చలవిడిగా కాల్చేసి వారి స్థావరాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. మడ అడవులు దాదాపు 20 బిలియన్ టన్నుల కార్బన్‌ను తమలో ఇముడ్చుకున్నందుకు ఈ అడవుల నరికివేత వల్ల వాటిలోని కార్బన్ పర్యావరణంలోకి ప్రవేశిస్తుంది. గ్లోబల్ వార్మింగ్ సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. కాబట్టి మడ అడవులను సంరక్షించుకోవడం మన తక్షణ కర్తవ్యం. ●

# జ్ఞాన విస్తృతితోనే గద్దర్‌కు నిజమైన నివాళి!



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ఒక దశలో గద్దర్ (గుమ్మడి విఠల్)ను ప్రజాయుద్ధ నౌకగా అభివర్ణించారు. ఇప్పుడు ఆ యుద్ధం ఆగిపోయింది. జీవితంలో ఆయన అలసిపోయి శాశ్వతంగా కన్నుమూశారు. ప్రజల గుండె చప్పుడు తన పాట అంటూ వేదికలపై ఆయన 'రణభేరి' మోగించారు. ఇప్పుడు ఆ పాట 'గుండె' ఆగిపోయింది. శృతిలయలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. ఆ హాస్యపుగుళికలు చెణకులు కరిగిపోయాయి. తన పాటకు అనువుగా ఆ గజ్జెల సవ్వడి, నృత్యకదలికలు కాలగర్భంలో కలిసిపోయాయి. ఆయనపట్ల ఎవరికెన్ని ఆక్షేపణలున్నా తెలంగాణనుంచి వచ్చిన ఆణిముత్యం లాంటి వాగ్గేయకారుడు అస్తమించడం ఆయన అభిమానులకు తీరనిలోటు అని చెప్పకతప్పదు. గుమ్మడి విఠల్ ప్రజాసాహిత్యం, కళారంగాల మాధ్యమం ద్వారా ప్రజారాజకీయా ల్లోకి వచ్చారు. కళ సాహిత్యానికి దూరమైమాత్రం కాదు. పేద ప్రజల దారిద్ర్యం, అజ్ఞానం, వనరుల లేమితోవారు ఎదుర్కొం టున్న తీవ్ర అణచివేత, దోపిడీ, దౌర్జన్యాల నుంచి 'విముక్తి' కల్పించాలన్న సత్సంకల్పంతో బలమైన కాంక్షతో అడుగిడారు. ఆ క్రమంలో అన్నీ వదులుకున్నారు. 1970 దశకం తొలినాళ్ల సాహి త్య-సాంస్కృతిక సందడి ఓ సంగ్రామాన్ని తలపించింది. ప్రత్యేక తెలంగాణ తొలిదశ ఉద్యమం అప్పుడప్పుడే ముగిసినా దాని ప్రభావం మాత్రం బలంగా ఉండటం విశేషం. ఆకాంక్షలు సజీవంగా పచ్చగా ఉండటంతో నవతరం ఉద్యమ వ్యాప్తికది ఎంతో తోడ్ప డింది. గద్దర్ రాజకీయ గురువు, ఆనాటి నక్సలైట్ నాయకుడు కొండపల్లి సీతారామయ్య (కె.ఎస్) వీరిద్దరి ముఖకవళికలు ఒకే తీరుగా ఉండటం యాదృచ్ఛికం. ముఖ్యంగా బాల్యంలో అదేదో వ్యాధి నివారణ కోసం పెద్దలు వారి నుదుటి మీద కాల్చిన గుర్తు లు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. గుండ్రని ముఖం, ఒత్తయిన జుత్తు, భారీకాయం ఇలా వారిద్దరి మధ్య సామ్యాలు కొట్టొచ్చినట్లు కని పిస్తాయి. బహుశ ఆ కారణంగానేమో వారి మధ్య బంధం బలప డింది. వారు పరస్పర పూరకాలుగా పనిచేశారు, కనిపించారు. అలా ఆ జోడీ 'సూపర్ హిట్' అయింది. తొలిదశలో కేవలం పిడికెడు మందిగల రాజకీయ గ్రూపు పార్టీ జననాట్యమండలి (జె. ఎన్.ఎం) ఆవిర్భావంతో, ప్రజాకళల పునరుత్థానం, ప్రజాసాహిత్య సృజన జరగడంతో ఉవ్వెత్తున ఎగిసింది, ఎదిగింది. అప్పటి విప్లవ వీచికలన్నీ కలిసి ప్రభంజనమయ్యాయి. ఆ హోరు-జోరు జనాలను చుట్టేసింది. చివరకు జెఎన్ఎం జనం గుండె చప్పుడయింది. ఆనాడు తెలంగాణ గ్రామాల్లో పల్లెల్లో దొరల భూస్వాముల పెత్తనం, దౌర్జన్యం, దోపిడీ మిగితా ప్రాంతాల కన్నా కొంచెం ఎక్కువగా ఉండేది. ఆ అమానవీయ పరిస్థితులు నూతన సాంస్కృతిక, సాహిత్య, రాజకీయ ఉద్యమానికి గద్దర్ పాటకు మందుగుండులా పనిచేశాయి. భావాలకు భాస్వరం అం దించాయి. ప్రజారాజకీయాల్లో ఆనాటి స్తబ్దత సైతం బాగా కలి సొచ్చింది. ఆ వెలితిని, లోటును భర్తీ చేసేందుకు తొలిపొద్దులా పొడుచుకొచ్చి పరచుకోవడం జరిగింది. అలా ఊరు-వాడ ఏకమైంది. పాలేర్లు/ జీత గాళ్లను, రైతుకూలీలను, వ్యవసాయ మహిళా కూలీలను ఆట-పాట-మాట కదిలించింది. అప్పటికి రెండు తరాల క్రితం తెలంగాణ రైతాంగ ఉద్యమంలో 'బందగీ'తదితరులు చేసిన గొప్ప



గద్దర్

త్యాగాలనుస్మరించుకుంటూ, స్ఫూర్తిపొందుతూ సమకాలీన పరిస్థితుల నేపథ్యంలో వారి ఆశయాలను సాధించాలన్న సంకల్పంతో సాహిత్య-సాంస్కృతిక పందిరి నిర్మాణం గొప్పగా జరిగింది. అదే సమయంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన 'మేడే'ను జంటనగరాలు హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని బస్తీల్లోకి తీసుకెళ్లడం, వారి జీవన స్థితిగతులను పాట-నృత్యరూపం మిచ్చి మేల్కొల్పడం, ఉత్తేజకర వీధి ప్రదర్శనలిచ్చి సమీకరించి కొత్త ఉషోదయానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంలో కవి చెరబండరాజు, పాటలు, గానం సైతం ప్రజల్ని విశేషంగా కదిలించాయి. ఒక పాటలో ఆయన 'వానొస్తే కప్పలు, పాములు, మా పక్కలోనాయే' అన్న భావ వ్యక్తీకరణ ఆనాటి పేదల బతుకులకు అద్దంపట్టింది. ఇలా సమస్త పార్శ్వాలను స్పృశిస్తూ సాంస్కృతికోద్యమ పాటలు మిణుగుపురుగుల్లా తెలంగాణ బొగ్గుగనుల దారి పట్టాయి. అక్కడి కార్మికుల్ని చైతన్యపరిచి విప్లవీకరించాయి. గనులకు ఆనుకుని ఉన్న అడవులవైపు 'చూపు' నిలిపే క్రమంలో కొందరు కార్యకర్తలు అమరులయ్యారు. వారిపై గద్దర్ రాసిన, పాడిన అమరత్వపు పాటల్లో (ఎలజాల్లో) ఆర్ద్రత-అనుబంధం, కార్యాకారణ సంబంధం చిక్కగా చోటు చేసుకుంది. ఆ ఆపాటలు విన్నవారెవరూ నిలకడగా ఉండలేకపోయారు. బలమైన పాటలు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థి, ఉపాధ్యాయ, మేధావి, న్యాయవాద తదితర వర్గాలను అయస్కాంతంలా ఆకర్షించాయి. తూర్పునుంచి వీచేగాలి లాంటి గద్దర్ పాటను అందరు చెవియొగ్గి విన్నారు. ఆ పాటల్లోని తర్కం, తాత్వికత, హేతుబద్ధత, జనపద సహజత్వం, చిక్కదనం చైతన్యవంతమైన ప్రతి గుండెను తాకింది. అది లగాయతు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అల్లకల్లోలమైంది. గద్దర్ సమకాలీన కవులు, వంగపండు, గూడ అంజయ్యలు రాసిన పాటలు సైతం ఫిరంగి గుళ్లల్లా పేలాయి. ఈ 'కవిత్రయం' పాటలు మూడు పాయల విప్లవ సాహిత్య జడలా పాటల జడలా వెల్లివిరిశాయి. పురివిప్పి ఆడిన నెమలిని తలపించాయి. అద్భుత ప్రజాసాహిత్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచాయి. నిజంగా అదో అద్భుత సందర్భం, సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ సన్నివేశం. ఇంతటి అద్భుత అసామాన్య, అపూర్వ వాగ్గేయకారునిగా, పాటల గనిగా నిలిచిన గద్దర్‌లోని నిలకడ లేనితనం ఆయనను అభాసు పాల్జేసింది. అన్యభావనలు పురివిప్పడానికి దోహదపడింది. ఆయన సమగ్రతకు గండిపడింది. దాంతో ఆయనలో ఉద్యమ గాఢత, తీవ్రత పలచబడింది. మసకబారింది. ద్వంద్వ ప్రమాణాలు పాటించడంతో ఆయనపై అనేక ప్రశ్నార్థకాలునిలిచాయి. 1975 సంవత్సరంలో ఎమర్జెన్సీ విధింపు ఉద్యమానికి పెద్ద కుదుపుగా మారింది. దాంతో గద్దర్ పూర్వపు విఠల్‌గా మారాడు. ఆనాడు ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లు, ఇతర వెసులుబాట్లను వినియోగించుకుని ఆయన బ్యాంకు ఉద్యోగంలో చేరాడు. ఉద్యమంలో ఆయన పాత్రకు విరామం దొరికింది. సహజంగానే ఆయనలో అన్యధోరణులు పెరిగాయి. బలపడ్డాయి. నిలకడలేనితనం, చెంచల స్వభావం తన కుటుంబానికి పెద్ద పీట వేసేలా చేశాయి. అది కాస్త పరాకాష్ఠకు చేరి తాను నివసిస్తున్న వెంకటాపురం ప్రాంతంలోనే సువిశాలమైన స్థలంలో మహాబోధి పాఠశాలకు ప్రణాళిక రచించి అమలుపరిచాడు. 21వ శతాబ్దపు నాల్గవ పారిశ్రామిక విప్లవం పరిఢవిల్లుతున్న నేటి సందర్భంలో జ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యం. కీలకం. దాన్ని ప్రజల దగ్గరకు తీసుకెళ్లడం వారు దాన్ని అందుకునేలా చూడ్డం అత్యంత అవసరం. గతశతాబ్దం ప్రారంభంలోనే మహాకవి గురజాడ అప్పారావు అన్న మాటలు విలువైనవి, మరువలేనివి. మంచి అన్నది మాల అయితే మాల నేనగుదును అని ఆయన అన్నారు. అంతేగాక జ్ఞానమొక్కటే నిలిచి వెలుగును అని చాటి చెప్పారు. వాస్తవానికి నేడు సంపద సృష్టి కేవలం శ్రమవల్లనే జరగడం లేదు. జ్ఞానంతో అపార సంపద సృష్టి జరుగుతోంది. ఆ సంపద ప్రజలకు చేరాలంటే వారు జ్ఞానసంపన్నులు కావాలికదా? ఇప్పుడు గద్దర్ అభిమానులు ఈ విషయాన్ని గమనించి సమకాలీన జ్ఞానాన్ని బలంగా ప్రజల దగ్గరకు తీసుకెళ్లే ప్రయత్నం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తీర రక్షణకు ఐఎన్ఎస్ వింధ్యగిరి

# ప్రారంభించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

కోల్‌కతా, ఆగస్టు 17: భారత నౌకాదళంలో సేవలందించనున్న సరికొత్త యుద్ధనౌక ఐఎన్ఎస్ వింధ్యగిరిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. పశ్చిమబెంగాల్ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి కోల్‌కతాలోని హుగ్లీ నది ఒడ్డున్న గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్‌ను సందర్శించారు.



ఈ సందర్భంగా అధునాతన స్టెల్త్ యుద్ధనౌకను నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు. వింధ్యగిరి కర్ణాటక రాష్ట్రంలోని ఓ పర్వత శ్రేణి పేరు. ప్రాజెక్ట్ 17ఎలో భాగంగా రూపొందించిన ఆరో యుద్ధనౌక ఇది. ఇదే పేరుతో గతంలో ఉన్న యుద్ధనౌక 31 ఏళ్లపాటు సేవలందించింది. 2012 దాకా అది పలు క్లిష్టతరమైన ఆపరేషన్లలో పాల్గొని సత్తా చాటింది. భారత అమ్ముల పొదిలోకి చేరనున్న అత్యాధునిక నౌక ఐఎన్ఎస్ వింధ్యగిరిలో సరికొత్త గ్యాడ్జెట్లను అమర్చనున్నారు. దీనిని నౌకాదళానికి అప్పగించే ముందు విస్తృత స్థాయిలో వివిధ రకాలుగా పరీక్షించి చూస్తామని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. కాగా పి17ఎ నౌకల్లో గైడెడ్ మిస్సైల్ సామర్థ్యం కలిగి ఉన్నాయి. ఒక్కో నౌక పొడవు 149 మీటర్లు ఉంటుంది. 6,670 టన్నుల బరువుతో ఇవి 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలవని ఓ అధికారి తెలిపారు. ఇవి శివాలిక్ క్లాస్ ప్రాజెక్ట్ 17 యుద్ధనౌకల కంటే మెరుగైనవని చెప్పారు. అధునాతన ఆయుధాలు, సెన్సార్లు, ప్లాట్‌ఫామ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లు వీటిలో పొందుపరిచినట్లు వెల్లడించారు. భూమి, ఆకాశం, నీటి లోపల నుంచి ఎదురయ్యే సవాళ్లకు ఇవి ధీటుగా బదులిస్తాయని రక్షణశాఖ తెలిపింది.





## ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే

# బిజెపి అభ్యర్థుల జాబితా!

న్యూఢిల్లీ, ఆగస్టు 17: ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్ ఎన్నికలకోసం బిజెపి అభ్యర్థులను సిద్ధంచేసింది. ఎన్నికల తేదీలకు ముందే పార్టీ 21 మంది అభ్యర్థులను ఛత్తీస్‌ఘఢ్‌కోసం ఎంపికచేసింది. మధ్యప్రదేశ్‌లో 39 మంది అభ్యర్థులను ఖరారుచేసింది. వాస్తవానికి ఛత్తీస్‌ఘర్‌లో 90 మంది సభ్యులు మొత్తం ఉంటే మధ్యప్రదేశ్‌లో మొత్తం 230 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఎన్నికల సంఘం పోలింగ్ తేదీలు ప్రకటించకముందే అభ్యర్థుల పార్టీ ఖరారుచేయడాన్ని చూస్తే విజయం పై ఈ రెండురాష్ట్రాల బిజెపి అభ్యర్థులు ధీమాతో ఉన్నారు. ప్రధాని నరేంద్రమోదీ బిజెపి సెంట్రల్ఎన్నికల కమిటీతో సమావేశం జరిగిన తర్వాత ఈ ఎంపిక జరిగింది. పార్టీ అత్యున్నతస్థాయి నిర్ణాయక కమిటీ ఈ అభ్యర్థులను ఖరారుచేసినట్లు తెలుస్తోంది. పార్టీలో అంతర్గతంగా ఉన్న కుమ్ములాటలు, అభిప్రాయబేధాలను గుర్తించేందుకే ఇలా ముందస్తుగా పేర్లనుప్రకటించిందని సమాచారం. ఎక్కడెక్కడ పార్టీలో అంతర్గత వైషమ్యాలున్నాయో ముందుగానే వాటిని గుర్తించి పరిష్కరించాలని బిజెపి హైకమాండ్ నిర్ణయించింది. కర్ణాటకలో ఇటీవల ఎదురయిన అనుభవం దృష్టాయ పార్టీ మరో ఓటమికి సిద్ధంగా లేదు. ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్‌లు ఈ ఏడాదివ న్నికలకు వెళుతున్న ఐదురాష్ట్రాల్లో ఉన్నాయి. రాజస్థాన్, తెలంగాణ, మిజోరామ్ రాష్ట్రాలు కూడా ఈ ఏడాదే ఎన్నికలకు వస్తున్నాయి. వీటిలో ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్,మధ్యప్రదేశ్‌లు విపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉన్నాయి. మిజోరమ్ బిజెపి అక్కడ ఎంఎన్ఎఫ్‌తో టైఅప్‌తో నడుస్తోంది. మణిపూర్ అశాంతి కారణంగా ఈశాన్య రాష్ట్రాల పరంగా ఈసారి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నది. మధ్యప్రదేశ్‌లో ఈసారి బిజెపి కాంగ్రెస్‌లకు పోటాపోటీ ఉంటుందని తెలుస్తోంది. ఇక ఛత్తీస్‌ఘర్‌పరంగా లోక్‌సభ ఎంపి విజయ్‌బాగెల్ పటాన్‌స్థానంనుంచి పోటీచేస్తున్నారు. ఆయన దుర్గ్ స్థానం ఎంపిగా ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి రమన్‌షింగ్ సీనియర్ పార్టీ నాయకులుసైతం ఈ మొదటిజాబితాలో లేరు. ఇక మధ్యప్రదేశ్‌లో సిఎం చౌహాన్, ఇతర ప్రముఖ మంత్రులు కూడా మొదటి జాబితాలో లేరు. ఛత్తీస్‌ఘర్ జాబితాప్రకారంచూస్తే పార్టీ ఐదుగురు మహిళలు, ఎనిమిది మంది ఎస్సీ అభ్యర్థులు, 13 మంది ఎస్టీ అభ్యర్థులను మొదటి జాబితాగా ఎంపికచేసింది.

# రెండురోజుల్లోనే ఇద్దరు పైలట్లు మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 17: భారత వైమానిక రంగంలో రెండురోజుల్లోనే ఇద్దరుపైలట్లు చనిపోయారు. ఇండిగో కెప్టెన్ నాగ్‌పూర్ ఎయిర్‌పోర్టు గేట్‌వద్ద అపస్మారకస్థితిలో పడిపోతే మరో ఖతార్ ఎయిర్‌వేస్ పైలట్ విమానం ఎగురుతుండగానే గుండెపోటుకు గురయి చనిపోయాడు. ఇండిగో కెప్టెన్ నాగ్‌పూర్‌నుంచి పూణెకు విమానం నడపాల్సి ఉంది. బోర్డింగ్ గేట్‌వద్దకు రాగానే ఆతడు అపస్మారకస్థితిలోకి వెళ్లిపడిపోయాడు. ఆసుపత్రికి తరలించగా చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈపైలట్ రెండు సెక్టార్లను ఆపరేట్‌చేస్తున్నాడు. త్రివేంద్రంనుంచి నాగ్‌పూర్ వయాపూణెకు వెళ్లాలి. మొదటి డిపార్చర్ కోసం డ్యూటికి రిపోర్టు చేసాడు. గేటువద్దనే పడిపోయాడు. మృతిపై ఇండిగో ప్రకటన విడుదల చేసింది. ఖతార్ ఎయిర్‌వేస్‌లో పైలట్ ప్యాసింజర్ కాబిన్‌లోనే ప్రయాణిస్తున్నాడు. ఢిల్లీ దోహా విమానంలో అదనపు క్రూ సభ్యునిగా ప్రయాణం చేస్తున్నాడు. గుండెపోటుతోచనిపోయాడు.

## పేరుతో కాదు, కృషితో ప్రసిద్ధి చెందిన నెహ్రూ



### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, ఆగస్టు 17: నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ పేరును మార్చడంపై కాంగ్రెస్ మండిపడింది. మోడీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ నెహ్రూ తాను చేసిన కృషితో ప్రసిద్ధి చెందారు. ఆయన పేరు వల్ల కాదు అని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నెహ్రూ మెమోరియల్ మ్యూజియంకి కొత్తగా ప్రధానమంత్రి మ్యూజియం అండ్ లైబ్రరీగా నామకరణం చేసిన విషయం తెలిసిందే. దీంతో కాంగ్రెస్ నేతలు కేంద్ర ప్రభుత్వ తీరుపైతీవ్ర విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్ ఘాటుగా స్పందిస్తూ ప్రధాని మోడీకి చాలా భయాలు, అభద్రతా భావాలు ఉన్నాయి. తొలి ప్రధానిగా దేశానికి ఎంతో సేవ చేసిన నెహ్రూ వారసత్వాన్ని నాశనం చేయడమే బిజెపి అజండాగాపెట్టుకుంది. ప్రధాని మోడీ ఎన్‌ను పీగా మార్చారు. పీ అంటే చిన్నతనం అని విమర్శించారు.



### కేప్ వర్డె దీవుల్లో పడవ బోల్తా

# 60 మంది మృతి

పశ్చిమాఫ్రికా, ఆగస్టు 17: పశ్చిమాఫ్రికాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఇక్కడి కేప్ వెర్డే దీవుల్లో పడవ బోల్తాడడంతో ఘోర ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో 60 మందికిపైగా మరణించారని, 38 మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐఒఎం) అధికారులు తెలిపారు. మీడియా తెలిపిన వివరాల ప్రకారం, గినియా-బిస్సాకు చెందిన ఒక పౌరునితో సహా 38 మందిని అర్ధరాత్రి వేళ పడవ ప్రమాదం నుంచి రక్షించినట్లు సెనెగల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సాల్ ద్వీపానికి 320 కిలోమీటర్ల దూరంలో స్పెయిన్ ఫిషింగ్ బోట్ ఈ ఓడను గుర్తించింది. స్పానిష్ మైగ్రేషన్ అడ్వకేసీ గ్రూప్ వాకింగ్ బోర్డర్స్ ఈ ఓడను భారీ ఫిషింగ్ బోట్‌గా పేర్కొంది. ఈ పడవను పిరోగ్ అంటారు. ఇది 100 మంది శరణార్థులు, వలసదారులతో జులై 10న సెనెగల్ నుంచి బయలుదేరింది. ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కేప్ వెర్డేలో నెలకొన్న పేదరికం, యుద్ధ వాతావరణం కారణంగా వేలాది మంది ఇక్కడి నుంచి బయటపడేందుకు ఇటువంటి ప్రమాదకరమైన ప్రయాణం చేస్తూ, తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారు. ఏ మాత్రం రక్షణలేని పడవలు లేదా స్మగ్లర్లు అందించే మోటరైజ్డ్ పడవలలో వీరంతా ప్రయాణిస్తుంటారని అల్ జజీరా తెలిపింది.

# దూసుకొస్తున్న కార్చిచ్చు.. ఖాళీ అవుతోన్న నగరం!

ఒట్టావా, ఆగస్టు 17: హవాయి ద్వీపంలో భీభత్సం సృష్టించిన కార్చిచ్చు, తాజాగా మరో కార్చిచ్చు కెనడాను వణికిస్తోంది. దాని దెబ్బకు ఓ నగరమే ఖాళీ అవుతోంది. శుక్రవారం మధ్యాహ్నం కల్లా ప్రజలంతా అక్కడి నుంచి వెళ్లిపోవాలని ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. కెనడాలోని నార్త్ వెస్ట్ టెర్రిటరీస్ రాజధాని ఎల్లోనైఫ్ నగరం వైపు కార్చిచ్చు దూసుకొస్తోంది. వెంటనే ప్రజలంతా ఖాళీ చేయాలంటూ స్థానిక ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఇప్పుడు ఆ దావానలం పదుల కిలోమీటర్ల దూరంలో ఉందని, ఈ వారాంతంలో ఎల్లోనైఫ్ శివార్లను సమీపిస్తుందని పేర్కొంది. ఆ నగరంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. 'మీరు ఇక్కడే ఉండాలనుకుంటే, మీతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేసినట్లే' అంటూ అప్రమత్తం చేసింది. ఎల్లోనైఫ్ నగరంలో 20వేల మంది నివసిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం నుంచి ప్రజలను తరలించేందుకు విమానాలు అందుబాటులో ఉంటాయని ఆ నగర మేయర్ తెలిపారు. అందరూ సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఆదేశించామన్నారు. 'ఇది ప్రతి ఒక్కరికీ అత్యంత క్లిష్ట సమయం. వీలైనంత వరకు ఒకరికొకరు





సాయం చేసుకోండి. మీ వాహనంలో ఖాళీ ఉంటే, ఇతరులను ఎక్కించుకోండి' అని కోరారు. అలాగే మూడు వేలమంది జనాభా కలిగిన హే రివర్ పట్టణంలో కూడా తరలింపు ప్రక్రియ జరుగుతోంది. బలమైన గాలుల కారణంగా అది వేగంగా వ్యాపిస్తోందని అధికారులు వెల్లడించారు. అలాగే పరిసర ప్రాంతాల్లో పొగ అలుముకున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. కొద్దిరోజుల క్రితం హవాయి దీవుల సమూహంలోని లహైనా రిసార్టు నగరంలో దావానలం వ్యాపించింది. అది సృష్టించిన విలయానికి 100 మందికిపైగా మృతి చెందారు. వేల సంఖ్యలో నివాసాలు, ఇతర భవనాలు కాలిబూడి దయ్యాయి. వందల సంఖ్యలో జంతువులు మంటల్లో కాలిపోయాయి.

# పాకిస్థాన్‌లో చర్చిలపై దాడులు, ఇళ్ల విధ్వంసం

## 129 ముస్లిం ప్రతినిధుల అరెస్టు



జరన్‌వాలా(పాకిస్థాన్): తూర్పు పాకిస్తాన్‌లో పోలీసులు 129 మంది ముస్లింలను రాత్రికిరాత్రే అరెస్టులుచేసారు. పాకిస్థాన్‌లో ఖురాన్‌ను అపవిత్రంచేసారని ఆరోపిస్తూ చర్చిలు, ఇతర మైనార్టీ క్రిస్టియన్ల ఇళ్లపై దాడులుచేసి విధ్వంసం సృష్టించారు. ఫైసలాబాద్ జిల్లాలోని జరన్‌వాలాలో క్రిస్టియన్లు ఎక్కువ నివసిస్తున్నారు. వీరందరినీ సురక్షితప్రాంతాలకు తరలించారు. ఆ తర్వాత విధ్వంసంనుంచి రక్షించుకునేందుకు తర్వాత వారంత క్రమేపీ ఇళ్లకువెళ్లారు. ఒకచర్చి పూర్తిగా మంటల్లో కాలిపోగా మరో నాలుగు దెబ్బతిన్నాయి. మరో రెండుడజన్ల ఇళ్లను ముస్లిం మత ఛాందసవాదులు తగులబెట్టారు. పెద్దగా అరుస్తూ నినాదాలుచేస్తూ ఒక గుంపు తమ ప్రాంతంలో దాడులకు తెగబడిందని, తగులబడిపోతున్న తన ఇంటిని చూసి ఏడవడం మినహా మరేమీ చేయలేకపోయానని షాజియా అంజాద్ అనే మహిళ తెలిపింది. పెట్రోలును పోసి ఇళ్లను తగులబెట్టారని, ఆమె చెప్పింది. అంతేకాకుండా ఆందోళనకారులు వాహనాలు కూడా తీసుకువచ్చి క్రిస్టియన్ల ఇళ్లలోని విలువైన ఉత్పత్తులను తీసుకుపోయారని, మిగిలి వాటిని తగులబెట్టారని ఎందుకు ఇలా చేసారని, మేమేమీ తప్పుగా ప్రవర్తించలేదే అని అంజద్ ఆరోపించారు. స్థానిక మబతపెద్ద ఖలీద్‌ముక్తార్‌మాట్లాడుతూ 17 చర్చిలపై దాడులుచేసారని, తన సొంత ఇల్లుకూడా తగులబెట్టారని ఆరోపించారు. ముస్లిం మతపెద్దల బృందాలు జరన్‌వాలాకు వచ్చి శాంతిని నెలకొల్పేందుకు కృషిచేసారు. సైనికదళాలు, పోలీసులు ఆ ప్రాంతంలో పెట్రోలింగ్‌నిర్వహించారు. స్థానిక యంత్రాంగం స్కూళ్లు, ఆఫీసులు మూసివేసారు. ముందస్తు జాగ్రత్తచర్యలకోసం ర్యాలీలను నిషేధించారు.ఆపద్ధర్మ ప్రధానమంత్రి అన్వరుల్ హక్ కాకర్ నిందితులను ఉపేక్షించవద్దని తక్షణ చర్యలుతీసుకోవాలని ఆదేశించడంతో మొత్తం 129 మంది ముస్లింలను అరెస్టుచేసినట్లు ప్రాంతీయ పోలీస్‌చీఫ్ రిజ్వాన్‌ఖాన్ తెలిపారు. అంతకుముందు స్థాకి క్రిస్టియన్ రాజా అమిర్ ఆతని స్నేహితుడు పవిత్ర ఖురాన్‌లోని కొన్ని పేజీలను చించి రోడ్డుపైవేసారని, వాటిని కాలితో తొక్కడం, మిగిలినపేజీలపై అసభ్యకర రాతలు రాయడం, అసభ్య వ్యాఖ్యలుచేయడంతోనే ఈ సంఘటన తలెత్తినట్లు తేలింది. పోలీసీఉలు ఆమిర్‌ను అరెస్టుచేసేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

# లడక్‌లో బిజెపి ఉపాధ్యక్షుడి సస్పెన్షన్

లేహ్(లడక్), ఆగస్టు 17: లడక్‌లోని బిజెపి సీనియర్‌నాయకుడిని హైకమాండ్ సస్పెండ్‌చేసింది. బిజెపినేత నజీర్ అహ్మద్ కుమారుడు ఒకబౌద్ధ మహిళను లేవదీసుకునిపోయి ఆమెను వివాహం చేసుకున్నందుకుగాను సీనియర్ నేతపై క్రమశిక్షన వేటు వేసారు. నెలరోజులక్రితమే ఈ సంఘటన జరిగినప్పటికీ పార్టీ లడక్ యూనిట్ ఈ సంఘటనపై ఆతని ప్రమేయం ఉన్నందున కాదని నిరూపించుకునేందుకు ఒక అవకాశం ఇచ్చినట్లు బిజెపి లడక్ యూనిట్ వివరించింది. కానీ వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో లడక్ బిజెపి చీఫ్ పున్‌చోక్ స్టాంజిన్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంనుంచి సస్పెండ్‌చేస్తున్నట్లు ప్రకటించారు. ఇలా మహిళలను యువతులను లేవదీసుకునిపోవడం లడక్‌లో అన్ని కులాల్లోను తీవ్రంగా పరిగణిస్తారు. మతసామరస్యం పెంపొందించేందుకు లడక్‌ప్రాంతంలో అన్ని మతాలమధ్య ఐక్యతను దెబ్బ తీయకుండా ఉండేందుకే సీనియర్ నాయకుడిని సస్పెండ్‌చేసినట్లు బిజెపి లడక్ యూనిట్ వివరించింది. అయితే బిజెపినేత కుమారుడు, బౌద్ధ యువతి ఇప్పటికీ ఆచూకీ తెలియరాలేదు. తనకుమారుడు మంజూర్ అహ్మద్ ఇలా పెళ్లిచేసుకోవడం తన కుటుంబానికి కూడా ఇష్టంలేదని, ఇపుడు ఎక్కడ ఉన్నారన్నది కూడా తెలియ రాలేదన్నారు. అహ్మద్ బిజెపికి అత్యంత విధేయునిగా పని చేసారు. తన కుమారుడు పెళ్లిచేసున్న సమయంలో ఆయన సౌదీ అరేబియా హజ్ యాత్రలో ఉన్నారు. తన కుమారుడికి 39 ఏళ్లని ఆ మహిళకు 35 ఏళ్లని అహ్మద్ చెప్పారు. 2011లోనే వారికి పెళ్లి జరిగింది. గతనెలలో కోర్టు సమక్షంలో వివాహం చేసుకున్నారు. సస్పెన్షన్‌కు ముందు అహ్మద్‌ను రాజీనామా చేయాలని కోరారు. తనకుమారుడుచేసిన పనికి తనను విమర్శిసుప్తున్నారో తెలియడం లేదన్నారు.

# ఆడంబరంగా పెళ్లి చేసుకుంటే విడిపోవడం ఖాయం

## అమెరికా తాజా అధ్యయనంలో వెల్లడి



వాషింగ్టన్, ఆగస్టు17: పెళ్లంటే జీవితంలో ఎంతో ముఖ్యమైన వేడుక. సామాన్యులు సైతం గొప్పగా తమ వివాహ వేడుక నిర్వహించుకోవాలని ఆశిస్తుంటారు. ఎక్కువ మంది పెళ్లి కోసం భారీగా ఖర్చు చేస్తుంటారు. కొద్దిమంది పొదుపుగా వ్యవహరిస్తుంటారు. పెళ్లి గురించి అమెరికాలో జరిగిన అధ్యయనం ఫలితాలు వింటే భారీగా ఖర్చు చేసి, పెళ్లి పీటలు ఎక్కాలంటే భయడాల్సి వస్తుందేమో. పెళ్లి విషయంలో పెద్దగా ఖర్చు పెట్టన వారే జీవితాంతం కలిసి ఉండేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటున్నట్లు విడాకుల రేటు తక్కువగా ఉంటున్నట్లు ఓ అధ్యయనం వెల్లడించింది. అమెరికాకు చెందిన ఎకనమిక్స్ ప్రొఫెసర్లు ఆండ్రూ ఫ్రాన్సిస్, హూగో మియాలన్ 3,000 మందికి పైగా వివాహాలను విశ్లేషించారు. వీరి అధ్యయనం నివేదికను సిఎన్ఎన్ వెలుగులోకి తీసుకొచ్చింది. వివాహానికి ఎంత ఎక్కువ ఖర్చు పెడితే, విడాకుల రిస్క్ అంతగా పెరుగుతుందని ఈ పరిశోధకులు తేల్చారు. 2,000 డాలర్ల నుంచి 4,000 డాలర్ల మధ్య నిశ్చితార్థం రోజున వేలి ఉంగరం కోసం ఖర్చు పెట్టిన వారిలో విడాకుల రిస్క్ 500, 2000 డాలర్ల మధ్య ఖర్చు పెట్టిన వారితో పోలిస్తే 1.3 రెట్లు అధికంగా ఉంటున్నట్లు గుర్తించారు. 1,000 డాలర్లకంటే తక్కువ వ్యయంతో పెళ్లిచేసుకున్న వారిలో విడాకుల అవకాశాలు, 20,000 డాలర్ల కంటే ఎక్కువ ఖర్చు పెట్టేవారితో పోలిస్తే తక్కువ. 20వ వేల డాలర్లకు మించి ఖర్చు చేసే వారిలో విడాకుల రిస్క్ 1.6 రెట్లు అధికంగా ఉంటుంది.

# కీలక కమిటీల్లో చోటుదక్కని మాజీ సిఎం

## నలుగురు స్టార్ నేతలకు దక్కనిచోటు



జైపూర్, ఆగస్టు 17: రాజస్థాన్‌లోజరగనున్న అసెంబ్లీ ఎన్నికలకోసం బిజెపి హైకమాండ్ రెండు కమిటీలను ఏర్పాటుచేసింది. మేనిఫెస్టో కమిటీ, ఎన్నికల కమిటీ రెండు కమిటీలు ఏర్పాటయ్యాయి. విచిత్రం ఏమిటంటే ఈ కమిటీల్లో మాజీ సిఎం వసుంధరరాజే, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సిపిజోషి, ప్రతిపక్ష నేత రాజేంద్ర రాథోర్‌లపేర్లు ఎక్కడా లేవు. మరో ఇద్దరు కీలక నాయకులు కూడా ఈ రెండుకమిటీల్లోను లేరు. కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్‌పూనియాలపేర్లుకూడా ఈ కమిటీలో ఎక్కడా లేకపోవడంపై పార్టీలో విస్తృతస్థాయి చర్చ జరుగుతోంది. ఈ ఐదుగురు బిజెపి స్టార్ లీడర్లు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం నిర్వహిస్తారని, మరో మూడునెలల్లో జరిగే ఎన్నికలకోసమే వీరిని ప్రచారంకోసం నియమించామని అందుకోసమే వారికి కమిటీల్లో ప్రాతినిధ్యం ఇవ్వలేదని హైకమాండ్ చెపుతున్నట్లు సమాచారం. రాష్ట్రఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీలో 21 మంది సభ్యులుంటారు. మాజీ ఎంపి నారాయన్‌లాల్ పంచారియా నాయకత్వం వహిస్తారు. ఇక ఎన్నికల మేనిఫెస్టో కమిటీకి కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మరో 25 మందిసభ్యులుంటారు. వీరు మేనిఫెస్టో రూపకల్పనలో కీలకంగా వ్యవహరిస్తారు. ఈకమిటీలో మాజీ కేంద్ర మంత్రి రాజ్యవర్ధన్‌సింగ్ రాథోర్, ఎంపి కిరోడిలాల్‌మీనాల పేర్లు మాత్రమే ఉన్నాయి. ఎన్నికలకు సిద్ధం అవుతున్న తరుణంలో బిజెపి ఇప్పటికే రాష్ట్రంలో ప్రచారం నిర్వహించింది. అవినీతి, మహిళలపై నేరాలుపెరిగిపోయాయంటే అధికారంలో ఉన్న గెహ్లోత్‌ప్రభుత్వంపై విమర్శలు సంధిస్తోంది. బిజెపి మహిళామోర్చా ఎన్నికలప్రచారంలో మహిళలపై హింసను కీలక అజెండాగా చేసుకుంటున్నది. నహీసహేగా రాజస్థాన్‌ప్రచారం ప్రభుత్వంలో ఉన్న అవినీతి, పేపర్‌లీక్, రైతుల అంశాలపైనే దృష్టిపెట్టారు. ఆరోగ్యహక్కుబిల్లు, గిగ్ వర్కర్ల బిల్లు, పవర్, గ్యాస్ సబ్సిడీలపై బిజెపికి గెహ్లోత్‌ప్రభుత్వాన్ని విమర్శించేందుకు ఎక్కడా సందు దొరకడంలేదు. కర్ణాటకలో ఇచ్చిన ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ అనూహ్య విజయం సాధించింది. గెహ్లోత్‌ప్రభుత్వం కూడా ఇపుడు అవే హామీలపై ఎక్కువ దృష్టికేంద్రీకరించినట్లు తెలుస్తోంది.

# ఎమర్జెన్సీ అలర్ట్.. సివియర్!

# మొబైల్‌ఫోన్లకు టెస్టింగ్‌మెసేజ్‌లు

న్యూఢిల్లీ, ఆగస్టు 17: దేశవ్యాప్తంగా కొందరు మొబైల్ యూజర్లకు గురువారం మధ్యాహ్నం ఒక అత్యవసర అలర్ట్ పేరిట సందేశం వచ్చింది. తీవ్రస్థాయి పరిస్థితి అన్న అర్థం స్ఫురించేలా ఈ ఫ్లాష్‌మెసేజ్ ఉంది. దీనితో అది ఎక్కడినుంచి వచ్చిందో ఎందుకు వచ్చిందో తెలియక వారంతా గందరగోళానికి గురయ్యారు. అయితే ఆ సందేశం కేంద్ర ప్రభుత్వమే పంపిందని తేలింది. భయపడాల్సిందేమీలేదు. ఎమర్జెనీ అలర్ట్ సిస్టమ్ టెస్టింగ్‌లోభాగంగా ఈసందేశం వచ్చినట్లు తెలిసింది. భూకంపాలు, సునామిలు ఆకస్మిక వరదల్లాంటి విపత్తుల సమయంలోప్రజలను అప్రమత్తంచేసేందుకు జాతీయ విపత్తునిర్వహణసంస్థతో కలిసి కేంద్రం ఈ అత్యవసర అలర్ట్ వ్యవస్థను ఏర్పాటుచేసింది. ఈక్రమంలోనే తాజాగా దీన్ని పరీక్షించగా గురువారం మధ్యాహ్నం 1.35 గంటలప్రాంతంలో దేశవ్యాప్తంగా కొంతమంది స్మార్ట్‌ఫోన్ యూజర్లకు పెద్ద సౌండ్‌తోఈ ఫ్లాష్‌మెసేజ్ వచ్చింది. ఎమర్జెన్సీ అలర్ట్ సివియర్ పేరుతో వచ్చిన ఈ సందేశంలో టెలికమ్యూనికేషన్ విభాగానికి చెందిన సెల్‌బ్రాడ్‌కాస్టింగ్ పంపించిన నమూనా టెస్టింగ్ మెసేజ్ ఇది. దీన్ని పట్టించుకోకండి జాతీయ విపత్తు నిర్వహణసంస్థ రూపొందించిన పాన్ ఇండియా ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్‌ను పరీక్షించేందుకు ఈమెసేజ్ పంపించాం. విపత్కర పరిస్థితుల్లో ప్రజలను హెచ్చరించేందుకు ఈ వ్యవస్థ ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ప్రజాభద్రతను మరింత మెరుగుపరుస్తుందని రాసి ఉంది తమఫోన్లకు వచ్చిన ఈ ఫ్లాష్ మెసేజ్‌ను కొంతమంది యూజర్లు నెట్టింటపోస్ట్‌చేస్తున్నారు. మొబైల్ ఆపరేటర్లు సెల్‌బ్రాడ్‌కాస్టింగ్ వ్యవస్థ అత్యవసర ప్రసార సామర్థ్యాలను అంచనావేసేందుకు ఈ పరీక్షలు చేపడుతున్నట్లు టెలికమ్యూనికేషన్‌శాఖ గతంలోనే వెల్లడించింది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దశలవారీగా ఈపరీక్షలునిర్వహిస్తున్నట్లు తెలిపింది. గతంలోజులై 20వ తేదీ కూడా కొంతమంది యూజర్లకు ఈ తరహా సందేశాలు వచ్చాయి.

# మహిళా అభ్యర్థుల ఛాతీ పరీక్షలకు ప్రత్యామ్నాయం చూడండి: రాజస్థాన్ హైకోర్టు





జైపూర్, ఆగస్టు 17: ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలలో భాగంగా మహిళలకు ఛాతీ పరీక్షలను నిర్వహించడంపై రాజస్థాన్ హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. అభ్యర్థినుల ఊపిరితిత్తుల సామర్థ్యం తెలుసుకోవడానికి ఈ పరీక్ష చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొనడాన్ని తప్పుబట్టింది. దానికోసం ఇతరత్రా మార్గాలను వెతకాలని, ఇందుకోసం వైద్య నిపుణుల సూచనలు తీసుకోవాలని సూచించింది. నియామక పరీక్షలలో ఛాతీ కొలతలు తీసే ప్రక్రియ మహిళల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తుందని జస్టిస్ దినేశ్ మెహతా నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఇది పూర్తిగా సిగ్గుమాలిన చర్య అని మండిపడింది. పోలీస్, అటవీ శాఖ ఉద్యోగాలతో పాటు మరే ఇతర ఉద్యోగ నియమకాలైనా సరే మహిళా అభ్యర్థులకు ఛాతీ కొలతలు తీసే ప్రక్రియను తొలగించాలని సూచించింది. ఈ మేరకు ఫారెస్ట్ గార్డ్ నియామక పరీక్షలో తమను అనర్హులుగా ప్రకటించడంపై ముగ్గురు అభ్యర్థినులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ కేసు విచారణలో జస్టిస్ మెహతా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఫారెస్ట్ గార్డ్ నియామకాల కోసం రాజస్థాన్ ప్రభుత్వం పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షలో తాము నెగ్గినా కూడా ఛాతీ పరీక్షలో ఫెయిలయ్యారని ప్రకటించడంతో ముగ్గురు అభ్యర్థినులు కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారించిన జస్టిస్ దినేశ్ మెహతా ధర్మాసనం, మహిళా అభ్యర్థినులకు ఛాతీ పరీక్షలు నిర్వహించడం నిర్హేతుకమైన చర్య అంటూ ఆక్షేపించింది. అయితే ఇప్పటికే ఫారెస్ట్ గార్డ్ నియామకాలు పూర్తవడంతో ఆ ప్రక్రియలో జోక్యం చేసుకోరాదని నిర్ణయించింది. ముగ్గురు అభ్యర్థినులు అనర్హులేనంటూ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది. అదేసమయంలో ఎంపిక ప్రక్రియలో నిర్వహిస్తున్న ఛాతీ కొలతలు తీసే పరీక్షను తప్పుబట్టింది. దానికి ప్రత్యామ్నాయం వెతకాలని ప్రభుత్వానికి సూచించింది.

# ఒంట్లో మాంసాన్ని తినేస్తున్న బ్యాక్టీరియాతో అమెరికాలో ముగ్గురి మృతి

వాషింగ్టన్, ఆగస్టు 17: అగ్రరాజ్యం అమెరికాలో కొత్త రకం బ్యాక్టీరియా బయటపడింది. మనిషి ఒంట్లోని మాంసాన్ని తిసేసే బ్యాక్టీరియా కారణంగా న్యూయార్క్ కనెక్టికట్‌లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఉప్పునీటిలో, సముద్ర సంబంధిత ఆహారంలో ఈ బ్యాక్టీరియా ఉంటుందని వైద్యులు తెలిపారు. నిపుణుల వివరాల ప్రకారం కలరా వ్యాధికి కారణమయ్యే బ్యాక్టీరియా కుటుంబానికి చెందిన విబ్రియో వల్నిఫికస్ సముద్ర సంబంధిత ఆహారంలో ఉంటుంది. ఇది మానవ శరీరంలోకి వెళ్లి వారి ప్రాణాలను తీసేస్తోంది. కనెక్టికట్ నగరం ప్రజారోగ్య అధికారి చెప్పిన వివరాల ప్రకారం లాంగ్ ఐలండ్ సౌండ్‌లో వేర్వేరు చోట్ల ఇద్దరు వ్యక్తులు ఈత కొట్టే క్రమంలో ఈ వైరస్ సోకి మరణించారు. మూడో వ్యక్తికి రా అయిస్టర్స్‌ను తిన్న తర్వాత జులైలో ఈ వైరస్ సోకింది. ఈ ముగ్గురి వయసు 60 నుంచి 80 సంవత్సరాల మధ్యలో ఉంటుందన్నారు. రా ఆయిస్టర్స్‌ను తినడం వల్ల, ఉప్పునీటిలో ఈతకొట్టడం వల్ల జరిగే నష్టాన్ని తెలుసుకోవాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. ఈ బ్యాక్టీరియా న్యూయార్క్ జలాల్లో చేరిందా? మరొక చోట ఉందా? అనే అంశాలపై పరిశోధనలు జరుగుతున్నాయి. విబ్రియో బ్యాక్టీరియా చాలా అరుదైనదని, దురదృష్టవశాత్తూ అది న్యూయార్క్ ప్రాంతానికి వచ్చిందని న్యూయార్క్ గవర్నర్ కేథీ హోచుల్ తెలిపారు. గాయాలైనప్పుడు సముద్ర జలాలకు దూరంగా ఉండాలని తెలిపారు. విబ్రియో వల్నిఫికస్ అనే బ్యాక్టీరియా కారణంగా చర్మానికి గాయాలవుతాయి. చర్మం పగిలిపోతుంది. అల్సర్లు అవుతాయి. ఈ బ్యాక్టీరియా సోకినప్పుడు సాధ్యమైనంత త్వరగా చికిత్స పొందాలని వైద్యులు సలహా ఇచ్చారు. లేదంటే ఇది మనిషి ఒంట్లో ఉన్న మాంసాన్ని తినేస్తుందని తెలిపారు.

# మలేసియాలో అత్యాచార నిందితుడికి 702 యేళ్ల జైలు

## 234 కొరడాదెబ్బలు శిక్ష విధించిన న్యాయమూర్తి

కౌలాలంపూర్, ఆగస్టు 17: తన ఇద్దరు కుమార్తెలపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు రుజువుకావడంతో మలేసియాలో ఒక వ్యక్తికి 702 సంవత్సరాల కఠిన కారాగారశిక్షతో పాటు 234 కొరడాదెబ్బలు వేయాలని కోర్టు తీర్పుచెప్పింది..దక్షిణచైనా మార్నింగ్‌పోస్టు కథనం ప్రకారం 53 ఏళ్ల వ్యక్తిపై నమోదయిన ఈకేసులో నిందితుడు 2018 నుంచి 2023 మధ్యకాలంలో 30 సార్లు అత్యాచారంచేసినట్లు రుజువయింది. ఇద్దరు బాలికల వయసు 12 ఏళ్లు, 15 ఏళ్లు మాత్రమేజ. ఇలాంటి హేయకరమైన చర్యలు ఇకపై పునరావృతం కాకూడదనే కోర్టు భారీ శిక్షను విధించింద.ఇ నిందితునికి రెండుచోట్ల నివాసాలున్నాయి. జోహార్ రాష్ట్రంలోమువార్‌లో ఒకటి ఉంది. ఈచర్యలకారణంగా ఒక బాలిక గర్భం దాల్చింది. కేసు విచారణలో ప్రాసిక్యూషన్ కఠినస్థాయి నేరాలకు కఠినమైన శిక్ష ఉండాలని ఆదేశించింది. నిందితుడిచర్యల వల్ల బాధితురాళ్లకు జీవితకాలం పాటు బాధపడే పరిస్థితి ఎదురయిందన్నారు. తన చర్యలపై ఎంతో పశ్చాత్తాపం పడుతున్నట్లు వ్యక్తి క్షమాపణలు కోరినప్పటికీ జడ్జి ఆతని అప్పీలును తిరస్కరించారు. ఇలాంటినేరాలు అత్యంత ఘోరమైనవని అన్నారు. నిందితుడు పాల్పడిన అమానవీయ చర్యలకు ఈశిక్ష తక్కువేనని చెప్పారు. మలేసియా న్యాయవ్యవస్థలో చిన్నారులపై లైంగిక హింస రుజువయితే దీర్ఘకాలిక శిక్షలు ఉంటాయి. ఇలాంటి తరహా కేసులోనే జోహార్‌లో ఒక వ్యక్తికి 218 సంవత్సరాలు జైలుశిక్ష విధించారు. పైగా 75 కొరడాదెబ్బలు కూడా విదించారు. 15 ఏళ్ల కుమార్తెపై మూడేళ్లుగా అత్యాచారంచేసాడన్న అభియోగాలు రుజువుకావడమే ఇందుకు కారణం. ఇదే తరహా కేసుభారత్‌లోని ఉత్తరప్రదేశ్‌లోకూడా చోటుచేసుకుంది. చిత్రకూట్‌లో తన తండ్రి తనను పదేపదే అత్యాచారంచేసాడని, 38 ఏళ్ల తండ్రి తనపై ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ఆమె మావు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. మద్యం మత్తులో ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు ఆమె వివరించింది. పోలీసులు కేసునమోదుచేసి చర్యలుచేపట్టారు.

# ఉన్నత విద్యలో రాష్ట్రం ప్రపంచంలోనే గేమ్ ఛేంజరుగా నిలుస్తుంది - సిఎం జగన్


ముఖ్యమంత్రి సమక్షంలో ప్రఖ్యాత ఎడెక్స్‌తో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

**విజయవాడ, ఆగస్టు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోనే ఉన్నత విద్యలో ఏపీ గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఉన్నత విద్యలో ప్రపంచస్థాయి కోర్సులు, అత్యుత్తమ విశ్వవిద్యాలయాల సర్టిఫికేట్ కోర్సుల ను ఉచితంగా అందించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రఖ్యాత సంస్థ ఎడెక్స్‌తో ఎంవోయూ కుదుర్చుకుంది. విద్యారంగంలో విప్లవాత్మక మార్పుల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం తాడేపల్లిలోని సీఎం జగన్ కార్యాలయంలో ప్రఖ్యాత మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కంపెనీ(ఎంఓఓసీ) ఎడెక్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం పరస్పర ఒప్పందానికి నిర్ణయం తీసుకున్నాయి. ఈ ఎంవోయూపై ఎడెక్స్ సీఈవో పద్మశ్రీ అనంత్ అగర్వాల్ స్వయంగా సంతకం చేసారు. ఈ ఒప్పందంలో భాగంగా హార్వర్డ్, ఎంఐటీ, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్‌తో సహా పలు ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాల నుంచి సంయుక్త సర్టిఫికెట్లను విద్యార్థులకు అందిస్తారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థులకు ఈ ఒప్పందం కారణంగా మరింత మేలు జరుగుతుందన్నారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థికి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల కోర్సులను నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. కోర్సులు చేసిన విద్యార్థులకు అత్యున్నత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. శాస్త్ర, సాంకేతిక, సామాజిక, సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన వివిధ రకాల సబ్జెక్టులు, ఈ ఒప్పందం ద్వారా అందుబాటులోకి వస్తాయన్నారు. మన దేశంలో లభ్యంకాని ఎన్నో కోర్సులను కుడా నేర్చుకునే అవకాశం వస్తుందన్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి కోర్సులే కాదు, ఆర్ట్స్, కామర్స్‌లో పలు రకాల సబ్జెక్టులకు చెందిన కోర్సుల్లోను ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పలు అంశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం ప్రత్యేక కుంకుమార్చనలు

**ఇంద్రకీలాద్రి, ఆగష్టు 17, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 3.30 వరకు నిర్వహించడం జరుగుతున్నది. ప్రతి రోజు 3 వేల నుండి 3.5వేల మంది భక్తులు, శుక్ర, ఆది మరియు ప్రత్యేక పర్వదినాల్లో సుమారు. 4వేల నుండి 4.5వేల మంది అన్నప్రసాదమును స్వీకరిస్తున్నారు. అలాగే రాత్రిపూట నిద్ర చేయు భక్తుల కొరకు కూడా ప్రతి రోజు అన్నప్రసాద పంపిణీ చేయడం జరుగుతున్నది. అన్నదాన నిమిత్తం పలువురు భక్తులు విరాళాలు అందచేస్తున్నారు. ఇందులో భాగంగా విరాళం రశీదు ఇచ్చుటకు భక్తుల పేరు, ఫోన్ నెంబరు, ఆధార్ నెంబరు, అడ్రస్ తదితరములు నమోదు చేయడం జరుగుతున్నది. ఇన్‌కమ్‌టాక్స్ వారి నిబంధనల ప్రకారము అన్న ప్రసాదమునకు విరాళాలు సమర్పించే భక్తులు విధిగా వారి యొక్క ఆధార్ నెంబర్/ పాన్ కార్డు నెంబర్ / పాస్‌పోర్టు నెంబర్ / వోటర్ ఐడి నెంబర్ / రేషన్ కార్డు నెంబర్ నెంబర్/ డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్‌ను తప్పనిసరిగా తెలియచేయాల్సి ఉంటుంది. పెద్ద మొత్తంలో విరాళాలు సమర్పించవలసిన భక్తులు నగదుగా బదులుగా ఆర్‌టిజిఎస్ / డి.డి / చెక్కు రూపకముగా అందచేయవలసినదిగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ భక్తులను కోరారు ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో శ్రావణమాస ప్రత్యేక కుంకుమార్చనలు గురువారం నుండి ఆరంభమయ్యాయి. శ్రావణమాసంలో శ్రీ లక్ష్మీదేవి కృపాకటాక్షాలతో సౌభాగ్యవంతులు అవడానికి ఆగస్టు 17 నుండి సెప్టెంబరు 15 వరకు రాజగోపుర మండపంలో నిత్యము లక్ష కుంకుమార్చన నిర్వహించే ప్రదేశములో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక కుంకుమార్చన పాల్గొనడానికి టికెట్ రుసుము ఇరువురికి రూ.1000/-లు నిర్ణయించడమైనది. కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి డాలర్-1, కుంకుమ 150 గ్రాములు, శేషవస్త్రము-1, రవిక-1, పెద్ద లడ్డు-1, ఇరువురికి రూ.300/-లు దర్శనం కల్పించబడతాయని, టికెట్లు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా గాని లేదా ప్రత్యేక్షముగా ఆలయ కౌంటర్ నందు గాని పొందవచ్చునని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఆక్రమంలో ప్రత్యేక కుంకుమార్చన పూజల్లో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ పాల్గొన్నారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన విరాళమునకు విజయవాడ మారుతీనగర్‌కు చెందిన బొడ్డ వెంకట నాగ నరసింహ పుల్లారావు బొడ్డు నవీన్ కుమార్, సుచరిత, శ్రీయ, విశాల్ పేర్లతో అన్నదానం నిర్వహించే నిమిత్తం రూ.1,00,116/-ల విరాళమును ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.


ఆలయ చైర్మన్‌కు విరాళము అందిస్తున్న దాతలు

# సీనియర్ జర్నలిస్టు సిహెచ్‌విఎం కృష్ణారావు మృతి పట్ల సిఎం జగన్ ప్రగాఢ సంతాపం

**విజయవాడ, ఆగస్టు17, ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ జర్నలిస్టు సీహెచ్‌వీఎం కృష్ణారావు మృతిచెందారు. ఆయన మరణం పట్ల ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. ఆ మేరకు సీఎంవో కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేసారు. వివిధ ఆంగ్ల, తెలుగు దిన పత్రికల్లో పనిచేసిన పాత్రికేయునిగా పనిచేసిన సీహెచ్‌వీఎం కృష్ణారావు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సామాజికంశాలపై విశ్లేషకునిగా మంచి గుర్తింపు పొందారు. తెలుగు, ఇంగ్లీషు జర్నలిజంలో కృష్ణారావు మంచి ప్రావీణ్యం పొందారని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. కింది స్థాయి నుంచి జర్నలిస్టుగా ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి కృష్ణారావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు.

**మంత్రి వేణు సంతాపం**

సీనియర్ జర్నలిస్టు సీహెచ్‌వీఎం కృష్ణారావు మృతి పట్ల రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు) తీవ్ర విచారం వ్యక్తం చేసారు. కృష్ణారావు విలువల గల జర్నలిస్టు అన్నారు. నిష్పాక్షికంగా సామాజికంశాల విశ్లేషకులన్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకరు తమ్మినేని సీతారామ్, ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఏపీ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ఏపీ అధికార భాషాసంఘం అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు పి, విజయబాబు, ఏపీ ఐఅండ్ పీఆర్ కమీషనర్‌లు కృష్ణారావు మృతికిసంతాపం వ్యక్తం చేసారు.

# డ్వాక్రా మహిళలకు రూ.14 వేల కోట్లు రుణ మాఫీ ఎగ్గొట్టిన నయవంచకుడు చంద్రబాబు

## భారీ బహిరంగ సభలో డిప్యూటీ సిఎం కొట్టు

**తాడేపల్లిగూడెం, ఆగస్టు17, ప్రభాతవార్త** 2014 ఎన్నికలకు ముందు డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని హామీ ఇచ్చి 14 వేల కోట్లు రూపాయలు ఎగ్గొట్టిన నయ వంచకుడు చంద్రబాబు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ, ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 90 లక్షల మంది మహిళల ఉసురు ఊరికే పోదని పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో గురువారం నియోజకవర్గ స్థాయి వైయస్సార్ సున్నా వడ్డీ లబ్దిదారులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు సుమారు 12 వేల మందికి పైగా లబ్దిదారులైన మహిళలు హాజరయ్యారు. ఈ సభలో వేలాది మంది మహిళలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం కొట్టు ప్రసంగించారు. 2014 లో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని మహిళలను నమ్మించి చంద్రబాబు అధికారంలోకి వచ్చాడని విమర్శించారు. అప్పటికి 90 లక్షల మంది మహిళలకు 14 వేల కోట్ల రూపాయల మేర డ్వాక్రా రుణాలు ఉన్నాయని మంత్రి కొట్టు తెలియజేసారు. మహిళల ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ తర్వాత డ్వాక్రా రుణమాఫీ చేయకుండా మహిళలను ఉద్దేశించి దారుణంగా వంచించిన నయ వంచకుడని మంత్రి కొట్టు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రుణమాఫీ చేయకపోగా అసలుకు వడ్డీకి అపరాధ వడ్డీ కలిపి డ్వాక్రా మహిళలను చంద్రబాబు నిలువునా ముంచాడని విరుచుకుపడ్డారు. అపరాధ వడ్డీతో అప్పటికి ఉన్న రుణ భారం పెరిగిపోవడంతో కొత్త రుణాలు ఇప్పించి దాని నుంచి పాత రుణం మినహాయించి డ్వాక్రా మహిళలను మరింత అప్పుల పాలు చేసాడన్నారు. డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని మాట ఇచ్చి తప్పిన చంద్రబాబుకు 90 లక్షల మంది మహిళల ఉసురు తలిగిందన్నారు. మహిళల ఉసురు పోసుకున్న తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు జీవితంలో తిరిగి అధికారంలోకి రాలేరని మంత్రి కొట్టు తెలియజేసారు. 2019 లో అధికారంలోకి వచ్చిన వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ చేసారని, హామీ ఇవ్వకపోయినా సున్నా వడ్డీ కూడా అమలు చేస్తున్నారని తెలియజేసారు. 2019 ఏప్రిల్ 11 నాటికి ఉన్న డ్వాక్రా రుణాలను మాఫీ చేసి నాలుగు విడతల్లో డ్వాక్రా మహిళల ఖాతాల్లో నేరుగా జమ చేస్తానని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మూడు విడతల దిగ్విజయంగా అమలు చేసారన్నారు. 25 వేలకోట్ల రుణ మాఫీ నాలుగు విడతల్లో జమ చేయడంతో పాటు మరో 7 వేల కోట్లు సున్నా వడ్డీ ఇచ్చి మొత్తం 32 వేల కోట్ల రూపాయలు ఆర్థిక లబ్దిని డ్వాక్రా మహిళలకు చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. రుణ మాఫీ చేస్తానని డ్వాక్రా మహిళలకు 14 వేల కోట్లు ఎగ్గొట్టిన చంద్రబాబు ఎక్కడ, ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ, సున్నా వడ్డీ రూపంలో డ్వాక్రా మహిళలకు 32 వేల కోట్లు రూపాయలు ఇస్తున్న వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఎక్కడ అని మహిళలు ఆలోచించాలని మంత్రి కొట్టు కోరారు. ఈ విషయంలో చంద్రబాబుకు, జగన్‌కు నక్కకు నాగ లోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. ఇంతే కాకుండా 32 లక్షల మందికి జగనన్న ఇంటి స్థలాలు ఇచ్చి సొంత ఇంటి కల నెరవేరుస్తున్నారన్నారు. దీనికోసం 72 వేల ఎకరాలు భూమి కొనుగోలు చేసి లేఅవుట్లు వేసి అన్ని మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీలను తీర్చిదిద్దుతున్నారన్నారు. తాడేపల్లిగూడెంలో 5376 టిడ్కో గృహాలను ఇస్తున్నామన్నారు. మిగిలిన పనులు పూర్తి చేయడానికి రూ.42 కోట్లు మంజూరయ్యాయని, అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి నాటికి లబ్దిదారులక టిడ్కో గృహాలను అందజేయనున్నట్లు మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రకటించారు. రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం జరుగుతుంటే ప్రతిపక్ష తెలుగుదేశం, చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. ఎలాగైనా ఈ సంక్షేమ ప్రభుత్వాన్ని దింపేయాలని, ప్రజలకు మేలు జరగకూడదని రకరకాల కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. దుష్ట శక్తులన్నీ ఏకమ సంక్షేమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నాయన్నారు. మన రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పాలనను చూసి దేశం మొత్తం గర్వపడుతుందన్నారు. అన్ని రాష్ట్రాలు మన వైపే చూస్తున్నాయన్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి తమ రాష్ట్రంలో అమలు చేయడానికి అధ్యయనం కోసం ఉన్నతాధికారుల బృందాలను పంపిస్తున్నారు అంటే మన ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదర్శ పాలనకు నిదర్శనమన్నారు. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి కౌంటర్ గ్యారంటీ ఇచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆ తర్వాత ఆ ప్రభుత్వాన్ని గాని, చంద్రబాబు ను గాని ఎందుకు నిలదీయలేదని మంత్రి కొట్టు ప్రశ్నించారు. డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ ఎందుకు చేయలేదని ఏనాడైనా చంద్రబాబును పవన్ కళ్యాణ్ ప్రశ్నించాడా అని నిలదీసారు.

# సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు మహబూబ్ నగర్‌లో ఎగ్మోర్‌ఎక్స్‌ప్రెస్‌కు షాద్ నగర్‌లతో హాల్టింగ్‌లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 17 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే, కర్ణాటక సంపర్క్ క్రాంతి, చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రయాణికుల సౌకర్యార్థం ఈనెల 20 నుంచి మహబూబ్ నగర్, షాద్‌నగర్ రైల్వే స్టేషన్లలో ప్రయోగాత్మకంగా హాల్టింగ్/స్టాపింగ్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ పరిధిలో.. యశ్వంతపూర్ నుంచి హజరత్‌నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12649 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు మహబూబ్‌నగర్ కేంద్రానికి ప్రతి రోజు ఉదయం 06-14/15 గంటలకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో హజరత్ నిజముద్దీన్ నుంచి యవశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12650 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు మహబూబ్ నగర్‌కు ప్రతిరోజు మధ్యాహ్నం 12-29/30 గంటలకు బయల్దేరుతుంది. కాచిగూడ నుంచి చెంగల్పట్టు వెళ్లే నెంబర్ 17652 ఎగ్మోర్‌ఎక్స్‌ప్రెస్ రైలు షాద్ నగర్‌కు ప్రతిరోజు సాయంత్రం 05-44/45 బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో చెంగల్పట్టు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17651 ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైలు సాద్‌నగర్‌లో ప్రతిరోజు ఉదయం 05-59/06-00గంటలకు బయల్దేరుతుందని రైల్వే అధికార వర్గాల సమాచారం.

# విశాఖలో పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమం పలువురి నుంచి వినతులు స్వీకరణ

**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త** విశాఖపట్నంలోని ఒక ప్రముఖ హోటల్ నందు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జనవాణి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని మండిపడ్డారు. వారికి ఉన్న సెంట్లులో వున్న భూములు రాజకీయ నాయకులు, తోడుగా ఉండవలసిన అధికారులు రాజకీయ నాయకుల కొమ్ముకాస్తున్నారని వివరించారు. ఆయన జనవాణిలో పలువురి నుంచి ఆయన వినతులు స్వీకరించారు. కరోనా సమయంలో ప్రభుత్వం ప్రైవేటు భూములను ప్రభుత్వ భూములని కబ్జాలకు పాల్పడినట్లు ఎక్కువగా వినతలు అందినట్టు వెల్లడించారు. ఒక ఫిర్యాదులో వచ్చిన ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరు గారుస్తున్నారని ఆ చట్టాలను అడ్డగోలుగా ప్రత ర్యర్థి పార్టీలను బెదరించడానికి ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. విశాఖను రాజధాని చేస్తాను అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉవ్విలురుతున్నారని ముందు ఎల్జీ పాలిమర్స్ బాధితులకు న్యాయం చేయలేనివాడు విశాఖకు రాజధాని తీసుకువచ్చి ఏం చేస్తాడని నిలదీశారు. భీమిలి నియోజకవర్గం లక్ష్మీపురం, మండలం నారాయణరాజు పేటలోని 5 గ్రామ పంచాయితీలో 600 కుటుంబాలకు చెందిన కొన్ని ఎకరాల ఇనాం భూములపై ఇప్పటి రైతులకు హక్కు కల్పించలేదని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టు రావడం తమకు శాపంగా మారిందని పేద ప్రజల వద్ద నుంచి లాక్కోవడానికి చూస్తున్నారని, తమ వ్యవసాయ భూముల్లో పనులు చేయనివ్వడం లేదని ఫిర్యాదు చేశారు. గొలుగొండ పంచాయితీ రాజుపేటలో సర్వే నెంబర్ 16 నుంచి 48 వరకు సుమారు 70ఏళ్ల నుంచి సాగు చేస్తున్న 800 కుటుంబాల రైతులకు ఇప్పటికి భూమిపై హక్కు కల్పించడం లేదని రైతులు వినతి పత్రం అందజేశారు. టీడీపీ ప్రభుత్వంలో సర్వే చేసి ఇనాం అనంతరం ఈ ప్రభుత్వ ఎమ్మెల్యే ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇనాం భూములుగా సృష్టిస్తున్నారని తమ భూములకుపట్టాలు వచ్చేలా చూడాలని కోరారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలోని ఉషోదయ జంక్షన్‌లో వున్న దివ్యాంగుల జీవీఎంసీ స్థలం లీజుకు తీసుకుని హాస్టల్ నడపుతున్నామని లీజ్ గడువు ముగిసిన 2021లో అక్కడ వైసీపీ నాయకులు అండతో ఆస్థలంపై కన్ను వేసి సదరు హాస్టల్ ను కూల్చేశారని నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. అనకాపల్లి నియోజవర్గం తగరంపూడికి చెందిన నడిగట్ల శ్రీనివాసరావు తన కుమార్తె (మైనర్) బాలిక అదృశ్యం అయిందని ప్రెసిడెంట్ కొడుకుపై అనుమానం ఉందని కాల్‌డేటా తీసి పోలీసులు కేసు నమోదు చేసిన న్యాయం జరగలేదని వాపోయారు. పాడేరు నియోజకవర్గం చింతపల్లి పంచాయితీ గొండు పాలెంలో ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన 4పంచాయితీలకు చెందిన 32గ్రామాల్లో జీవనం పొందుతున్న గిరిజన కుటుంబాలకు చెందిన 3వేల ఎకరాల భూమి ముంపుకి గురి అవుతున్నాయని బాధితులు తెలిపారు. గ్రామసభలు నిర్వహించకుండా అనుమతులు ఇవ్వడానికి లేదని కానీ వారికి పవన్‌కళ్యాణ్ స్వయంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఎల్‌జీ పాలిమర్స్ ప్రమాదం జరిగిన నాడు ముఖ్యమంత్రి వచ్చి చనిపోయిన వారికి కోటి రూపాయలు నష్ట పరిహారం ఇచ్చారని అయిన అక్కడ బాధితులకు ఇంకా అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయని అన్ని వైద్య పరీక్షలు చేస్తామని ఎటువంటి వైద్య పరీక్షలు చేయించలేదని వాపోయారు. ఇప్పటికి 190మందికి ఎటువంటి సహాయం హామీలు నెరవేర్చలేదని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల మీద ఆయన సానుకూలంగా స్పందించారు.

# చిత్రకారుడి భావోద్వేగానికి ప్రతిరూపం ఛాయాచిత్రం

- రాజ్యసభ సభ్యుడు జె.సంతోష్‌కుమార్
- తెలంగాణ ఫొటోజర్నలిస్టుల సంక్షేమనిధి ఏర్పాటుకు రూ. 2 లక్షలు అందజేత
- వైభవంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం


ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకిస్తున్న ఎంపి సంతోష్‌కుమార్, అల్లం నారాయణ, మామిడి హరికృష్ణ, భాస్కర్, యాదగిరి, గౌరీశంకర్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 17, ప్రభాతవార్త :** ఫొటోగ్రఫీ అనేది ఒక గొప్ప కళని, ఎంతో మానసికధారుడ్యం, శక్తి, సమయోచిత అవగాహన చైతన్యం ఉంటేనే సరైన సమయంలో అత్యంతస్వారూప్యమైన ఫోటోను తీయగలరని, చిత్రకారుడి భావోద్వేగానికి ప్రతిరూపమే ఛాయాచిత్రమని అభివర్ణించిన రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్‌కుమార్ చిత్రకారుడు అంత భావోద్వేగానికి లోనుకాకపోతే అద్భుత ఛాయాచిత్రం రాదనంటూ స్వతహాగా తానూ ఛాయాచిత్ర కారుడు, అభిమానినని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ ఫోటోజర్నలిస్టుల కోసం సంక్షేమనిధిని ఏర్పాటు చేసేందుకుగాను తన వంతుగా 2లక్షల రూపాయలను అందజేస్తు న్నానని ప్రకటిస్తూ, మరికొంత మంది దాతలను కూడా ఆహ్వానిద్దామని, ఫొటో జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులొచ్చినా వారిని ఈ నిధి ద్వారా ఆదుకొనేందుకు మీడియా చైర్మన్ బాధ్యతలు తీసుకోవాలని సంతోష్ కుమార్ కోరారు. ఈ ఛాయాచిత్ర ప్రదర్శన చాలా అద్భుతంగా ఉందని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ టిపిజెఎ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్ర భారతిలోని ఫోయర్‌లో నేటి నుండి 4రోజుల తెలంగాణ ఫోటో జర్నలిస్టుల ఛాయాచిత్ర ప్రదర్శన నేత్రపర్వంగా ప్రారంభమైంది. రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యుడు జె.సంతోష్‌కుమార్, విశిష్ట అతిథులు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, క్రాంతికిరణ్, సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.భాస్కర్, జి.చిన్నయాదగిరిగౌడ్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించి ప్రదర్శనలోని ప్రతీఫోటోను పరిశీలించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అంటే నూరు పదాల, వార్తలపెట్టు, ఫోటోగ్రఫీ అందించినంత సమాచారం ఇంకేదీ అందించలేదని, గత 10ఏళ్లుగా టిడబ్ల్యుజె అనుబంధ సంస్థ తెలంగాణ ఫోటోజర్నలిస్టుల అసోసియేషన్ సంయుక్తంగా ఛాయాచిత్ర ప్రదర్శన, పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. బెస్ట్‌న్యూస్ పిక్చర్స్, తెలంగాణ అభివృద్ధి, చరిత్ర, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పండుగలు, గ్రామీణ సౌందర్యాన్ని ప్రతిబింబించే 355 ఛాయాచిత్రాలు ఈ ప్రదర్శనలో ఉంచడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శనలో న్యాయనిర్ణేతలు ఎంపికచేసిన ఉత్తమ ప్రథమ, ద్వితీయ, తృతీయ చిత్రకారులకు 10, 5, 3వేలతోపాటు 30మందికి ప్రోత్సాహ బహుమతి అందచేస్తామన్నారు


రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కూలీలు

# మహేంద్ర వ్యాన్ - లారీ ఢీ, ఒకరు మృతి

**నల్లచెరువు, ఆగస్టు 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జోగన్నపేట ఫ్లైఓవర్ వద్ద గురువారం వేకువజామున లగేజీ మహేంద్ర వ్యాన్ 18 మంది కూలీలలో కడప నుండి నల్లచెరువుకు వేప గింజల లోడు తీసుకొని వస్తుండగా మండల పరిధిలోని జోగన్నపేట ఫ్లైఓవర్ వద్ద ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో వ్యాన్ నుజ్జు నుజ్జు కావడంతో ఈ ఘటనలో బీహార్ రాష్ట్రానికి చెందిన హరిల్ యాదవ్ (24) బలమైన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.

బీహార్ వాసులు 10 మంది, నల్లచెరువు వాసులు 8 మంది, ఇందులో 17 మంది గాయాలతో బయటపడ్డారు. ఘటన విషయం తెలుసుకున్న ఎస్సై వరలక్ష్మీ తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఎస్సై తెలిపిన వివరాల మేరకు బీహార్ రాష్ట్రానికి చెందిన వారు రాజేష్ యాదవ్, నాగేంద్రసా, దుర్గ షా, హనుమంత్ కుమార్, మాన్‌మోద్ పటేల్, సోనీ లాల్ పాస్తాన్, బికాస్ యాదవ్, అరుణ్‌కుమార్, నల్లచెరువు మండలానికి చెందిన కూలీలు నరసింహులు, మస్తాన్, వెంకటేష్, రమణ, ఇస్మాయిల్, కుంట్లవాండ్లపల్లి కి చెందిన హరిలకు స్వల్ప గాయాలతో బయటపడ్డారని, ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకోవడం జరిగింది పొట్ట కూటి కోసం వచ్చిన బీహార్ వాసులు, నల్లచెరువు మండలానికి చెందిన కూలీలకు ఈ ఘటన జరగడంతో కుటుంబ సభ్యులు క్షతగాత్రులను పరామర్శించి ఊపిరి పీల్చుకున్నారు. బలమైన గాయాలు అయిన వారిని మెరుగైన చికిత్స కోసం అనంతపురంకు తరలించారు.

# కోటి ఎకరాల మాగాణిగా తెలంగాణ

> వానాకాలం 1.01 కోట్ల ఎకరాల్లో సాగు
> అత్యధికంగా 44.19 లక్షల ఎకరాల్లో పత్తి
> 41.74 లక్షల ఎకరాల్లో వరి నాట్లు

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** తెలంగాణ మరోసారి కోటి ఎకరాల మాగాణిగా మారింది. రాష్ట్రంలో ప్రస్తుత వానాకాలం సాగు విషయంలో మరోసారి పంటల సాగు కోటి ఎకరాలు దాటింది. ప్రస్తుత వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ విస్తీర్ణం 1,24,28,723 ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ 1,01,72,383 ఎకరాల్లో వివిధ పంటలు సాగయినట్లు వ్యవసాయ శాఖ రాష్ట్ర సర్కార్‌కు తాజాగా నివే దికను సమర్పిం చింది. గత ఏడాది దే సమ యానికి 94,93,027 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయగా, ఈ ఏడాది అంతకంటే ఎక్కువగా 7 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేసినట్లు వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా సాగైన అన్ని పంటల్లో కెల్లా పత్తి అత్యంత ఎక్కువగా 88.10 శాతం చొప్పున 44,57,396 ఎకరాల్లో సాగైంది. ఇక రెండో అతి పెద్ద పంట వరి విషయానికి వస్తే సాధారణ విస్తీర్ణం 49,86,634 ఎకరాలకు గాను, 83.70 శాతం మేర 41,73,997 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. మొక్కజొన్న సాగు 71.04 శాతం చొప్పున 5,06,853 ఎకరాల్లో సాగు చేయడం జరిగింది. మొత్తంగా వరి, కంది, పెసర, జొన్న, మొక్కజొన్న తదితర ఆహార ధాన్యాలన్నీ కలిపి సాధారణ విస్తీర్ణం 67,29,477 ఎకరాలు కాగా, 52,29,856 ఎకరాల్లో సాగయ్యాయి. వేరుశెనగ, సన్‌ఫ్లవర్, ఆముదం, సోయాబీన్ తదితర ఆయిల్ పంటలు 87.15 శాతం మేర 4,52,759 ఎకరాల్లో వేశారు. కాగా జిల్లాల వారీగా పంటల సాగైన తీరును పరిశీలిస్తే రాష్ట్రంలో రెండు జిల్లాలు మినహా మిగిలినవన్నీ 50 శాతం నుండి 121 శాతం వరకూ సాగయ్యాయి. అత్యధికంగా మెదక్ జిల్లా 121.29 శాతం మేర వివిధ పంటలు వేశారు.

అలాగే ఆదిలాబాద్‌లో 104.17 శాతం, ఆసిఫాబాద్‌లో 104.53 శాతం, నిజామాబాద్‌లో 103.68 శాతం చొప్పున పంటలు సాగయ్యాయి. రాష్ట్రంలోనే అత్యంత తక్కువగా వనపర్తి జిల్లాలో 25.96 శాతం, ములుగు జిల్లాలో 36.86 శాతం మేర వానాకాలం పంటలు సాగయ్యాయి.

# మానవ శరీరంలో పదిరోజులు పనిచేసిన పంది కిడ్నీ!

## న్యూయార్క్ వైద్యుల అద్భుత పరిశోధనలు

**న్యూయార్క్, ఆగస్టు 17:** కిడ్నీ మార్పిడి చరిత్రలో పెద్ద ముంద డుగు పడింది. శాస్త్రవేత్తల పరిశోధ నలు, వైద్యనిపుణుల అకుంఠిత ప్రయోగాలు విజయ వంతం అయ్యాయి. అమెరికా న్యూయార్క్ లోని ఎన్‌వైయు లాంగ్‌వన్ హెల్త్ సంస్థ వైద్యులు ఒక బ్రెయిన్‌డెడ్ రోగికి పంది కడ్నీ అమర్చగా అది ఏకంగా నెలరోజులపాటు చక్కగా పనిచేసింది. మనిషికి పందికిడ్నీ ఇన్ని రోజులపాటు పనిచేయడం ఇదే తొలిసారి. గతంలో న్యూయార్క్ వర్సిటీ, అలబామా వర్సిటీచేసిన కిడ్నీ మార్పిడులు రెండుమూడురోజులపాటు మాత్రమే పనిచేసాయి అన్ని కుదిరితే త్వరలో సాధారణ రోగులకు కూడా పంది కిడ్నీ అమరుస్తామని వైద్యబృందంచెపుతోంది. అయితే మనిషి వ్యాధి నిరోధకతకు పందిక ఇడ్నీ ఎలా పనిచేస్తుందోకూడాచూస్తామని చెపుతోంది.



# బహుజనుల కోసం సర్వాయి పాపన్నగౌడ్ సమరం

## అధికారికంగా ఆ మహనీయుడి జయంతి నిర్వహణ అభినందనీయం

## పాపన్న విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**తాండూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త :** బహుజనుల హక్కుల సాధన కోసం కొట్లాడిన మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహనీయుడి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని కొని యాడారు. తాండూరు పట్టణంలోని పోట్లీమహారాజ్ దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, గీత కార్మికుల కార్పోరేషన్ చైర్మన్ పల్లే రవికుమార్, స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రాజుగౌడ్‌తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. అన్ని కులాలను ఏకం చేస్తూ బహుజనుల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. పెత్తందారి వ్యవస్థను రూపుమాపుతూ.. పీడిత ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. మహనీయుని జయంతిని అధికారికంగా ప్రకటించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అన్ని కుల సంఘాలను ఆర్థికంగా ప్రోత్సహిస్తు ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో గౌడ కులస్తులకు గుర్తింపునిచ్చింది సీఎం కేసీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్, ఆసరా పథకం, కళ్యాణలక్ష్మి, షాదీముభారఖ్, రైతు బంధు, రైతు భీమా తదితర పథకాలను ప్రవేశ పెట్టి ఎంతోమందికి తోడుగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెం.1 స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేని కొంతమంది తెలంగాణ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అలాంటి వారికి తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కేసీఆర్ లాంటి మహానాయకుడిని వచ్చే ఎన్నికల్లో మరోమారు తెలంగాణ ప్రజలు గెలిపించి ఆదరించాలని అన్నారు.. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. పీడిత ప్రజలకు అండగా నిలిచి పోరాడిన మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని తాండూరు పట్టణంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మహనియుని స్పూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. అదేవిదంగా తాండూరులో ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌ను ఏర్పాటు చేయాలని, కోట్‌పల్లి ప్రాజెక్టును టూరిజం స్పాట్‌గా మార్చేందుకు చొరవ చూపాలని, తాండూరులో క్రీడా ప్రాంగణం కోసం స్టేడియం ఏర్పాటుకు నిధులు మంజూరుచేయాలని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మంత్రిని కోరారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ త్వరలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి కార్యచరణకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌డబ్ల్యూఐడీసీ మజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్, చక్రవర్తిగౌడ్, ప్రశాంత్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్, గౌడసంఘం నాయకులు నరేందర్‌గౌడ్, హరిగౌడ్, రాజన్‌గౌడ్, సంతోష్‌గౌడ్ వివిధ పార్టీల గౌడ సంఘం నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో సుస్థిర వైద్యం

## తెలంగాణలో వైద్యసేవల విస్తరణ

## 56 ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీలు..

## 8,515 మెడికల్ సీట్లు

## రాష్ట్రంలో 22,455 వైద్యపోస్టుల భర్తీ



**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పటిష్టమైన చర్యలతో తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య తెలంగాణగా అవతరించింది. ప్రజల ఆరోగ్య సంరక్షణ, వైద్య ఆరోగ్య రంగాభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం వైద్యవిద్యా రంగంలో విప్లవాత్మకమైన కార్యక్రమాలు, పథకాలను చేప ట్టింది. తెలంగాణ రాష్ట్రం వైద్య, ఆరోగ్య రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతి దేశంలోని ఇతర రాష్ట్రాలకు స్పూర్తిదా యకంగా నిలి చింది. తెలంగాణ ప్రభుత్వం శిశు వులు, మహిళలు, గర్భిణులు బాలిం తలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్ర స్తులు మొదలైన వారి అవసరా లను తీర్చేందుకు సమర్థవంతమైన కార్యా చరణను కొనసాగిస్తున్నది. పట్టణ పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడానికి ఉదేశించిన బస్తీదవఖానాలు జీహెచ్‌ఎంసీ ప్రాంతంలో 350 తమ సేవలను కొనసాగిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 434 బస్తీ దవఖానాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ దయాగ్నస్టిక్స్ పేరుతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 134 రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో 20 తెలంగాణ దయాగ్నస్టిక్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. ఆయుష్మాన్‌భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన- ఆరోగ్యశ్రీ పథకాలను మే 18, 2021 న విలీనం చేశారు. ఈ పథకాల విలీనంతో ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి గరిష్ట కవరేజ్ పరిమితి రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టులు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ నగదు రహిత చికిత్స అందిస్తున్నారు. ఔట్ పేషంట్ చికిత్సలు వెల్‌నెస్ సెంటర్ల ద్వారా అందిస్తున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచిత డయాలసిస్ సేవలు అందిస్తున్నారు. దేశంలో తొలిసారిగా సింగిల్ యూజ్ డయలైజ్, టూయబ్‌లను వినియోగిస్తున్నారు. రాష్ట్రంలో 108 అంబులెన్స్‌లు అత్యవసర పరిస్థితుల్లో రోజు ప్రమాదాల బారిన పడిన అనేక మందిని ఆసుపత్రులకు చేరవేస్తూ ప్రాణాలను కాపాడుతున్నాయి. ప్రస్తుతం 108 అంబులెన్స్ వాహనాలు 455 ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్లల్లో 29 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కొత్తగా మంజూరు చేసింది. రాష్ట్రం ఏర్పడినపుడు ఉస్మానియా, గాంధీ, కాకతీయ, నిజామాబాద్, ఆదిలాబాద్ రిమ్స్ మాత్రమే ఉండేవి. ప్రస్తుతం రాష్ట్రంలో 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 3915 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. 28 ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 4600 మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తగా 8515 మెడికల్ సీట్లు రాష్ట్రంలో అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 1240 పీజీ సీట్లు.. ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 1476 సీట్లు ఉన్నాయి. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిని అభివృద్ధి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లె దవఖానాలను ప్రారంభించారు. రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. మొదటి విడత 2018 ఆగస్టు 15న ప్రారంభించారు. 1.54 లక్షల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. రెండో విడత జనవరి 18, 2023న ప్రారంభించారు. 1.61 కోట్ల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు 22,455 వైద్య పోస్టులను భర్తీ చేసింది.

## 26న ఎంసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు.. నేడు సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎంసెట్-2023 స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు ఈ నెల 26న చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా.. నేడు (శుక్రవారం) సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన వారు ఈ నెల 26 నుంచి 28 వరకు ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని .. ఈ నెల 27 నుంచి 29 వరకు సీటు పొందిన కాలేజీల్లో చేరాలని స్పష్టం చేశారు. స్పెషల్ ఫేజ్‌లో మొత్తం 45 కోర్సుల్లో 19,049 సీట్లు అందుబాటులో ఉన్నట్టు ప్రకటించారు.

## దోస్త్ స్పెషల్ ఫేజ్‌లో 39,969 సీట్ల కేటాయింపు

### 21 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

### ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వ హించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023 స్పెషల్ ఫేజ్‌లో 39,969 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 21 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. దోస్త్ స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపును గురు వారం తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల చేశారు. మూడో విడతలో 41,851 మంది ఆప్షన్లు ఇవ్వగా.. వారిలో 39,969 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 1882 మందికి సీట్ల కేటాయింపు చేయ లేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 34,056 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 5913 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు వారు తెలి పారు. సీట్ల కేటాయింపులో సీటు పొందిన వారు ఫీజు చెల్లించి ఈ నెల 21 లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది. సీటు పొందిన వారు ఈ నెల 22 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. కాలేజీల్లో చేరకపోతే సీటు రద్దు అవుతుందని స్పష్టం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మర్రి వెంకట్‌రెడ్డి

## మా భూమిని కబ్జా చేస్తోన్న మంత్రి అనుచరులు

### ప్రాణ హాని ఉంది.. రక్షణ కల్పించండి : బాధితుల మొర

**హైదరాబాద్(సైఫాబాద్), ఆగస్టు 17, ప్రభాతవార్త:** తాము ఖరీదు చేసిన కోట్లా ది రూపాయల విలువగలిన నాలుగున్నర ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి బావమరిది ప్రయత్నిస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. వారి నుంచి తమకు ప్రాణ హాని ఉందని, ప్రభుత్వం తమకు రక్షణ కల్పిం చి, తమ భూమిని కాపాడాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితులు మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలవాసులు, మామ, అల్లుడు మర్రి వెంకట్‌రెడ్డి, దయాసాగర్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లిలో మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎదురుగా ఉన్న నాలుగున్నర ఎకరాల భూమిని సుంకరి కుటుంబం నుంచి మూడు నెలల క్రితం ఖరీదు చేశామన్నారు. ధరణి రికార్డ్సులో తమ పేర్లు కూడా ఉన్నాయని, కాగా ఇటీవల తాము ఆ భూమిని చదును చేసేందుకు వెళుతుండగా మంత్రి మల్లారెడ్డి బావమరిది శ్రీనివాస్‌రెడ్డి, అతడి స్నేహితుడు సురేశ్‌రెడ్డి మరో 25 మంది గూం డాలు అడ్డుకున్నారని, భూమిలో అడుగుపెడితే గన్‌తో కాల్చి చంపుతామని హెచ్చ రించారని ఆరోపించారు. వీరితోపాటు పోలీసులు అక్కడేఉండి కూడా వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో తాము పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో వారిపైన ఫిర్యాదు చేశారని, పోలీసులు కేసు నమోదు చేయకుండా చేతులు ఎత్తి వేశారని వారన్నారు. కాని వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేవన్నారు. మంత్రి మల్లారెడ్డి భార్య తమ స్థలం పక్కనే రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేశారని, తమ భూమిని వారి భూమిలో కలుపుకునేందుకే మంత్రి అనుచరులు కబ్జాకు, బెదరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసు కుని న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# భూముల బ్రోకర్‌గా మారిన బిఆర్ఎస్ సర్కార్

## హైదరాబాద్ చుట్టుపక్కల 5,800 ఎకరాల పేదల భూమి కబ్జా

## మాస్టర్ ప్లాన్ పేరిట రైతుల భూములు బలవంతంగా లాక్కుంటున్నారు

## బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాత వార్త:** నిర్మల్ పట్టణం కేంద్రంలో నిర్మల్ ము న్సిపాలిటీ నూతన మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని, జీవో 220 ను రద్దు చేయా లని డిమాండ్ చేస్తూ బీజేపీ నేత, మాజీ, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చేస్తున్న ఆమరణ దీక్ష కార్యక్రమానికి మద్దతు తెలిపేందుకు హాజరైన బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేసీఆర్ రోజుకో కొత్త అవతారం ఎత్తుతున్నాడు భూములు అమ్ముకొనొ బ్రోకర్‌గా మారారని ప్రజలు అనుకుంటున్నారని జోన్ కన్వర్ట్ చేయ్యడం అసైన్డ్ భూములు లాక్కోవడం పరిశ్రమల పేరుతో భూములు సేకరించడానికి కంకణం కట్టుకున్నాడని, కేసీఆర్ భూములను పేదవారి అదీనంలో లేకుండా చేస్తున్నాడన్నారు.

### ధరణితో తిరోగమనం..

భూప్రక్షాలన, ధరణి తీసుకువచ్చి వేల ఎకరాల గుర్తింపు లేని భూములను కేసీఆర్ బినామీ పేర్లకు మార్చుకున్నారు. లక్షల కోట్ల భూ కుంభకోణానికి తెరలేపారని తెలిపారు. భూ సమస్యలపై లక్షల్లో అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. నిర్మల్ పురాతన పట్టణం ఎన్నో ఏళ్ల కందనే సోఫీ నగర్ ప్రాతంతాన్ని ఇండస్ట్రీయ్ జోన్‌గా ప్రకటించారు. ఇప్పుడు అక్కడ పరిశ్రమలు మూతపడడంతో ఆ భూములు అమ్ముకోలేరు. అని వారిని భయపెట్టి మంత్రి అనుచరులు అతి తక్కువ ధరకు కొనుగోలు చేశారు. భూములు వారి చేతుల్లోకి వచ్చిన తర్వాత ఆ ప్రాంతాన్ని నివాస, వాణిజ్య ప్రాంతాలుగా మార్చారు. హరిత ప్రాంతాలుగా ఉన్న మంజులపూర్, తల్వేద గ్రామాలను వాణిజ్య ప్రాంతాలుగా మార్చి మట్టిని నమ్ముకొని బతుకుతున్న రైతుల కళ్ళలో మట్టి కొట్టారన్నారు. రైతుల కళ్లలో మట్టి కొట్టే అధికారం ఎవరు ఇచ్చారని మహేశ్వర్ రెడ్డి నిరాహార దీక్ష చేస్తున్నారు, మేము అభివృద్ధికి వ్యతిరేకం కదాఉ, రింగ్ ర ఒడ్డు ఎటు వస్తుందో తెలుసుకొని రైతుల దగ్గర ముందే తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను మోసం చేసి బిఆర్ఎస్ నాయకులు బాగుపడుతున్నారు. హరిత పరిరక్షణ ప్రాంతలో ఉన్న భూములను మార్చి కోట్లు సంపాదిస్తున్నారు. మాస్టర్ ప్లాన్ పేరిట రైతుల భూములు లాక్కుంటున్నారు. ప్రభుత్వం నాయకులు ఉన్నది ప్రజలకు న్యాయం చేయ్యడానికి కానీ వారిని మోసం చేయడానికి కాదని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్నా మహేశ్వర్ రెడ్డిని బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు ఇబ్బంది పెడుతున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకువచ్చేది ప్రతిపక్షాలు ప్రజలకు విశ్వాసం కలిగించేది మేము. కానీ కేసిఆర్ మాత్రం చక్రవర్తిలాగా, నిజాం రాజులాగా వ్యవహరిస్తూ నేను యజమానిని ప్రజలు నా జీతగాళ్లు అన్నట్టు ప్రవర్తిస్తున్నారు. హైదరాబాద్ చుట్టూ 5800 ఎకరాలు పేదలకు ఇచ్చిన భూములు కేసిఆర్ లాక్కొన్నాడు. ఈ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా మిరిందని రోజు మీడియాలో వార్తలు వస్తున్నాయి. బడంగిపేటలో ఎన్నో ఏళ్ల క్రితం ఇచ్చిన భూములలో త్వరలో పెరగడంతో 24 ఎకరాల భూమి లాక్కున్నారు, ఒక్కో ఎకరం ఈ రోజు 20 కోట్ల విలువ చేస్తుందని అన్నారు. కేసిఆర్ మాటలు తియ్యగా ఉంటాయని చేతలు మాత్రం ఇబ్బంది పెడుతున్నాయన్నారు. నిర్మల్‌లో పెద్ద పరిశ్రమలు వచ్చే అవకాశం లేదు. వచ్చినా కూడా పరిశ్రమలు పెట్టుకునే వారు భూములు వారే కొనుక్కుంటారు మీరెందుకు మధ్యలో రైతుల మీద జలగల్లాగా బ్రతకవద్దన్నారు. 2023 డిసెంబర్ వరకే మీకు అధికారం అప్పగించారు. నీకేం 40 ఏళ్లకు రాసి ఇవ్వలేదు, నువ్వేం నిజాం రాజువు కాదు. కేసిఆర్ పోలీసులతో ఉన్నాళ్ళ ఈ రాజ్యం నడుపుతావు. ముఖ్యమంత్రి జిల్లాకు వస్తే రెండు రోజుల ముందు కేటీఆర్ 2వస్తే 24 గంటల ముదు, మంత్రులు వస్తే పొద్దున్నే ప్రతిపక్షాల నేతలను అరెస్ట్ చేయ్యడం నిత్యం కార్యం అయింది, ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారు. నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారు. పౌరుల స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని ఖీనీ చేస్తున్న ఈ ప్రభుత్వంను గద్దె దించేందుకు ప్రజలందరు ఐక్యం కావాలన్నారు. నిర్మల్ సంఘటన తెలంగాణ వ్యాప్తంగడా ప్రచారం చేస్తాం నిన్ను రైతులకి మొత్తం తెలంగాణ అండగా ఉంటుదని నిర్మల్ గడ్డ మీద నుండి ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను అన్నారు.



## స్కూల్‌లో కొత్త క్లాస్‌రూమ్‌లను ప్రారంభించిన వాసవీ ఫౌండేషన్

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జెడ్‌పి హెచ్‌ఎస్ సెకండరీ స్కూ ల్‌లో కొత్తగా నిర్మించిన తరగతి గదులను వాసవీ పౌండేషన్ ప్రారంభిం చింది. మచ్చ బొల్లారం సెకండరీ స్కూల్‌లో గురువారం ప్రారం భోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.

వాసవి పౌండేషన్ యొక్క దూరదృష్టిని యువ మనస్సులను శక్తివంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. విద్యార్థులకు అనుకూలమైన అభ్యాత వాతావరణాన్ని అందిం చడం ఈ అత్యాధునిక సాంకేతిక వనరులతో అమర్చబడి, సమగ్రమైన, సుపంపన్న తను నిర్ధారిస్తోంది. ప్రముఖులు యర్రం విజయకుమార్, రాజీవ్ కుమార్ అగర్వాల్, చందా శ్రీనివాస్, చందా ఇందిర, చందా అభిషేక్, చందా సౌమ్య, స్థానిక విద్యా రంగానికి చెందిన ప్రతినిధులతో పాటు, పలువురి సమక్షంలో ఘనంగా నిర్వహించారు జెండా, దేశాన్ని ముందుకు నడిపించే ఐక్యత, సంకల్పానికి ప్రతీకగా వాసవీ గ్రూప్ ఫైండేషన్ సిఎండి, చైర్‌పర్సన్ యర్రం విజయకుమార్ అన్నారు. ఈ మహత్తరమైన రోజున సూర్యాస్తమ సమయంలో తరగతి గదులను ప్రారంభోత్సవం చేయడం ఒక వెలుగును ఇస్తుందని చెప్పారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను మరింత తీర్చిదిద్దే విధంగా ఉంటుందని భావిస్తున్నట్లు వెల్లడించారు.



మీడియాతో మాట్లాడుతున్న మాల ప్రజాసంఘాల జెఎసి జి.చెన్నయ్య

## 'వర్గీకరణ'కు మద్దతు ఇచ్చిన పార్టీని వచ్చే ఎన్నికల్లో భూస్థాపితం చేస్తాం

### మాల ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ చెన్నయ్య

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు ఏ పార్టీ మద్దతు ఇచ్చిన వచ్చే ఎన్నికల్లో భూస్థాపితం చేస్తామని మాల ప్రజా సంఘాల జెఎసి హెచ్చరించింది. ఎస్సీ వర్గీకరణకు కాలం చెల్లిందన్న విషయం దండోరా నేత మంద కృష్ణమాదిగ తెలిసినప్పటికి దాన్ని పట్టుకుని పదేపదే దళితుల మధ్య అగాధం పెంచుతూ మాలలపై విషం చిమ్ముతున్నారని జెఎసి చైర్మన్ జి.చెన్నయ్య ఆరోపించారు. పది సంవత్సరాలు పాటు కే ంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చివరకు రాజ్యసభలో వర్గీకణ జరగదని చెప్పేసరికి కృష్ణమాదిగ వర్గీకరణ అంశాన్ని తిరిగి తెరపైకి తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ నేతలైన మల్లికార్జున్‌ఖర్గే, మల్లు భట్టివిక్రమార్కను బూచిగా చూపించి తిరిగి తాను బిజెపికి మద్దతు తెలపడానికేనని ఈ విషయాన్ని మాదిగ సోదరులు గమనించాలని ఆయన సూచించారు. గురువారం మాల మహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జి.చెన్నయ్య మాట్లాడుతూ గతంలో యుపిఎ ప్రభుత్వం కేంద్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి వర్గీకరణ చేయలేకపోయిందని, అదేవిధంగా బిజెపి పది ఏళ్ళు అధికారంలో ఉండి కూడా ఏమి చేయలేకపోయిందని దీనికి కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని, వర్గీకరణ కోసం ఆర్డినెన్స్ తీసుకువచ్చిన తెలుగుదేశం పార్టీ మట్టికొట్టుకుపోయిందని గుర్తు చేశారు. టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కూడా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి దళితులందరిని సమాన దృష్టితో చూడాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ మాలల అగ్రహానికి గురికాక తప్పదని జి.చెన్నయ్య హెచ్చరించారు.

# రేపటి నుండే మైనార్టీలకు రూ.లక్ష సాయం

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** తెలంగాణలోని ముస్లిం, మైనార్టీలకు కేసీఆర్ సర్కార్ తీపికబురు చెప్పింది. ఈ నెల 19వ తేదీ నుండే ముస్లింలకు లక్ష రూపాయల మేర ఆర్థిక సహాయాన్ని అందించనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో మైనార్టీల కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకాన్ని ఈ నెల 19వ తేదీ నుండి ప్రారంభం కాబోతున్నట్లు తెలంగాణ రాష్ట్ర మైనార్టీల సంక్షేమ శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఈ లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకాన్ని అమలు చేస్తుందని వెల్లడించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 19వ తేదీ ఉదయం 11.30 గంటలకు ప్రారంభించ బోతున్నట్లు తెలియచేసింది. హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఈ పథకం ప్రారంభం కాబోతున్నట్లు పేర్కొంది.

# బాలికపై గ్యాంగ్‌రేప్.. సొంతూరికి వెళుతూ బాధితురాలి మృతి

- పోలీసుల అదుపులో నలుగురు నిందితులు
- పెద్దపల్లి జిల్లా అప్పన్నపేటలో ఘటన

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పొట్టకూటి కోసం పరాయి రాష్ట్రం నుంచి కూలిపనుల కోసం వలస వచ్చిన ఓ బాలికను నలుగురు వ్యక్తులు అత్యాచారం చేయడంతో తీవ్రరక్త స్రావమై మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పెద్దపల్లి మండలం అప్పన్నపేటలో ఈ అమానవీయ సంఘటన చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రం బాలగట్ జిల్లాలోని కజరి గ్రామానికి చెందిన బాలిక (16) దినసరి కూలి రెండేళ్లుగా అక్క, బావలతో పెద్దపల్లిలో ఓ కాంట్రాక్టర్ వద్ద భవన నిర్మాణ కార్మికురాలిగా పని చేస్తున్నది. ఈ నెల 14న మధ్యాహ్నం బాలిక పనిచేసే ఇంటికి కాంట్రాక్టర్ వద్ద పనిచేసే యువకుడు కూలి డబ్బులు చెల్లిస్తానని మాయ మాటలు చెప్పి ఆ బాలికను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లాడు. ఆ తర్వాత అక్కడ నలుగురు వ్యక్తులు ఆ బాలికపై అత్యాచారం చేసి అర్ధరాత్రి పని ప్రదేశం వద్ద వదిలేసి వెళ్లినట్లు బాలిక వాయిస్ రికార్డులో తెలిపింది. పెద్దపల్లి ప్రాంతానికి చెందినట్లుగా భావిస్తున్న నలుగురు యువకులు తనపై అత్యాచారం చేసినట్లు సహచర కూలీలకు బాధిత బాలిక చెబుతుండగా వారు వాయిస్ రికార్డు చేశారు. ఈ ఘటనతో భయభ్రాంతులకు గురైన బాధితురాలి కుటుంబం పెద్దపల్లిని విడిచి మధ్యప్రదేశ్‌కు వెళ్తున్న క్రమంలో మార్గం మధ్యంలో ఆ బాలిక చనిపోయినట్లు ఆ బాలికతో పనిచేసే తోటికూలీలు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి వైభవ్‌గైక్వాడ్, ఎసిపి ఎడ్ల మహేష్, సిఐ అనిల్‌కుమార్, ఎస్ఐ వెంకటేష్ నిందితుల ఆచూకీకోసం సమాచారం అందుకున్న పోలీసులు ఈ గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన నలుగురిని అదుపులోకి తీసుకొని పెద్దపల్లి డిసిపి కార్యాలయంలో వివరాలు సేకరిస్తున్నారు.

### అఘాయిత్యాలను అరికట్టడంలో విఫలం

### పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నారాయణరావు

వలస మహిళా కార్మికులపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలను అరికట్టడంలో లేబర్, పోలీసు, రెవెన్యూ శాఖలు పూర్తిగా విఫలం అయ్యాయని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణరావు అన్నారు.

ఈ మేరకు బాలిక సామూహిక అత్యాచారంపై పౌర హక్కుల సంఘం, విరసం, ప్రజాఫ్రంట్‌లో నిజ నిర్ధారణ చేపట్టారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ సదరు మేస్త్రీ వలస కార్మిక కుటుంబాన్ని ఇక్కడ ఉండొద్దని బెదిరింపులకు గురిచేసి పంపారన్నారు. పోలీసులు కూడా వలస కార్మిక కుటుంబాన్ని నిర్బంధంలోకి తీసుకొని ఈ విషయం ఎవరికీ చెప్పవద్దడం దారుణవిషయమన్నారు.

# టైగర్ నాగేశ్వరరావు గ్లింప్స్ రిలీజ్

ఫస్ట్‌లుక్ పోస్టర్, టైటిల్ గ్లింప్స యావత్‌దేశాన్ని షేక్ చేశాయి.. ఇపుడు ది గ్లోరీ ఆఫ్ ఇండియాస్ బిగ్గెస్ట్ థీఫ్ 'టైగర్ నాగేశ్వరారవు' గ్లింప్స విడుదలైంది... మాస్ మహారాజా రవితేజ క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్టు టైగర్ నాగేశ్వరరావు ..వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం నుంచి ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న టైగర్ దండయాత్ర టీజర్ ఇపుడు విడుదలైంది.. హైదరాబాద్, ముంబై, ఢిల్లీ, దేశంలోని అనేక ప్రాంతాల్లో దొంగతనాలు చేసిన స్టూవర్ట్‌పురం దొంగ టైగర్ నాగేశ్వరరావు.. మద్రాసు సెంట్రల్ జైలు నుంచి పరారీలో ఉన్నారనే వార్త కథనంతో టీజర్ ప్రారంభం అవుతుంది.. మునుపెన్నడూ ఇలాంటి ఘటన జరగకపోవటంతో పోలీసులు షాక్ అవుతారు..



టైగర్‌జోన్‌లో పనిచేసిన మురళీశర్మ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా టైగర్ నాగేశ్వరరావులోని అరుదైన నైపుణ్యాలను వివరిస్తారు. ఇందులో రవితేజను చూసిన తర్వాత టైటిల్ రోల్‌లో మరే ఇతర స్టార్‌ను మనం ఊహించలేమని అంటున్నారు.. ట్రాన్స్‌ఫార్మేషన్ చెందటం నుంచి, పాత్రను పోషించటం వరకు రవితేజ ఎక్స్‌ట్రార్డినరీగా చేశారు.. తన వైల్డ్ పెర్ఫామెన్స్‌తో కట్టిపడేశారు.. దర్శకుడు వంశీ బ్రిలియెంట్ రైటింగ్, అద్భుతమైన దర్శకత్వాన్ని అభినందించాలని అంటున్నారు. రవితేజ సరసన నూపూర్ సనన్, గాయత్రి భరధ్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున ఈచిత్రం దసరా కానుకగా అక్టోబర్ 20న విడుదల కానుంది.

# 18న స్కంద సెకండ్ సింగిల్

'స్కంద' సెకండ్ సింగిల్ గందారయబాయ్ ఆగస్టు 18న విడుదల కానుంది.. మాస్ మేకర్ బోయపాటి శ్రీను, అఖండ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత ఉస్తాద్ పోలినేనితో మాస్ యాక్షన్ పాన్‌ఇంఇయా ఎంటర్‌టైనర్ స్కంధ.. మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల ఇందులో హీరోయిన్‌గా



నటిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ పార్ట్ పూర్తయింది.. సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ కార్యక్రమాలు జోరందుకున్నాయి.. ఆగస్టు 18న స్కంద సెకండ్ సింగిల్ గంగారబాయ్‌ను విడుదల చేస్తున్నారు.




# జోరువానలోనూ.... కలెక్షన్ల వర్షం

22 ఏళ్ల క్రితం గద్దర్ చిత్రంతో సెన్సేషనల్ హిట్ అందుకున్న సన్నీ లియోన్, ఇపుడు దీని సీక్వెల్‌తో బ్లాక్‌బస్టర్ సూ పర్‌హిట్ అందుకున్నారు. అనిల్ శర్మ డైరెక్టు చేసిన గద్దర్ 2 ఆగస్టు 11న విడుదలై బాలీవుడ్ బాక్సీ ఫీసు వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. విడుదలైన 5 రోజుల్ల



రూ.229 కోట్ల కలెక్షన్లతో రికార్డు స్థాయి అందుకుంది. పదేళ్లకాలంలోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిందన్నారు.






# ఘనంగా 'రాక్షస కావ్యం' టీజర్

నవీన్ బేతిగంటి, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్‌రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం రాక్షసకావ్యం.. ఈచిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్, సింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్లపై దామురెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు.. నవీన్‌రెడ్డి, వసుంధర దేవి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. రాక్షసకావ్యం చిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందిస్తున్నారు. గురువారం ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. బలగం దర్శకుడు వేణు యెల్దండి,



యంగ్ హీరో తిరువీర్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. నిర్మాత దాము రెడ్డి మాట్లాడుతూ, ఈచిత్రంతో ఒక భిన్నమైన ప్రయత్నం చేశామన్నారు. మైథాలజీ నేటి సామాజిక పరిస్థితులను అన్వయించి ఒక కొత్త తరహా సినిమాను నిర్మించామన్నారు. మా మూవీ ఒక డార్క్ కామెడీగా అన్పించవచ్చనానరు. కానీ మంచి హ్యూమన్ ఎమోషన్స్ ఉన్నాయన్నారు. ప్రతి క్యారెక్టర్ మీకు పరిచయం ఉన్నట్టు , కథ మన చుట్టూ జరుగుతున్నట్టు అన్పిస్తుందన్నారు. ఇవాళ కొత్త కంటెంట్‌ను ప్రేక్షకులు ఆదరిస్తున్నారని అన్నారు. మా సినిమాలు కూడ ఇష్టపడతారని ఆశిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు రాజీవ్‌రాజ్, హీరోయిన్ కుశాలిని, హీరోయిన్ రోహిణి, నటులు పవన్ రమేష్, అన్వేష్ మైఖేల్, యాదమ్మ రాజు, హీరో నవీన్‌బేతిగంటి, దర్శకుడు శ్రీమాన్ కీర్తి, హీరో తిరువీర్, బలగం దర్శకుడు వేణు, లిరిక్ రైటర్ మిట్టపల్లి సురేందర్ తదితరులు నటించారు.

# హారర్ థ్రిల్లర్ చిత్రాల కోసం

ప్రత్యేకంగా హారర్, థ్రిల్లర్ జానర్ చిత్రాలను నిర్మించటానికి నిర్మాత చక్రవర్తి రామచంద్ర స్థాపించిన నైట్ షిఫ్ట్ స్టూడియోస్ నిర్మాణ సంస్థ .. ఆగస్టు 17న ప్రారంభమైంది. నైట్ షిఫ్ట్ స్టూడియోస్ నిర్మిస్తున్న మొదటి చిత్రం.. భ్రమయుగం... ప్రముఖ నటుడు మమ్ముట్టి నటిసున్నారు. రాహుల్ సదాశివన్ రచన, దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని నైట్‌షిఫ్ట్ స్టూడియోస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. కార్యక్రమంలోన రచయిత, దర్శకుడు రాహుల్ సదాశివన్, నైట్‌షిఫ్ట్ వ్యవస్థాకుడు నిర్మాత చక్రవర్తి రాఘచంద్ర,



నిర్మాతలు చక్రవర్తి రామచంద్‌ఎస్, శశికాంత్ తదితరులు మాట్లాడారు. ఈచిత్రాన్ని కొచ్చి, ఒట్టపాలంలో భారీస్థాయిలో చిత్రీకరిస్తున్నారు.

# లవ్ అండ్ ఎంటర్‌టైనింగ్ ఎలిమెంట్స్‌తో...

**సంతోష్ శోభన్ హీరోగా, రాశీసింగ్, రుచిత సాదినేని హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ప్రేమ్‌కుమార్'... సారంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పై శివ ప్రసాద్ పన్నీరు ఈచిత్రాన్ని నిర్మించారు..రైటర్ అభిషేక్ మహర్షి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. లవ్ అండ్ ఎంటర్‌టైనింగ్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈసినిమా ఈనెల 18న విడుదల అవుతోంది.. ఈసందర్భంగా హీరో సంతోష్ శోభన్ మీడియాతో మాట్లాడారు.**



**ప్రేమ్‌కుమార్ కథ గురించి చెప్పండి?**

చాలా కాలం , చాలా తెలుగు సినిమాల్లో కళ్యాణ మండపం మీద క్లైమాక్స్ ఉండే సినిమాలు కొన్ని ఉన్నాయి.. అక్కడకు హీరో వచ్చి హీరోయిన్‌కి, ఆమె ఫాదర్‌కి కలిపి ఏవో నాలుగు నీతులుచెప్పి హీరోయిన్‌తో వెళ్లిపోతాడు. కానీ అక్కడొకడు మిగిలిపోతాడు.. వాడు పరిస్థితి ఏంటో తెలీదు.. ఎంత మందికి కార్డులి చ్చాడో. ఎన్ని అప్పులు చేశాడో బట్టలు ఎలా కొనుకున్నాడో..అనే విషయాలను ఎవరూ పట్టించు కోరు.. అలాంటి వాడిపై దర్శ కుడు చేసిన సినిమానే ప్రేమ్ కుమార్.. వందేళ్ల ఇండియన్ సినిమాల్లో ఎన్నో క్యారెక్టర్లు , ఎన్నో సినిమాలు వచ్చాయి.. ఓ ఆర్టిస్టు లైఫ్‌లో ఇప్పటి వరకు చెప్పని కథో, ఎవరూ చేయని పాత్రను ఎలివేట్ చేయటం అనేది పూర్తిగా కొత్తగా ఉంటుంది.. ఉదాహరణకు ఏక్ మినీ కథ పాయింట్ అనేది తెలుగు సినిమాలో చెప్పటం నాకు తెలిసి ఫస్ట్‌టైమ్. అలా మండపంపై మిగిపోయే వాడి కథ ఇప్పటి వరకు ఎవరూ చెప్పలేదు.. అలాంటి వ్యక్తికి కూడ ఓ ఎమోషన్ ఉంటుంది.. దాన్ని డైరెక్టర్ గారు చక్కగా రాసు కున్నారు.. అది కూడ ఎంటర్ టైనింగ్ వేలో ..

**ప్రేమ్ కుమార్ మూవీని చేయటానికి ఇన్‌స్పిరేషన్ ఏమైనా ఉందా?**

ప్రేమ్‌కుమార్ కథకు అసలైన ఇన్‌స్పిరేషన్ ఏంటో నాకు తెలియదు.. కానీ డైరెక్టర్ అభిషేక్ తనకు తెలిసిన కొందరు వ్యక్తులు అలాంటి సిట్యువేషన్ ఫేస్ చేశారనైతే చెప్పారు. ఇక ప్రేమ్‌కుమార్ టైటిల్ ఎందుక పెట్టారంటే రాశీ ప్రొడక్షన్స్ నూరజ్ భర్జత్యాగారి సినిమాల్లో హీరో పేరు ప్రేమ్. అని ఉంటుంది. టైటిల్ ఆలోచన మాత్రం అక్కడి నుంచి వచ్చింది.. ప్రేమ్‌కుమార్ అనే యువకుడు అతిఆ తెలివి. అది వాడికి పనికిరాదు.. దురదృష్టవంతుడు.. ఏది స్టార్ట్ చేసినా వర్కవుట్ కాదు. చివరకు అనే రిస్కులు చేసి పెళ్లి చేసుకుంటారు.

**పెళ్లిపైనా సినిమాలు చేస్తుంటే మీ పెళ్లి గురించి ఇంట్లో అడగటం లేదా?**

లేదండి.. నెక్ట్స్ సినిమా ఎపుడు అని ఇంట్లో వాళ్లు అడుగుతున్నారు. ఇప్పటికైతే ఆ ఆలోచన లేదు.. పెళ్లిబట్టలు చూస్తుంటలే డిప్రెషన్ వచ్చేస్తుంది.. పెళ్లి తతంగం వద్దనిపిస్తుంది.. చేసుకుంటే రిజిస్టర్ మ్యారేజ్ చేసుకుంటాను (నవ్వుతూ)

**ఇప్పటి వరకు లైట్ థియేట్రికల్ సక్సెస్ రాలెందుకు?**

నేను ఇప్పటి వరకు చాలా మంచి డైరెక్టర్స్‌తో కలిసి పనిచేశాను.. ఎంజాయ్ చేశాను. నేను చేసిన సినిమాలన్నీ కరెక్టుగానే ఎంచుకున్నానా? అంటే లేదనే అంటారు.. అయితే ఇంతకు ముందు చెప్పినట్టు నందినీగారు, గాంధీగారు, మారుతిగార్లు వంటి డైరెక్టర్స్‌తో వర్క్‌చేయటం చాలా హ్యాపీ అన్పించింది.. అయితే ప్రేమ్‌కుమార్ ఆ కొరతను తీరుస్తుందని అనుకుంటున్నాను.. ఇందులో నా బాడీ లాంగ్వేజ్, డైలాగులు అన్నీ కొత్తగా ఉంటాయి.. నేను, అభిషేక్, శివ, .సినిమా స్టార్ట్ చేయటానికి ముందే మంచి ఫ్రెండ్స్. జంధ్యాల, వంశీ, ఇవివి వంటి వార్లు స్టైల్‌లోనే ఆకట్టుకుంటుందని అనుకుంటున్నాను.

# 'కింగ్ ఆఫ్ కోథా' మాసివ్ ఎంటర్‌టైనర్

దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ కింగ్ ఆఫ్ కోథా.. ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది.. జీస్టూడియోస్, వేఫేరర్ ఫిల్మ్స్ నిర్మించిన ఈచిత్రానికి అభిలాష్ జోషి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడూదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఆగస్టు 24నీ చిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరోయిన్ ఐశ్వర్యలక్ష్మి మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. కెరీర్ బిగినింగ్ నుంచి మలయాళంలో సినిమాలు చేస్తున్నాను. ఎప్పటి నుంచో దుల్కర్‌తో సినిమా చేయాలని ఉండేది. ఇది వరకు కొన్ని ప్రాజెక్టులు కోసం చర్చలు జరిగాయి.. కానీ కుదరలేదు. ఫైనల్‌గా ఈసినిమాతో కుదిరింది.. దర్శకుడు ఈసినిమా స్కిల్ గురించి చెప్పినపుడు చాలా ఆసక్తికరంగా అన్పించింది.. చాలా బిగ్గెస్ట్ సినిమా ప్రొడక్షన్ పరంగా భారీ చ్త్రిరం.. చాలా మాసీవ్ సెట్స్ వేశాం.. ప్రతిషాట్ చాలా నిండుగా ఉంటుంది. అచ్చమైన తెలుగు సినిమాగా ఉంటుంది.. ఇంతపెద్ద స్కిల్‌లో మలయాళీ సినిమాలో భాగం కావటం నాకు ఇదే తొలిసారి.. చాలా మంచి టీం.. నేను పనిచేసిన చిత్రాలోన్ల ఇదొక బెస్ట్ ప్రొడక్షన్స్ హౌస్.. ఈచిత్రంలో చాలా కీలకమైన పాత్రలో కన్పిస్తాను.



మట్టికుస్తీ లాంటి చిత్రాలతో పోల్చుకుంటే ఇందులో నా పాత్ర స్క్రీన్ టైం తక్కువగానే ఉన్నప్పటికీ కథలో చాలా ప్రాధాన్యత ఉంటుంది.. ఇందులో ఎమోషనల్ సీన్స్ చేసినపుడు చాలా ఛాలెంజింగ్‌గా అన్పించింది.. ఇందులో నా పేరు తార.. దుల్కర్ పేరు రాజు, వారి మధ్య అందమైన లవ్‌స్టోరీ కూడ ఉంది..చాలా ఆసక్తికరంగా ఉంటుంది..

# నా కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ మూవీ

బిగ్‌బాస్ ద్వారా ఫేమ్ అయిన సయ్యద్ సోహైల్ రియాన్ చిత్రాలు క్రేజీ మూవీస్‌తో టాలెంటెడ్ యంగ్ హీరోగా ప్రూవ్ చేసుకున్నారు. నేను బిగ్ బాస్ ద్వారా ప్రేక్ష కులకు దగ్గర య్యానని పేర్కొ న్నారు.. మేల్ ప్రెగ్నెంట్ క్యారెక్టర్‌లో నటించటం నాకొత డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ అన్నారు. మా ఇంట్లో ఇద్దరు సిస్టర్స్ నేను ఈ సినిమా ఒప్పుకునేటప్పటికీ ప్రెగ్నెంట్‌గా ఉన్నారు వాళ్లుఎలా నడుస్తున్నారు. ఎలా మాట్లాడుతున్నారు. ఎలా పనులు చేస్తున్నారు. అంతా గమనించానని అన్నారు.



# 'లవ్ గురు' ఫస్ట్‌లుక్

బిచ్చగాడు సినిమాతో ఇండియన్ స్క్రీన్‌పై సెన్సేషన్ క్రియేట్ చేశారు కోలీవుడ్ స్టార్ విజయ్ అంటోనీ,, ఆయన నటించిన బిచ్చగాడు 2 సినిమా ఇటీవలే రిలీజై తెలుగులోనూ మంచి సక్సెస్ అందుకుంది.. విజయ్ అంటోనీ తొలిసారి నటిస్తున్న రొమాంటిక్ ఎంటుర్‌టైనర్ మూవీ రోమియో, తెలుగులో లవ్‌గురు పేరుతో తెరపైకి రాబోతోంది..



# ఆరోగ్యానికి ఇవి అవసరం



ప్రతి ఒక్కరు ఆహారం విషయంలో మాత్రం శ్రద్ధ వహించాలంటున్నారు పోషకాహార నిపుణులు. ఈ క్రమంలో ఐదు రకాల పదార్థాలను రోజూ తప్పకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. మరి, ఏంటా పదార్థాలు? వాటి వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలేంటి తెలుసుకుందాం.



**తాజా పండ్లు ...** అరటి మొదలైన పండ్లతో చేసిన మిల్క్‌షేక్ తీసుకోవాలి. దీన్ని భోజన సయంలో తీసుకోవచ్చు. లేదా పోహా/ఉప్మా/ఇడ్లీ/దోసె.. ఇలా వీటిలో ఏదో ఒక బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు తీసుకోవచ్చు.

**ఎందుకు తీసుకోవాలి?** పండ్లలో విటమిన్లు, పాలీఫినోల్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి జీర్ణశక్తి మెరుగుపడేందుకు దోహదం చేస్తాయి. ఏకాగ్రతను పెంచుతాయి. జంక్‌ఫుడ్ తినాలన్న కోరికను తగ్గిస్తాయి.

**భోజనానికి పప్పన్నం....** శెనగలు/రాజ్మా/కాబూలీ శెనగలు/పెసలు.. వంటి ధాన్యలను రాత్రంతా నానబెట్టాలి.



మరుసటి రోజు వాటితో కూర చేసుకొని భోజన సమయంలో అన్నంతో పాటు తీసుకోవాలి. ఆపై గ్లాసు మజ్జిగ తాగాలి.

**ఎందుకు తీసుకోవాలి...** ప్రి-బయోటిక్, ప్రొ-బయోటిక్, ఖనిజాలు, అమైనో ఆమ్లాలు.. వంటి పోషకాలన్నీ ఈ పదార్థాల్లో ఎక్కువగా లభిస్తాయి. వీటన్నింటినీ కలిపి తీసుకోవడంవల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది.

**3. పెరుగు-ఎండుద్రాక్ష:** రోజులో ఏదో ఒక సమయంలో కప్పు పెరుగు, కొన్ని నల్ల ఎండుద్రాక్ష తీసుకోవాలి.

**ఎందుకు తీసుకోవాలి....** బి 12 ఐరన్ పుష్కలంగా లభించే ఈ పదార్థాలు బద్ధకాన్ని దరిచేరనివ్వవు. అలాగే ఆకలిని, శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుతాయి. అంతేకాదు. హార్మోన్ల ఆరోగ్యానికి ఇవి చాలా అవసరం.

**4. డిన్నర్ కోసం....** రాత్రి 7 గంటల్లోపే భోంచేసేయాలి. పనీర్ పరాఠా/పూరీ సబ్జీ (సబ్జీ అంటే కాయగూరలన్నీ కలిపి తయారు చేసే కూర)/రోటీ సబ్జీ రోల్/వాము పరాఠా / జొన్న రొట్టె ఆలూ కర్రీతో కలిపి తీసుకోవాలి/ వెజ్ పులావ్. రైతా/ఇంట్లో తయారుచేసిన అప్పడాలు.. ఇలా వీటిలో ఏదైనా మీరు భోజనం సయంలో తీసుకోవచ్చు.

**ఎందుకు తీసుకోవాలి? .....** ఇలాంటి ఆరోగ్యకరమైన ఇంటి ఇలాంటి ఆరోగ్యకరమైన ఇంటి భోజనంతో మన శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ లభిస్తాయి. ఇక వారానికోసారి ఇంట్లోనే తయారుచేసి పిజ్జా/పాస్తా/ పావ్ భాజీ.. ఇలా మీకు నిచ్చన ఆహార పదార్థమేదైనా తీసుకోవచ్చు. అది కూడా ఇంట్లో తయారు చేసుకోవడంతో పాటు రాత్రి ఏడింటిలోపే తినేయడం మంచిదన్న విషయం గుర్తుపెట్టుకోండి.

**పడుకునే ముందు ...** రాత్రి 7 గంటల్లోపే భోజనం చేసేయడం వల్ల రాత్రి పడుకునే ముందు



ఆకలేస్తుంటుంది. అలాంటప్పుడు పసుపు కలిపిన పాలు / మిల్క్‌షేక్ / అరటిపండు. ఇలా ఏదో ఒకటి తీసుకోవాలి.

**ఎందుకు తీసుకోవాలి?** ఇవి తీసుకోవడం వల్ల రాత్రుళ్ల చక్కగా నిద్ర పడుతుంది. ❑

# ఒంటె, ఆవుపాల ఉత్పత్తిలో మహిళా సాధికారత..

ఎడారి ప్రాంతంలో నివసించే పశుపోషకుల జీవితాల్లో రంగులు పూయిస్తోందీమె. ఒంటె, అవుపాల త్పత్తుల తయారీతో మహిళా సాధికారతను కల్పిస్తోంది. రాజస్థాన్ నుంచి దేశమంతా పాల ఉత్పత్తులను విక్రయిస్తూ.. వేలమందికి ఉపాధినందిస్తున్న 27 ఏళ్ల ఆకృతి శ్రీవాస్తవ స్ఫూర్తి గూర్చి తెలుసుకుందాం.

మధ్యతరగతి కుటుంబంలో పుట్టింది ఆకృతి. ఢిల్లీకి చెందిన ఈమె గురు గోవింద్‌సింగ్ ఇంద్రప్రస్థ యూనివర్సిటీలో డిగ్రీ చేసింది. పర్యాటకమంటే ఆసక్తితో థార్ ఎడారిలోని పశువులు, ఒంటెల పోషకులపై డాక్యుమెంటరీ తీసింది. మొదట ఇండియా-పాకిస్థాన్ సరిహద్దులోని బిజ్జు గ్రామాని కెళ్లిన ఈమె అక్కడివారి జీవనశైలిని రికార్డు చేయడం మొదలుపెట్టి, రాజస్థాన్‌లోని బికనీర్ చుట్టుపక్కల ప్రాంతాలన్నీ తిరిగింది. వారి జీవన విధానం, సంప్రదాయాలు ఆకర్షించడంతో డాక్యుమెంటరీ తీస్తూ మూడేళ్లపాటు అక్కడే ఉంది. అప్పుడే ఒంటెపాల విశిష్టత తెలుసుకుంది. ఆరోగ్యపరిరక్షణలో ఉపయోగపడే ఈ పాలతో ఉత్పత్తులు చేయాలనుకుంది.

**ససేమిరా...** ఆ ఎడారిలోని పశుపోషకులతో మాట్లాడుతూ.. వారికెదురయ్యే కష్టాలనూ తెలుసుకొనేది. వారందరికీ ఉపాధి కల్పించాలనుకున్నా. పాల డెయిరీ ప్రారంభించి ఉత్పత్తులు తయారుచేయడానికి పాలను విక్రయించమని అడిగా. దానికెవరూ ఒప్పులేదు. ఒంటెపాలను అమ్మడమంటే వారి సంప్రదాయానికి విరుద్ధమని కనుమరుగుతున్న ఒంటె జాతిని పరిరక్షించాలనేవారు. ఆ అపోహను దూరం చేయడానికి జోధ్‌పుర్, బికనీర్, జైసల్మేర్ తిరిగా. 4వేమందికిపై పశుపోషకులను కలుసుకొన్నా. పాలను విక్రయించడంవల్ల వాటి



సంరక్షణకు ఎటువంటి లోటు ఉండదనే అవగాహన కలిగించడానికి రెండేళ్లు పట్టింది. చివరికి ఒప్పుకొన్నారంటుంది ఆకృతి.

**సేకరించి...** 2021లో ఆకృతి బహుళా నేచురల్ అగ్రి డెయిరీ సంస్థ ప్రారంభించిందీమె. ఉత్పత్తుల తయారీ కోసం పాల సేకరణ కోసం 7వేల లీటర్ల సామర్థ్యం ఉన్న పాల కేంద్రాన్ని నిర్మించిందీమె. పాలను భద్రపరచడానికి బికనీర్, జోధ్‌పుర్‌లలో 500 లీటర్ల ఒంటెపాలను సేకరిస్తోందిప్పుడు

**పర్యావరణహితంగా...** జీరో కార్బన్ ఉత్పత్తుల తయారీకే ప్రాధాన్యతనిచ్చింది ఆకృతి. దీనికోసం సౌరశక్తిని వినియోగిస్తున్నాం. ఒంటెలకు ఆహార కొరత రాకుండా హైడ్రోఫోనిక్స్ పద్ధతిలో గడ్డి పెంచడానికి రైతులకు శిక్షణనిప్పించా. రోజుకి 3 నుంచి 4 టన్నుల గడ్డిని పశువులు, గొర్రెలు, మేకలకు పంపిణీ చేయగలుగుతున్నాం. పశు వ్యర్థాలను వృథా చేయకుండా బికనీర్, జోధ్‌పుర్‌ల్లో 55 బయోగ్యాస్ ప్లాంట్స్ ఏర్పాటు చేశాం. వీటి నిర్మాణంలో ఐసిఐసిఐ ఫౌండేషన్, అటల్ ఇన్నోవేషన్ మిషన్ సహకారం ఉంది. పలు ఎన్జీవోలు, ప్రభుత్వసంస్థలు కూడా భాగస్వాములుగా ఉంటూ.. రూ. 4కోట్లు పెట్టుబడిని మాకు సమకూర్చుయి. ఒంటె పాలవల్ల ఆరోగ్యకరమైన ప్రయోజనాలెన్నో ఉన్నాయి. తల్లిపాలు సరిపోని శిశువులకు, పాలవల్ల అలర్జీలొచ్చేవారికి వైద్యులు ఈ పాలనే సిఫారసు



చేస్తారు. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువ ఉన్నవారికి, వ్యాధినిరోధక శక్తి పెరగడానికి ఉపయోగపడతాయని చెబుతోంది ఆకృతి.

**దేశవ్యాప్తంగా...** ఒంటెపాల వెన్న మజ్జిగ, నెయ్యి, పెరుగు వంటి ఉత్పత్తులను బికనీర్‌లోని రిటైల్ అవుట్‌లెట్స్ ద్వారా ఆకృతి విక్రయిస్తోంది. ఈ కామర్స్ వెబ్‌సైట్ ద్వారా రాష్ట్రేతర ప్రాంతాలకూ బిస్కట్లు, ఆర్టిసనల్ చీజ్, ఫెటా చీజ్ వంటివీ పంపిణీ చేస్తోంది. ఆర్నెల్లు నిల్వ ఉండే చీజ్‌ను ఢిల్లీ, గోవా, ముంబయి నగరాలకు స్టార్ హోటల్స్‌కు అందిస్తోంది. వెయ్యిమంది రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కలిగించి నల్లగోధుమను పండించేలా చేస్తోంది. గ్లూటెన్ ఫ్రీ కావడంతో మార్కెట్‌లో దీనికీ గిరాకీ ఎక్కువంటోంది ఆకృతి. ❑

# విడిపోయే ముందు !



**ఇద్దరి మధ్యా ప్రేమ లేదు. కలిసి ఉంటే ఒత్తిడి, భారమే తప్ప ఆనందానికి తావు లేదు అన్నప్పుడు విడిపోవడం మంచిదే! అయతే దాన్నుంచి తేరుకోవడమే సమస్య. అదీ సులువవ్వాలంటే. ఈ సూత్రాలు పాలించండి.**

1. కలిసి చేసిన ప్రయాణం. ఎంత విడిపోవాలని నిర్ణయ తీసుకున్నా.. మనసులో ఏదో మూల బాధ తప్పక ఉంటుంది. కలిసున్నప్పుడు ఎన్ని గొడవలైనా, ఎదుటివారిపై ఎంత కోపమున్నా విడిపోయేప్పుడు గౌరవం పాటించండి.

2. పిల్లలున్నారా? వాళ్ల బాధ్యత ఎవరిది? కలిసి కొన్న ఆస్తుల మాటేంటి? వీటి గురించీ చర్చించుకోండి. పిల్లల ఫీజులు ఎవరు చెల్లించాలి? వాళ్లను కలుసుకునే సమయాలు.. ఆస్తుల నుంచి వచ్చే రాబడి పంపకాలు వంటివి ముందే మాట్లాడుకుంటే తర్వాత ఇబ్బంది ఉండదు.

3. ఎప్పుడైనా మాట్లాడాల్సి వస్తే? విడిపోయాక మాటలేంటి అనుకోకండి. బంధంలోంచి బయటపడినంత మాత్రాన శత్రువుల్లా మారాల్సిన పనిలేదు. ఈమెయిల్, మెసేజ్, ఫోన్ అయితే ఏ సమయాల్లో చేయొచ్చో చెప్పండి. లేదూ స్నేహానికీ ఆస్కారం లేనంత విభేదాలే వచ్చాయనుకుందాం. అసలు మాట్లాడే అవకాశమే లేదా చెప్పేయండి. మరీ అవసరమైతే ఎవరిని సంప్రదించాలో చెబితే సరి.

4. విడాకుల తర్వాత దాన్నుంచి బయటపడటం అంత సులువు కాదు. తెలియని బాధ.. ఎవరేమంటారోనన్న భయం. రకరకాల భావోద్వేగాలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. అలాంటప్పుడు గదిలోనే ఉండి బాధపడుతూ కూర్చోవద్దు. బయటపడటానికి స్నేహితులు, దగ్గరివారి సాయం తీసుకోండి. అయితే అక్కడ ఎవరిది తప్పు అన్న చర్చలు రానీయొద్దు. దృష్టంతా భవిష్యత్తేంటి అన్నదానిపైనే ఉండాలి. ఎవరైనా టాపిక్ తీసినా సున్నితంగా ఆ ఊసు తీయొద్దని చెప్పేయండి. అప్పుడు కొత్త జీవితంపైకి మనసు మళ్లించుకోగలరు.

# పట్టుచీరెపై మరకా?



పట్టుచీరలు కట్టుకున్నప్పుడు హుందాగా ఉన్నా.. వీటి జాగ్రత్త విషయంలో తెలియని భయం, పూజలలోనో, వంట చేసేప్పుడు నూనె పడటం, కూర, టీ, కాఫీ మరకలు.. ఎంత జాగ్రత్తగా ఉన్నా పలకరిస్తుంటాయి. తొందరపడి ఏదైనా చేస్తే చీరే పాడవ్వొచ్చు. అలా కాకుండా ఉండాలంటే.

- పట్టుచీరల్ని నీటిలో నానబెట్టడం, వాషింగ్ మెషిన్‌లో ఉతకడం వంటివి వద్దు. డ్రైక్లీనింగ్‌కే ఇవ్వాలి. నూనె మరకలేమైనా పడితే డిటర్జెంట్‌తో ఉతికేయొద్దు. ముందు దనిపై కాస్త పౌడర్ చల్లండి. పౌడర్ నూనెను పీల్చుకున్నాక చల్లటి నీటిలో ముంచిన దూదితో రుద్దితే సరిపోతుంది. అయినా మరక ఇంకా కనిపిస్తోంటే.. అర మగ్గు నీటిలో పిల్లల షాంపూ కలిపి ఆ నీటిలో ముంచిన వస్త్రం లేదా దూదితో రుద్ది చూడండి.
- కూర లాంటి మరకలు పడి ఎండిపోతే ఓ పట్టాన వదలవు. ముందు చల్లటి నీటిలో ముంచి పిండిన స్పాంజితో నెమ్మదిగా అద్దండి. మరక ఆనవాళ్లు చనిపిస్తోంటే సమపాళ్లలో నీరు, వెనిగర్ తీసుకోండి. దానిలో ముంచిన దూదితో అద్దండి కానీ దీంతో కొన్ని చీరలు రంగుపోయే ప్రమాదముంది. అందుకే కట్టు చెంగు దగ్గర కొద్ది అద్ది 5-10 నిమిషాలు వేచి చూడండి. సమస్య లేదన్నాకే ప్రయత్నించండి.
- కొన్ని మొండి మరకలకు వెనిగర్ మిశ్రమం సరిపోదు. అలాంటప్పుడు గ్లాసు నీళ్లలో స్పూను డిష్ వాషింగ్ సొల్యూషన్‌ను కలిపి దాంతో రుద్ది చూడొచ్చు.
- చీర విప్పేయగానే కుర్చీలో కుప్పగా పడేయొద్దు. జరీదెబ్బతింటుంది. మెటల్ కాకుండా తాడు లాంటి దానిపై ఆరేయండి. కట్టిన ప్రతిసారీ డ్రైక్లీనింగ్‌కి ఇవ్వొద్దు. మూడు, నాలుగుసార్లు కట్టాకే ఇవ్వడం మేలు. నేరుగా ఎండ పడే ఓటా పట్టుచీరల్ని ఆరేయొద్దు. రంగును కోల్పోయే ప్రమాదవం ఉంది. అందుకే నీడలోనే అరబెట్టాలి. ఆపై రోలింగ్‌కి ఇచ్చి పేపర్‌లేదా వస్త్రంలో ఉంచి భద్రపరిస్తే సరిపోతుంది. నేరుగా ఇస్త్రీ చేయడమూ మంచిది కాదు. చీరమీద ఏదైనా వస్త్రం వేసి, దాని మీద రుద్దాలి. ❑


## చెలిచిట్కా



లెదర్ బ్యాగులను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# కొబ్బరి పోహా

కావాల్సినవి : కొబ్బరి కోరు-అర కప్పు, అటుకులు, ఒకటిన్నర కప్పులు (వాడుకునే 2 నిమిషాల ముందు జల్లెడ తొట్టెలో వేసుకుని నీళ్లు పోసి, 2 సార్లు కడిగి, అరబెట్టుకోవాలి) ఆవాలు, జీలకర్ర-పావుటీస్పూన్ చొప్పున, శనగపప్పు-1 టీస్పూన్. పచ్చిమర్చి-2 లేదా 3 (నిలువుగా కట్ చేసుకోవాలి). నూనె-సరిపడా, ఉప్పు-రుచికి తగ్గట్టుగా. అల్లం తరుగు-కొద్దిగా, పసుపు-అర టీస్పూన్. కరివేపాకు- 2 రెబ్బలు, జీడిపప్పు, వేరు శనగలు-కొన్ని చొప్పున (దోరగా వేయించి పెట్టుకోవాలి) ఎండుమిర్చి-2.



. **తయారీ విధానం :** ముదుగా నూనెలో జీలకర్ర, ఆవాలు, శనగపప్పు వేసుకుని తిప్పుతూ పచ్చిమిర్చి ముక్కలు, అల్లం తరుగు, పసుపు, కరివేపాకు, ఎండుమిర్చి వేసుకుని గరిటెతో బాగా తిప్పాలి. అందులో జీడిపప్పు, వేరుశనగలు, తగినంత ఉప్పు, కొబ్బరికోరు వేసుకుని మూత పెట్టి 2 నిమిషాలు చిన్నమంట మీద ఉడకనివ్వాలి. అనంతరం అటుకులు వేసుకుని బాగా కలిపి.. స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. వేడివేడిగా సర్వ్ చేసుకుంటే భలే ఉంటుంది ఈ పోహా. ❑

# పరమేశ్వరిదేవి వైభవం



ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ కన్యకా పరమేశ్వరిదేవి. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ పట్టణంలో శ్రీకన్యకా పరమేశ్వరిదేవిగా అవతరించింది. ఆర్యవైశ్యభక్తులు ఈ తల్లిని ప్రతి నిత్యం భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. కన్యకాపరమేశ్వరి దేవి దుష్టశిక్షణ విష్ట రక్షణ నిమిత్తం ఇక్కడ వెలసిందని ప్రతీతి. అమ్మవారిని ఆర్యవైశ్య మహిళలు ఆరాధిస్తారు. పూజిస్తారు. ప్రతి నిత్యం ప్రత్యేక అర్చనలు, పూజలు చేస్తారు. అమ్మ అదిశక్తి స్వరూపం ఏ రూపంలో వున్నా విశ్వమాత వాసవీమాతగా, వాసవాంబ, వాసవీదేవిగా అవతరించింది. ఆర్య వైశ్యుల ఆరాధ్య దేవతగా ప్రతినిత్యం పూజలందుకుంటోంది. వాసవీ మూలధారణ పేరిట వాసవీ భక్తులు ఏటేటా నియమనిష్టలతో వాసవీ మాల ధరిస్తారు. వాసవాంబను ప్రార్థించి వాసవీవ్రతం కూడా చేస్తారు. 10,11 శతాబ్దాలలో ఈ ప్రాంతానికి చెందిన కుసుమ శ్రేష్టి, కుసుమాంబ దంపతులకు సంతానం లేకపోవడంతో దేవి యాగం చేసారు. వారు వైశ్య కులానికి చెందిన వారు, కొద్ది రోజులకు వారికి కవలలు పుట్టారు. వారికి వాసవి, విరూపాక్షుడు అని పేర్లు పెట్టారు కొన్నాళ్లకు వారు పెరిగి పెద్ద అయ్యాక వాసవీ కన్య అందమైన కన్యగా కనిపించడంతో అటు వైపుగా వచ్చిన విష్ణువర్ధనుడు అనే రాజు ఆమెను చూసి మోహించాడు ఆమెను పెళ్లిచేసుకుంటానని కబురు పంపాడు. అందుకు కుసుమ శ్రేష్టి నిరాకరించాడు. తాము వైశ్యుల కులానికి చెందినవారిమని, క్షత్రియ కులానికి వివాహ సంబంధం ఎలా కుదురుతుందని ఎదురు చెప్పడంతో రాజు విష్ణువర్ధనుడు అగ్రహిం చాడు. పెనుగొండ రాజ్యంపై దండయాత్ర చేసేందుకు వచ్చి భంగప డ్డాడు. దుష్టబుద్ధి కల రాజుకు బుద్ధి చెప్పినది. భద్రకాళీమాత రూపంలో అమ్మ వారు వచ్చి దుష్టబుద్ధి కల ఆ రాజు శిరస్సు నరికివేసింది. క్షత్రియులకు లొంగ కుండా తాను అగ్ని ప్రవేశం చేస్తానని చెప్పిన సాక్షాత్తు అమ్మవారి రూపంలో వున్న ఒక కన్య అగ్ని ప్రవేశం చేసి ప్రాణత్యాగం చేసింది. ఆదిశక్తిగా వెలసిన ప్రతి రూపమే శ్రీ వాసవీకన్యకా పరమేశ్వరిదేవిగా అవతరిం చింది. ఆమెకు ఎన్నో నామధేయాలు అమ్మవారుగా, వాసవీ మాతగా పెనుగొండలో వెలసింది. అనేకమంది భక్తుల హృదయాలలో చిర స్థాయిగా నిలిచి పోయింది వాసవీ అమ్మ వారుగా, వాసవీమాతగా పెనుగొండలో వెలసింది. వాసవీ అమ్మవారు. వాసమీమాతగా, వాసవాంబగా, వైశ్య కులదేవతగా ఆరాధ్యదేవతగా ప్రతి నిత్యం అనేక పూజలందుకుంటోంది. వాసవీమాత జన్మదినోత్సవం, ఆత్మార్పణ దినోత్సవంలను అత్యంతభక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్యసోదర, సోదరీమణులు ప్రతీ ఏటా ఈ ఉత్సవాలను వైభవంగా చేస్తారు. ❑

ఆధ్యాత్మికం

# మాతృత్వాన్ని సంతోషంగా..

**కాబోయే తల్లి ప్రసవం తర్వాత మాతృత్వాన్ని సంతోషంగా ఆస్వాదించాలంటే శారీరక, మానసికారోగ్యం తప్పనిసరి అంటున్నారు మానసిక నిపుణులు. అదెలాగో చెబుతున్నారు.**

**ఒత్తిడి..** కాబోయే తల్లిలో ఒత్తిడి సహజం. మనసులో ఎన్నో భయాలుంటాయి. వీటితోపాటు ప్రస్తుత ఆహారవపుటలవాట్లు, జీవనవిధానంతోడై మరింత ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంది. దీన్నుంచి బయటపడాలంటే మెడిటేషన్' చాలా మంచిదని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఒత్తిడిని దూరం చేయడంతోపాటు భావోద్వేగాలను అదుపులో ఉంచుతుంది. అలాగే ఆందోళన, మానసికంగా దిగులు ప్రతికూల ఆలోచన లను దరిచేరకుండా కాపాడుతుంది. సానుకూలంగా ఆలోచించేలా చేసి, మనసును ఉల్లాసంగా మారుస్తుంది.



**యోగా..** శరీరాన్ని, మనసునూ తేలికగా ఉంచే శక్తి యోగాకు ఉంది. అవయవాలన్నీ ఆరోగ్యంగా, రక్తప్రసరణ సవ్యంగా జరిగేలా చేయగలదు. శ్వాస సమస్యలను దూరంగా ఉంచుతుంది. అతి నీరసం, కండరాలు పట్టేయడం, పాదాల వాపు వంటి సమస్యలను దరి చేరనివ్వదు. మెదడును ప్రశాంతంగా ఉంచు తుంది. గర్భం దాల్చిన ప్పుడు సాధారణంగా కనిపించే రక్తంలో పెరిగే చక్కెర స్థాయిలు, అధిక రక్తపోటు వంటి సమస్యలను అదుపులో ఉంచుతుంది. శరీరంలోని ప్రతి కణాన్నీ రిలాక్స్‌డ్‌గా మార్చే స్తుంది. శరీరంలోని వేడిని సమతుల్యం చేస్తూ, గర్భంలోని శిశువుకు ఆక్సిజన్ తగినంతగా అందేలా తోడ్పడుతుంది. అధిక బరువుని అదుపులో ఉంచుతుంది.

**సంగీతంతో..** మ్యూజిక్ థెరపీని అలవరుచుకోవాలి. నిద్రకు ముందు, ఖాళీ సమయంల్లో మనసుకునచ్చిన సంగీతాన్ని వింటే శరీరం, మనసు రిలాక్స్‌డ్‌గా ఉంటాయి. ఒత్తిడి, ఆందోళనను దూరం చేస్తుంది. అలాగే కెరోటినాయిడ్స్, పొటాషియం, ఔఇ,సి విటమిన్లు, సెరటోనిన్ ఉండే ఆహార పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షి స్తాయి. పుట్టబోయే పాపాయి ఆరోగ్యంగా ఉంటుంది. ❑

# నేటినుంచే ఐర్లాండ్ వర్సెస్ భారత్ టి20 సిరీస్



## హాట్‌కేకుల్లా అమ్ముడుపోయిన టికెట్లు

**డబ్లిన్:** ఐర్లాండ్ భారత్ జట్లమధ్య ప్రారంభం కానున్న టి20 సిరీస్‌పై అభిమానులు ఆతృతగా ఉన్నారు. చాలా రోజుల గ్యాప్ తర్వాత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా టీమిండియాలోకి రీఎంట్రీ ఇస్తున్నాడు. అయితే ఈ సిరీస్‌కు దాదాపు తృతీయ శ్రేణి జట్టుతో బరిలోకి దిగుతోంది. బుమ్రా, సంజూశాంసన్ మినహా మిగిలిన వారంతా గడిచిన రెండేళ్లలో అరంగేట్రంచేసిన వారే. అయినా ఐర్లాండ్‌లో భారత్‌క్రేజ్ మామూలుగా లేదు. ఇప్పటికే అక్కడికి చేరుకున్న భారత ప్లేయర్లు ప్రాక్టీసు ముమ్మరంచేసారు. సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లు ఐర్లాండ్‌లోని డబ్లిన్‌లో ఉన్న దివిలేజ్ మలాహైడి క్రికెట్‌క్లబ్ మైదానంలో జరుగుతున్నాయి. టీమిండియా ఇప్పటికే ఐర్లాండ్‌చేరుకుని ప్రాక్టీసు ముమ్మరంచేస్తోంది. 12వేల సామర్థ్యం ఉన్న ఈస్టేడియంలో టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. మొత్తంమూడు మ్యాచ్‌లకు సైతం టిక్కెట్లు అమ్ముడుపోయాయయని ఐర్లాండ్‌క్రికెట్‌బోర్డు స్వయంగా తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ అంశాలను వెల్లడించింది. 2018నుంచి మొత్తం మూడు సార్లు భారత్ ఐర్లాండ్‌లో పర్యటించింది. ఇరుదేశాలమధ్య ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌లుజరిగితే అన్నింటా భారత్ విజయం సాధించింది. ఈపర్యటనలోభాగంగా ఆగస్టు 18,20,23 తేదీల్లోమూడు మ్యాచ్‌లు జరగనున్నాయి. రిజల్ట్‌కంటే ముఖ్యంగా బుమ్రా రీఎంట్రీపైనే ఎక్కువ చర్చజరుగుతోంది. శుక్రవారం నుంచి జరిగే ఈ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్, యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, రింకూసింగ్, వాషింగ్టన్‌సుందర్, శివమ్‌దూబె, షాబాజ్ అహ్మద్, సంజూశాంసన్, జితేశ్‌శర్మ, జస్‌ప్రీత్‌బుమ్రా, రవిబిష్ణోయ్, ప్రసిద్‌కృష్ణ, అర్ష్‌దీప్‌సింగ్, ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్‌లు ఉంటారు.



## ప్రపంచ షూటింగ్‌లో భారత్‌కు కాంస్యం

**బాకు(అజర్‌బైజాన్):** అంతర్జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తొలిపతకం సాధించింది. గురువారం అజర్‌బైజాన్‌లోని బాకులోప్రారంభం అయిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పదిమీటర్ల ఎయిర్ పిస్టల్‌పోటీల్లో భారత పురుష షూటర్ల బృందం కాంస్యపతకం సాధించింది. సరబ్‌జ్యోత్‌సింగ్ 578, శివసర్వాల్ 579, అర్జున్‌సింగ్ చీమా 577పాయింట్లుసాధించారు.

మొత్తం 1734 పాయింట్లతో భారత బృందం కాంస్యపతకంసాధించింది. చైనా షూటింగ్ బృందం జాంగ్‌బోవెన్ 587, లియుజున్‌హుయ్ 582, షీయు 580, 1749 పాయింట్లతో స్వర్ణపతకం సాధించింది. జర్మన్‌షూటింగ్‌బృందం రాబిన్ వాల్టర్ 586, మైఖేల్ స్క్వాడల్డ్ 581, పాల్‌ప్రోహ్లిచ్ 576, 1743 స్కోరుతో రజతపతకం కైవసం చేసుకుంది.

## వచ్చే పొట్టి ప్రపంచకప్‌లో

# కోహ్లీ ఆడాల్సిందే

## మాజీ బ్యాటర్ సంజయ్ బంగర్



**న్యూఢిల్లీ:** టి20 వరల్డ్‌కప్‌లో పూర్తిగా యువకులతోనే ఆడించాలని బిసిసిఐ భావిస్తుంటే విరాట్‌కోహ్లీ వంటి సీనియర్‌ప్లేయర్ టోర్నీలో ఖచ్చితంగా ఉండాలని టీమిండియా మాజీ బ్యాటర్ సంజయ్ బంగర్ చెపుతున్నాడు. వచ్చే ఏడాదిజూన్ 4నుంచి 30వరకూ వెస్టిండీస్ యుఎస్ వేదికగా ఈ మెగా టోర్నీ జరుగుతోంది. ఇలాంటి టోర్నీలో కోహ్లీ వంటిసీనియర్‌ప్లేయర్ చాలా అవసరం అని బంగర్ అన్నాడు. గత టి20 ప్రపంచకప్‌లో సెమీస్‌చేరిన టీమ్‌లో కోహ్లీకూడా ఉన్నాడని గుర్తుచేసాడు. వచ్చే పొట్టిప్రపంచకప్‌లో కోహ్లీని ఆడించాలని బంగార్ చెపుతున్నాడు. చివరి వరల్డ్‌కప్‌లో తను ఎలా ఆడాడో మరిచిపోకూడదని వచ్చే ఏడాది ఆతడిని వద్దనడానికి ఎలాంటి కారణంలేదన్నాడు. పాకిస్థాన్‌పై కోహ్లీ ఇన్నింగ్స్ మరెవరూ ఆడలేరని అక్కడే ఆతడు ఎంత కీలకమో తెలుసుకోవాలని బంగర్ అన్నాడు. ప్రతి బ్యాటర్‌కు ఒక్కో స్టైల్ ఉంటుందని, కేవలం బిగ్ హిట్టర్లే మ్యాచ్‌లు గెలిపిస్తారని భావించకూడదన్నాడు. అదే నిజమైతే టి20 ప్రపంచకప్‌లు అన్నీ వెస్టిండీస్ గెలవాలి కదా కోహ్లీ ఒక్కసిక్సర్‌కూడా బాదకుండా సెంచరీ చేయగలడు. అదిచాలాసార్లుచేసి చూపించాడని అదే అతని సత్తాకు నిదర్శనం అని బంగర్‌మెచ్చుకున్నాడు.



## రికవరీ బ్యాటర్లకంటే యువ క్రికెటర్లు మేలు!

### ఆసియాకప్ జట్టు ఎంపికపై మాజీ చీఫ్‌లు

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 టోర్నీకి రంగం సిద్ధమైంది. మరో 13 రోజుల్లో ఈ మెగా టోర్నీకి తెరలేస్తోంది. ఇప్పటికే ఈటోర్నీలో పాల్గొనే జట్లన్నీ కసరత్తులుప్రారంభించాయి. భారత సెలక్షన్‌కమిటీ మాత్రం ఇంకా జట్టునుప్రకటించలేదు. సీనియర్ బ్యాటర్లు కెఎల్‌రాహుల్, శ్రేయస్‌అయ్యర్‌ల రీఎంట్రీ కోసం ఎదురుచూస్తోంది. గాయాలతో జట్టుకు దూరం అయిన ఈ ఇద్దరూ ఎన్సీఎలో ఫిట్‌నెస్ సాధించేకృషిలో ఉన్నారు. మాజీ హెడ్‌కనఓచ్, మాచీ చీఫ్‌సెలక్టర్ ఎమ్మెస్కేప్రసాద్‌లు మాత్రం ఈ ఇద్దరినీ జట్టుకు దూరంగా ఉంచాలని సూచిస్తున్నారు. వీరిద్దరి బదులుగా తిలక్‌వర్మను జట్టులోకి తీసుకోవాలని సూచించారు. వెస్టిండీస్ పర్యటనతో అంతర్జాతీయ టి20ల్లోకి అరంగేట్రంచేసిన తిలక్ వర్మ అద్భుత ప్రదర్శన చేసాడు. నాలుగోస్థానంలో అసాధారణ బ్యాటింగ్‌తోకీలక ఇన్నింగ్స్ ఆడిన దాంతో తిలక్‌వర్మనరే నాలుగోస్థానానికి సరైన వాడని ఎమ్మెస్కే, రవిశాస్త్రిలు అన్నారు. జట్టులో శుభ్‌మన్‌గిల్, రోహిత్‌శర్మ, తిక్‌వర్మ, కోహ్లీ, సూర్యకుమార్, ఇషాన్‌కిషన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, యుజ్వేంద్రచాహల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్ షమీ, మహ్మద్‌సిరాజ్, జస్‌ప్రీత్‌బుమ్రాలు తన జట్టులో ఉన్నారని అన్నాడు. గాయాలనుంచి రికవరీ అయిన వారికంటే యువబ్యాటర్లను ఆడించడం మేలని వీరిద్దరూ చెపుతున్నారు. మరో రెండురోజుల్లో బిసిసిఐ అధికారికంగా ఆసియాకప్ జట్టునుప్రకటించే అవకాశం ఉంది. 23నుంచి బెంగళూరు వేదికగా ప్రాక్టీస్ క్యాంప్‌కూడా నిర్వహిస్తారు. ఈనేపథ్యంలోనే వీరిద్దరూ తమ జట్టు అంచనాలను వెల్లడించారు.

## సౌదీ క్లబ్‌కోసం నేమార్‌కు

# భారీ వేతనం

## సంవత్సరానికి 100 మిలియన్ డాలర్లు



**దుబాయి:** సాకర్ అభిమానులకు నైమార్ పేరు చిరపరిచితమే. ఈసారి ఈ బ్రెజిల్ సాకర్‌స్టార్‌ను సౌదీ క్లబ్ సొంతంచేసుకుంది. నేమార్‌కు సౌదీ ప్రోలీగ్‌కోసం భారీ పారితోషికంతో కొనుగోలుచేసింది. సౌదీకి చెందిన అల్‌హిలాల్‌క్లబ్ నేమార్ బదలీకోసం పిఎస్‌జి క్లబ్‌కు 98 మిలియన్ డాలర్లను చెల్లించింది. సౌదీ సాకర్‌లో ఇప్పటివరకూ ఆఅల్‌హిలాల్‌జట్టు 18సార్లు నేషనల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈలీగ్‌లో మొత్తం నాలుగుజట్లు పాల్గొంటాయి. పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ద్వారా ప్రభావవంతంగా జాతీయంచేసిన నాలుగు సౌదీ క్లబ్‌లలో అల్‌హిలాల్ ఒకటి.మొత్తం 700 బిలియన్ డాలర్లమేర ఈ క్లబ్‌కు ఆస్తులున్నట్లు ప్రచారం. 31 ఏళ్ల నేమార్‌కు రెండేళ్ల కాంట్రాక్టుపై సంతకంచేసాడు. నేమార్‌కు మొత్తం 100 మిలియన్ డాలర్ల వార్షిక వేతనం అందుతుంది. అల్‌నసర్ జట్టుకు ఆడుతున్న మరో స్టార్‌క్రిస్టియానో రొనాల్డో పొందుతున్న వేతనంలో ఇది సగం ఉంటుంది. ఈ ఏడాదిజనవరిలో సౌదీ ప్రోలీగ్‌లో క్రిస్టియానో ప్రవేశించాడు. ప్రస్తుతం అల్‌హిలాల్‌క్లబ్‌లో బ్రెజిల్‌స్టార్ మాల్కమ్, పసోర్చుగల్‌మిడ్‌ఫీల్డర్‌రూబెన్‌సేవ్స్, సెనెగల్ డిఫెండర్ కాలిడోకోలిబాలిలున్నారు.

## బులియన్ మార్కెట్ వెలవెల



**ముంబై, ఆగస్టు 17:** దేశంలో బంగారం విక్రయ ధరలు గతంలో ఎన్నడూ చూడని రీతిలో పడి పోతున్నాయి. దీంతో బులియన్ మార్కెట్లోని వ్యాపారులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 10 రోజులుగా ఇదే ధోరణి కొనసాగుతోంది. శ్రావణ మాసం ప్రారంభంతో మధ్యతరగతి ప్రజలు కొనుగోళ్లపై దృష్టి పెట్టారు. 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.350 మేర తగ్గింది. 24క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.380 మేర పడి పోయింది. చెన్నైలో 22 క్యారెట్లు రూ.54,560, ముంబైలో రూ.54,100, ఢిల్లీలో రూ.54,250, కోల్‌కతాలో రూ.54,100, బెంగళూరులో రూ.54,100, కేరళలో రూ.54,100, వడోదరలో రూ.54,510, జైపూర్‌లో రూ.54,250, మధురైలో రూ.54,560, నాగపూర్‌లో రూ.54,100, సూరత్‌లో రూ.54,150, నాసిక్‌లో రూ.54,130 వద్ద కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర చెన్నైలో రూ.59,520, ముంబైలో రూ.59,020, ఢిల్లీలో రూ.59,170, కోల్‌కతాలో రూ.59,020, బెంగళూరులో రూ.59,020, కేరళలో రూ.59,020, వడోదరలో రూ.59,070, జైపూర్‌లో రూ.59,170, మధురైలో రూ.59,520, నాగపూర్‌లో రూ.59,020, సూరత్‌లో రూ.59,070, నాసిక్‌లో రూ.59,020గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.54,100, 24 క్యారెట్లు రూ.59,020గా జరుగుతున్నాయి. హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్‌లలో కూడా ఇవే రేట్లకు విక్రయాలు జరుగుతున్నాయి. వెండిధర కూడా రూ.500 పడిపోయి రూ.75,700లుగా కొనసాగుతున్నాయి.

# 35 లక్షల మంది కోటీశ్వరుల సంపద ఆవిరి

**వాషింగ్టన్, ఆగస్టు 17:** భారీగా పెరుగుతున్న వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణం దెబ్బకు ప్రపంచ వ్యాప్తంగా పెద్దసంఖ్యలో కోటీశ్వరులు కనుమరుగయ్యారు. 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత కుటుంబాల సంపద ఈ స్థాయిలో పతనం కావడం ఇదే మొదటి సారి. ఈ విషయాన్ని క్రెడిట్ సూయిజ్, యుఎస్‌బి గ్లోబల్ వెల్త్ వార్షిక నివేదిక చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రైవేట్ వ్యక్తుల సంపద 2.4శాతం కరిగిపోయి 454.4 లక్షల కోట్ల డాలర్లకు చేరినట్లు పేర్కొంది. వీటిల్లో చాలా వరకు స్టాక్ బాండ్ మార్కెట్ల కారణంగా ఆవిరైపోయిందని వివరించింది. కాకపోతే ప్రపంచ మధ్యతరగతి ఆదాయ వర్గాల సంపదమాత్రం 3శాతం వృద్ధి సాధించడం సానుకూలాంశంగా ఉంది. ఈ శతాబ్దంలో మధ్య తరగతి వర్గాల ఆదాయం ఐదు రెట్లు పెరిగింది. దీనికి చైనాలో వృద్ధే ప్రధాన కారణంగా నిలిచిందని నివేదిక వెల్లడించింది. తాజాగా గతేడాది గడ్డు పరిస్థితుల కారణంగా డాలర్ల ప్రామాణికంగా చూస్తే ప్రపంచవ్యాప్తంగా 35 లక్షల మంది కోటీశ్వరులు తగ్గిపోయారని ఈ నివేదిక వెల్లడించింది.



ప్రస్తుతం ప్రపంచవ్యాప్తగా 60 మిలియన్ల మంది కోటీశ్వరులున్నారని తెలిపింది. ఒక్క అమెరికాలోనే 18 లక్షల మంది కోటీశ్వరులు తగ్గారు. వీరిలో కూడా 50 మిలియన్ డాలర్ల కంటే అధిక సంపదతో అల్ట్రా రిచ్ కిందకు వచ్చే వారి సంఖ్యలో కూడా 17,260 మేరకు తగ్గుదల కనిపించింది. అయినా కానీ, 1,20,000 మంది భారీ సంపన్నులతో అమెరికా అగ్రస్థానంలో ఉన్న చైనాలో 33వేల మంది ఉన్నారు. 2021లో ప్రపంచ సంపదలో 45,6 శాతం కేవలం ఒకశాతం కుటుంబాల వద్దే పోగుపడింది. కానీ 2022లో ఈ మొత్తం 44.5 శాతానికి తగ్గింది. దీనిపై యుబిఎస్ గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్ అధిపతి పౌల్ డానోవాన్ మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆశ్చర్యకరమైన మార్పులకు లోనవుతోంది అని నివేదికలో వ్యాఖ్యానించారు. క్రెడిట్ సూయిజ్ భవిష్యత్తు అంచనాల ప్రకారం 2027 నాటి ప్రపంచ సంపదలో 38 శాతం వృద్ధి నమోదై 629 లక్షల కోట్ల డాలర్లకు చేరనుంది. ఈ వృద్ధి మొత్తాన్ని మధ్యశ్రేణి ఆదాయ దేశాలు నడిపిస్తాయని పేర్కొంది.

## స్విగ్గీతో గొగోరో భాగస్వామ్యం

**బెంగళూరు, ఆగస్టు 17:** ఫుడ్ డెలివరీ సేవల ప్లాట్‌ఫామ్ స్విగ్గీతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రముఖ ఈవీ బ్యాటరీ స్వాపింగ్ సొల్యూషన్స్ ప్రొవైడర్ కంపెనీ గొగోరో ప్రకటించింది. ఈ ఒప్పందం ద్వారా స్విగ్గీ డెలివరీ సేవలందించే రైడర్లు గొగోరో స్కూటర్లు, బ్యాటరీ స్వాపింగ్ ద్వారా మెరుగైన కార్యకలాపాలను నిర్వహించేందుకు దోహదపడుతుందని గొగోరో వ్యవస్థాపకుడు, సిఇఒ హోరెస్ లూక్ అన్నారు. గొగోరో స్మార్ట్ స్కూటర్ల యాక్సెస్, బ్యాటరీ స్వాపింగ్‌తో దేశ వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో ఈవీ వినియోగం పెరుగుతుందని ఆయన తెలిపారు. గొగోరోతో భాగస్వామ్యం ద్వారా తమ డెలివరీ సేవలను గ్రీన్ ఎనర్జీకి మారడంతో పాటు తక్కువ ఖర్చుతో సేవలందించే అవకాశం లభిస్తుందని స్విగ్గీ ఆపరేషన్స్ హెడ్ మిహిర్ షా పేర్కొన్నారు. కొత్తజనరేషన్ ఎలక్ట్రిక్ రీఫ్యూయలింగ్ అయిన గొగోరో బ్యాటరీ స్వాపింగ్ టెక్నాలజీ హైపర్ లోకల్ డెలివరీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుందని మిహిర్ షా వివరించారు.



## క్షీణించిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయమార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో మన సూచీలూ నష్టపోయాయి. చైనా ఆర్థిక వ్యవస్థపై నెలకొన్న భయాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరోసారి వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉందన్నసంకేతాలు అంతర్జాతీయ మార్కెట్ల నష్టాలకు కారణమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 388.40 పాయింట్లు క్షీణించి 65,151.02 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 99.75 పాయింట్లు క్షీణించి 19,365.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.15గా ఉంది. ఐటిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా ఇంటి షేర్లు క్షీణించాయి. టైటాన్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు పుంజుకున్నాయి. ప్రముఖ పాదరక్షల సంస్థ బాటా ఇండియా షేర్లు పుంజుకన్నాయి. భారత మార్కెట్ కోసం అడిడాస్‌తో ఆ సంస్థ చర్చలు జరుపుతోందన్న వార్తలు ఇందుకు కారణం. ప్రస్తుతం ఈ రెండు సంస్థలు వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. ప్రీమియం ఉత్పత్తులపై దృష్టిసారించడంలో భాగంగా బాటా అడిడాస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవాలనుకుంటోంది. ఈ నేపథ్యంలో బాటా షేర్లు 5.27 శాతం పెరిగి 1,734 రూపాయల వద్ద నిలిచింది.



## సత్వర రుణ మంజూరుపై ఆర్‌బిఐ దృష్టి



**ముంబై, ఆగస్టు 17:** రుణాల మంజూరుకు అవసరమైన డిజిటల్ వివరాలను బ్యాంకులు సులువుగా పొందేందుకు, తద్వారా రుణ లభ్యతను మెరుగుపర్చేందుకు రిజర్వ్ బ్యాంకు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా 'పబ్లిక్ టెక్ ప్లాట్‌ఫామ్) పైలట్ ప్రాజెక్టును ఆవిష్కరిస్తోంది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఒక్కో రుణ గ్రహీతకు రూ.1.6 లక్షల వరకు కిసాన్ క్రెడిట్ లోన్‌లు, డెయిరీ రుణాలు, చిన్న, మధ్య తరహా సంస్థలకు రుణాలు, వ్యక్తిగత, గృహరుణాలు వంటి వాటిపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఆధార్ ఇ-కెవైసి, శాటిలైట్ డేటా, పాన్ ధృవీకరణ, ప్లాట్‌ఫామ్‌లో చేరిన రాష్ట్రాల్లో భూమీ రికార్డులు మొదలైన వాటిని అనుసంధానించేందుకు ఇది ఉపయోగపడగలదని పేర్కొంది. పైలట్ ప్రాజెక్టు ఫలితాలను పరిశీలించిన తర్వాత మరిన్ని సాధనాలు, ఆర్థిక సంస్థలకు దీన్ని విస్తరించనున్నట్లు వివరించింది. ప్రస్తుతం డిజిటల్‌గా రుణలివ్వాలంటే రుణ దరఖాస్తు దారు సామర్థ్యాల మదింపు ప్రక్రియను అవసరమైన వివరాలు, కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు, అకౌంటు అగ్రిగేటర్లు, బ్యాంకులు, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీల్లాంటి వివిధ సంస్థల దగ్గర వేర్వేరుగా ఉంటున్నాయి. దీనితో ఆ వివరాలంటినీ సేకరించి రుణం మంజూరు చేయడానికి జాప్యం జరుగుతోంది. అలాకాకుండా కీలక సమాచారాన్ని నిరాటంకంగా అందుబాటులోకి తేవడం ద్వారా రుణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేసేందుకు పబ్లిక్ టెక్ ప్లాట్‌ఫామ్ ఉపయోగపడనుంది.

## ఇతర కంపెనీల కొనుగోలుకు టాటా స్టీల్ నో

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** కొత్తగా ఏ ఇతరకంపెనీలనూ కొనుగోలు చేసే యోచనలో లేమని ప్రైవేట్ రంగ మెటల్ దిగ్గజం టాటా స్టీల్ సిఇఒ టివి నరేంద్రన్ తాజాగా పేర్కొన్నారు. ఇటీవల స్టీల్, స్టీల్ తయారీ ముడిసరుకుల తయారీ బిజినెస్‌ల నిర్వహణపై బిలియనీర్ అనిల్ అగర్వాల్ గ్రూప్ కంపెనీ వేదాంతా, సమీక్షను చేపట్టిన నేపథ్యంలో నరేంద్రన్ ప్రకటకు ప్రాధాన్యత ఏర్పడింది. స్టీల్ బిజినెస్‌పై పునఃసమీక్షతో పాటు, విలువ మదింపును చేపట్టినట్లు జూన్‌లో వేదాంతా ప్రకటించింది. తద్వారా విడిగా లేదా పూర్తి స్టీల్ సంబంధ విభాగాల వ్యూహాత్మక విక్రయానికి తెరతీసే వీలున్నట్లు వెల్లడించింది. అయితే ఈ అంశంపై విలేకరుల ప్రశ్నలకు స్పందిస్తూ నరేంద్రన్ కొత్తగా ఇతర కంపెనీల కొనుగోళ్లపై అంతగా ఆసక్తి లేదని స్పష్టం చేశారు. కంపెనీ సొంత బిజినెస్‌ల విషయంలో ఇంకా చేయవలసినది చాలా ఉన్నట్లు పేర్కొన్నారు. స్టీల్ తయారీలో 2023కాల్లా దేశీయంగా 4 కోట్ల టన్నుల వార్షిక సామర్థ్యాన్ని అందుకోవలసి ఉన్నట్లు తెలియ చేశారు. టాటా స్టీల్ ప్రస్తుతం 2.2 కోట్ల టన్నుల వార్షిక సామర్థ్యాన్ని కలిగి ఉన్న విషయం విదితమే.



కాగా దివాలా పరిష్కారంలో భాగంగా 2018 జూన్‌లో వేదాంతా జార్ఖండ్‌లోని ఇఎస్‌ఎల్ స్టీల్ లిమిటెడ్‌ను సొంతం చేసుకుంది. తదుపరి 2.5 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో కొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది.

# వాణిజ్యం

## అదానీలో గోల్డ్‌మన్ శాక్స్ పెట్టుబడులు

**ముంబై, ఆగస్టు 17:** అదానీ పవర్ కంపెనీ షేర్లలో రెండు అతిపెద్ద బల్క్ డీల్స్ జరిగాయి. ఇందులో ఒకటి జిక్యూజి పార్టనర్స్ ఎమర్జింగ్ మార్కెటింగ్ ఈక్విటీ ఫండ్ చేపట్టింది. ఈ క్రమంలో ఫండ్ 4.90 కోట్ల షేర్లను ఒక్కోటి రూ.279.15 చొప్పున కొనుగోలు చేసింది. దీనికి తోడు మరో ప్రఖ్యాత ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ కూడా అదానీ పవర్ షేర్లపై పందెం వేసింది. గోల్డ్‌మన్ శాక్స్ జిక్యూజి పార్టనర్స్ ఇంటర్నేషనల్ ఆపర్చునిటీ ఫండ్ 10.30 కోట్ల షేర్లను బల్క్ డీల్‌ద్వారా కొనుగోలుచేసింది. రూ.2,876 కోట్ల విలువైన అదానీ పవర్ షేర్లను గోల్డ్‌మన్ శాక్స్ తాజాగా కొనుగోలుచేసింది. ఇదే క్రమంలో




ఆఫ్రో ఏసియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ 26.54 కోట్ల షేర్లను రూ.279.18 చొప్పున విక్రయించింది. ఇదే సమయంలో వరల్డ్ వైడ్ ఎమర్జింగ్ మార్కెట్ హోల్డింగ్ లిమిటెడ్ అదానీ పవర్‌కు చెందిన 4.66 కోట్ల షేర్లను రూ.279.16 రేటుకు విక్రయించినట్లు బిఎస్ఇ అధికారిక డేటా వెల్లడించింది. అయితే అంతర్జాతీయ సంస్థల పెట్టుబడి నేపథ్యంలో స్టాక్ 1.47శాతం పెరిగి రూ.283.4 వద్ద ట్రేడయింది. అదానీ పవర్‌లో 8.1 శాతం ఈక్విటీ వాటాలను సొంతంచేసుకుంది. బల్క్ డీల్ ద్వారా భారీగా షేర్లు చేతులు మారాయని వెల్లడైంది. ఈ డీల్ విలువ విలువ రూ.9వేల కోట్లుగా ఉన్నట్లు తెలిసింది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రిపోర్టు విడుదల తర్వాత అదానీ గ్రూప్ మార్కెట్ విలువలో సగానికిపైగా నష్టపోయిన విషయం విదితమే. ఆ తర్వాత మార్చి నెలలో యుఎస్-అధారిత జిక్యూజి భాగస్వాములు అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీల్లో మొత్తంగా 1.87 బిలియన్ డాలర్లను పెట్టుబడిగాపెట్టింది. ఆ తర్వాత జూన్ నెలలో మరో ఒక బిలియన్ డాలర్లను ఇన్వెస్ట్ చేయగా, తాజాగా మరోసారి పెట్టుబడులను పెంచుకున్నట్లు డీల్ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.